SS R03A 233

ప్రజాశక్తి

సైద్ధాంతిక బులెటిన్

అపూర్వ పుస్తక సేకరణ
స్ఫూర్తి : డా॥ వెలగా వెంకటప్పయ్య
అమూరి విక్రమ్, సత్యవారిపాలెం,
వేటపాలెం. Cell : 9392055066

ప్రపంచీకరణ - వైరుధ్యాలు

పెట్టుబడుల ఉప సంహరణ - కార్మికులు

వరల్డ్ సోషల్ ఫోరం అంటే ఏమిటి?

అభివృద్ధి పథంలో పయనిస్తున్న చైనా

అమెరికాలో మానవ హక్కుల బండారం

కేరళ మీడియాను కుదిపివేసిన దేశాభిమాని

ఉద్యమాలకు సమాయత్తం కేంద్రకమిటీ పిలుపు

మతం, మతతత్వం - ప్రస్తుత రాజకీయ నేపథ్యం

ప్రపంచమంతటికీ ఒకే ఆర్థిక నమూనా చెల్లదు

విప్లవ విజయసూచిక వింటర్ ప్యాలెస్ స్వాధీనం

ఎయిడ్స్ రోగులను చంపు తున్నది వైరస్ కాదు

డిసెంబర్ 2002

వెల. రు.5/-

కేరళ మీడియాను కుదిపేసిన దేశాభిమాని

కేరళలో భారత కమ్యూనిస్టు పార్టీ(మార్క్సిస్టు) అధికార పత్రిక దేశాభిమాని నెలరోజుల సర్క్యులేషన్ ప్రచారోద్యమం ఉవ్వెత్తున సాగుతూ రాష్ట్రంలోని పత్రికా లోకాన్ని ఒక కుదుపు కుదిపేసింది. గతంలోనూ దేశాభిమాని అనేక ప్రచారోద్యమాలను నిర్వహించింది. మలయాళంలో మీడియా గుత్తాధిపత్యం వహిస్తున్న కొన్ని పత్రికలు దీనిని ప్రతియేటా జరిగే ఓ మొక్కుబడి కార్యక్రమంగా మొదట భావించాయి. తాము అలా భావించడం తప్పు అని వాటికిప్పుడు అర్థమయ్యింది.

ఈ ఏడాది సెప్టెంబర్‌లో విడుదలజేసిన సర్క్యులేషన్ ఆడిట్ బ్యూరో (ఎబిసి) తాజా సమాచారం ప్రకారం మలయాళంలో రెండు అగ్రగామి పత్రికల సర్క్యులేషన్ కలిపి ఈ సంవత్సరం ప్రథమార్థంలో లక్ష దాకా పడిపోయింది. అదే సమయంలో దేశాభిమాని సర్క్యులేషన్ ఈ క్యాంపెయిన్ తరువాత మూడు రెట్లు పెరిగింది.

ఎబిసి రిపోర్టు ప్రకారమే క్యాంపెయిన్‌కు ముందు లక్షా 70 వేల కాపీల సర్క్యులేషన్‌తో కేరళలో మూడవ అతిపెద్ద పత్రికగా దేశాభిమాని నిలిచింది. సర్క్యులేషన్ పెంపుదలకు కృషి చేసిన తరువాత దేశాభిమాని సర్క్యులేషన్ 5 లక్షలకు దాటిపోయింది. సాధారణ ప్రజానీకం అందరూ చదువుకునేలా నిష్పాక్షికమైన, ఎంతో ఉపయోగకరమైన సమాచారాన్ని అందించడంతో బాటు మార్క్సిస్టు పార్టీ అభిప్రాయాలను కూడా వెల్లడిస్తూ సమాజంలోని అన్ని సెక్షన్లలోకి దూసుకుపోతోంది.

దేశాభిమానిని పార్టీ పేపర్‌గా ముద్ర వేసినా అది వివిధ అంశాలపై ఎప్పటికప్పుడు బహిరంగ చర్చను నిర్వహిస్తూ తన సత్తా ఏమిటో చూపింది. ఈ బహిరంగ చర్చ మీడియా ప్రపంచంలో ప్రస్తుత ధోరణుల లోతుపాతుల్లోకి వెళ్లేందుకు, సమాజంపై మీడియా ప్రభావం తెలుసుకునేందుకు ప్రజలకు ఎంతగానో తోడ్పడుతోంది. ఇది కేరళలో ప్రజాతంత్ర మీడియా సమాంతరంగా ఎదగడానికి ఎంతో చక్కగా ఉపయోగ పడుతుంది. 'సత్యంతోనే మేము, ప్రజలతోనే మేము' అన్న నినాదంతో ఈ ప్రచారోద్యమం ఉవ్వెత్తున సాగింది.

కేరళ ముఖ్యమంత్రి ఎకె ఆంటోని దేశాభిమాని పత్రికకు సహకరించకుండా తప్పించుకోవడానికే ఎప్పుడూ ప్రయత్నిస్తుంటారు. దేశాభిమాని పత్రికకు రాయడం కానీ, అది నిర్వహించే వేదికల్లో పాల్గొనడం కానీ ఆయన ఎన్నడూ చేయలేదు. అటువంటి వ్యక్తి ఈ ప్రచారోద్యమంలో భాగంగా తిరువనంతపురంలో పెద్ద సెమినార్‌ను దేశాభిమాని నిర్వహించినప్పుడు దానిలో పాల్గొని హుందాతనంతో వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో అంతే ప్రాధాన్యత కలిగిన మరో విశేషం ఏమిటంటే కేరళ మాజీ ముఖ్యమంత్రి కె కరుణాకరన్ దేశాభిమాని మూడు సంవత్సరాల చందా మొత్తాన్ని మరో మాజీ ముఖ్యమంత్రి ఇ కె నయనార్‌కు అందజేశారు. ఈ వార్త కేరళ మీడియాలో పెద్ద సంచలనం సృష్టించింది.

దేశాభిమాని సర్క్యులేషన్ పెంపుదల ప్రచారోద్యమానికి ప్రజల నుంచి పెద్దయెత్తున స్పందన లభించడం ఏదో యాదృచ్ఛికంగా జరిగిందేమీ కాదు. గత 60 ఏళ్లుగా కేరళ సామాజిక, ఆర్థిక, రాజకీయ, సాంస్కృతిక రంగాల్లో నిర్వహిస్తూ వస్తున్న విశిష్ట కృషి దేశాభిమాని ప్రతిష్టను పెంచింది. ఎమర్జెన్సీ చీకటి రోజుల్లో కేరళలో సెన్సార్‌కు గురైన ఏకైక పత్రిక దేశాభిమాని. ఆ రోజుల్లో పార్లమెంట్‌లో ఎకె గోపాలన్ చేసిన ప్రసంగాన్ని కూడా ప్రచురించనీయకుండా ప్రభుత్వం ఆంక్షలు విధించింది. ఎమర్జెన్సీ కాలంలో ఇంజినీరింగ్ కళాశాల విద్యార్థి రాజన్ దారుణ హత్యను వెలుగులోకి తెచ్చి, దానికి వ్యతిరేకంగా ప్రజాభిప్రాయాన్ని సమీకరించడంలో దేశాభిమాని నిర్వహించిన కృషి అనన్యసామాన్యమైనది. నక్సలైట్ వర్గీస్‌ను బంధించి కాల్చి చంపిన పోలీసుల దాష్టీకాన్ని ఎన్‌కౌంటర్‌గా చిత్రీకరించేందుకు బూర్జువా పత్రికలన్నీ ప్రయత్నించినప్పుడు దేశాభిమాని ఈ హత్యకు సంబంధించిన వాస్తవాలను నిర్భయంగా బయటపెట్టింది.

సర్క్యులేషన్‌లో ప్రస్తుతం మూడవ స్థానంలో వున్న దేశాభిమాని పత్రికను మరింత ఉన్నత స్థితికి తీసుకెళ్లాలన్నదే కేరళ ప్రజల మరీ ముఖ్యంగా ప్రజాతంత్ర, ప్రగతిశీలవాదుల ఆకాంక్షగా వున్నట్లు ఈ సర్క్యులేషన్ ప్రచారోద్యమం రుజువుచేసింది. తమ పోరాటాలను ముందుకుతీసుకెళ్లడంలో ఏమాత్రం రాజీ పడకుండా నిబద్ధతతో వ్యవహరించే పత్రిక ఏదైనా వున్నదంటే అది దేశాభిమానే అన్న విషయాన్ని మలయాళీలు గ్రహించారు. అదే సమయంలో దేశాభిమాని ప్రజల పత్రికగా మెరుగుపడాలి. విషయపరంగాను, గెటప్‌లోను మరింత మెరుగుదల సాధించేందుకు తక్షణమే గట్టి కృషి జరగాల్సిన అవసరముంది. గత అరవై ఏళ్ల అనుభవాలు, ప్రజలతో వున్న సాన్నిహిత్యం ఈ లక్ష్యసాధనకు తప్పక దోహదపడగలవన్న విశ్వాసాన్ని దేశాభిమాని పత్రిక యాజమాన్యం వ్యక్తం చేసింది.

ఎవరేమన్నారు?

❑ "కాశ్మీర్ పరిస్థితి శవ సదృశం. గుజరాత్ పరిస్థితి అసహ్యకరం."

– కేంద్ర ఎన్నికల ప్రధానాధికారి జె ఎం. లింగ్డో.

❑ "మహిళలపై అత్యా చారాలకు పాల్పడిన వారిని ఉరి తీయాలి."

– ఉపప్రధాని ఎల్.కె. అద్వాని

❑ "వారు (భారత్, పాకిస్తాన్), మాకు సహాయం చేయక పోయినా ఫర్వాలేదు. జోక్యం చేసుకోకుండా వుంటే చాలు. కాశ్మీర్ ప్రజల భద్రతను ప్రమాదంలో పడవేసే ఎటువంటి చర్య జమ్మూకాశ్మీర్ ప్రభుత్వం తీసుకోదు."

– పిడిపి నాయకురాలు మెహబూబాముఫ్తీ

❑ "జెఎం లిగ్డోను చూసి మేఘాలయలోని మేమంతా గర్విస్తున్నాము. కాంగ్రెస్‌తో లింగ్డో కుమ్మక్కయ్యారని నరేంద్ర మోడీ ఆరోపించడం ఈశాన్య ప్రాంతాన్ని అవమానిం చడమే."

– ఎన్‌సిపి నాయకుడు పిఎ సంగ్మా

❑ "మత మౌఢ్యాన్ని ఓడిస్తేనే ఆర్థిక విజయాలను పటిష్ట పరుచుకోగలం."

– కాంగ్రెస్ అధ్యక్షురాలు సోనియా గాంధీ

❑ "అమెరికాలో నేను విమానమెక్కేందుకు నాలుగుసార్లు విమానాశ్రయానికి వెళ్లాను. ప్రతిసారి నన్ను అనుమానంగా ఎగాదిగా చూస్తూ క్షుణ్ణంగా సోదా చేశారు. నా పేరు ముస్లింల పేరులా వుండడమే దీనికి కారణం. నా పేరును ఎ. ప్రేమ్‌జీగా మార్చుకోవాలనుకుంటు న్నాను."

– విప్రో ఛైర్మన్ అజం ప్రేమ్‌జి

❑ "నా రాజకీయ ప్రవేశానికి ఇంకా సమయం వుంది. సరైన సమయం చూసుకుని రాజకీయాల్లో ప్రవేశిస్తా"

– హీరో నందమూరి బాలకృష్ణ

❑ "ఆరెస్సెస్, బిజెపిలు చెప్పే హిందుత్వ మన ప్రజలలో అత్యధికులు అనుసరించే హిందూమతం ఒకటి కానేకాదు."

–సిపిఎం ప్రధాన కార్యదర్శి సూర్జిత్

❑ "నన్ను చూసి ముఖ్యమంత్రి భయపడనక్కర్లేదు. ఆత్మహత్యలకు పాల్పడుతున్న రైతులనూ రైతు కూలీలనూ చూసి ఆయన భయపడాలి. వారి ఉసురు తగులుతుంది జాగ్రత్త."

–అసెంబ్లీలో వై.ఎస్. రాజశేఖరరెడ్డి

❑ "జమ్మూ కాశ్మీర్ ఏర్పాటు స్వాతంత్ర్య చట్టంలో భాగం. ఆ అంశాన్ని తిరగదోడాలంటే పాకిస్తాన్ ఏర్పాటు సంగతిని కూడా తిరగదోడాల్సి వుంటుంది."

–విదేశాంగమంత్రి యశ్వంత్‌సిన్హా

❑ "ప్రజలకు కష్టాలొచ్చినా పాలకులకు సుఖమే..ప్రజలకు సుఖమొచ్చినా పాలకులకు లాభమే"

–సిపిఎం రాష్ట్ర కార్యదర్శి బి.వి.రాఘవులు

❑ అన్యాయాన్నెదిరిస్తే నా గొడవకు సంతృప్తి, అన్యాయం అంతరిస్తే నా గొడవకు విముక్తి, అన్యాయాన్నెదిరించినోడు నాకు ఆరాధ్యుడు.

కీ.శే. కాళోజి నారాయణరావు

❑ "దుర్భిక్ష సహాయమనేది కొద్దిమంది చేతిలోని పరిశ్రమగా తయారైంది... ఒకవక్క దుర్భిక్షంలో ప్రజలు తాగునీటి కోసం అల్లాడుతుంటే ఆ నీటిని కూడా ప్రభుత్వాలు ప్రైవేటీకరిస్తున్నాయి"

–ప్రముఖ జర్నలిస్ట్ పాలగుమ్మి సాయినాథ్

Page missing

1 to 2

SSR03A233
H=10.7
W=7.3
అపూర్వ పుస్తక సేకరణ ... వెంకటప్పయ్య ... Cell : 93..055065

లోపలిపేజీల్లో...

1. పెట్టుబడుల ఉప సంహరణ - కార్మికులు ...4
2. ఉద్యమాలకు సమాయత్తం కేంద్రకమిటీ పిలుపు ...7
3. మతం - మతతత్వం ...8
4. ప్రపంచమంతటికీ ఒకే ఆర్థిక నమూనా చెల్లదు ...13
5. ప్రపంచీకరణ - వైరుధ్యాలు ...15
6. వింటర్ ప్యాలెస్ స్వాధీనం ...19
7. ఆఫ్రికా ఎయిడ్స్ రోగులను చంపుతున్నది వైరస్ కాదు ...22
8. అభివృద్ధి పథంలో పయనిస్తున్న చైనా ...23
9. అమెరికాలో మానవ హక్కుల బండారం ...25
10. వరల్డ్ సోషల్ ఫోరం అంటే ఏమిటి? ...27

ప్రజాశక్తి సాహితీసంస్థ తరపున ప్రచురణకర్త, ముద్రాపకుడు: వి. కృష్ణయ్య, సంపాదకులు: వి. శ్రీనివాసరావు
ముద్రణ : ప్రజాశక్తి డైలీ ప్రింటింగ్ ప్రెస్, 1-1-60/2, ఆర్టీసీ క్రాస్ రోడ్స్, హైదరాబాద్ -20
ఫోన్ : ఎడిటోరియల్ 27665420, 27663761 మేనేజర్: 27673787
ఫ్యాక్స్ : 27639921
EMail: Prajasakti@hotmail.com
PRAJASAKTI, Hyderabad, RNI, Regd. No. 52973/94
visit PRAJASAKTI at : www.prajasakti.com

సంపాదకీయం

జనవరి 2నుండి హైదరాబాద్‌లో జరుగనున్న ఆసియా సామాజిక వేదిక నేడందరి దృష్టినీ ఆకర్షిస్తున్నది. సంవత్సరం క్రితం బ్రెజిల్ దేశంలోని పోర్టోఅలెగ్రే లో మొదటిసారి ప్రపంచ సామాజిక వేదిక కార్యక్రమాలు జరిగినప్పుడు ఎవరూ అంతగా పట్టించుకోలేదు. ఈ సంవత్సరం అదే వేదిక మొదటిసారిగా భారతీయులను ఆకట్టుకుంది. 2000 ఆగస్టులో జరిగిన చారిత్రాత్మక విద్యుత్ పోరాటం తర్వాత ఆంధ్రప్రదేశ్ కూడా యావత్ ప్రపంచం దృష్టినీ ఆకర్షించింది. అందుకే ప్రపంచ సామాజిక వేదిక ఆసియా సభలకు హైదరాబాద్ ఆతిథ్యమివ్వడం యాదృచ్ఛికం కాదు. అంతేకాదు మన రాష్ట్రానికి ప్రపంచీకరణ సిద్ధాంతాలను బాగా వంటబట్టించుకొని అమలు జరుపుతున్న వ్యక్తి ముఖ్యమంత్రిగా ఉన్నారు. ఈ రాష్ట్రాన్ని ఆదర్శంగా చూపించి దేశమంతా సంస్కరణలను విస్తరింపచేయాలని ప్రపంచబ్యాంకు తలపోస్తున్నది. ఆ కుతంత్రాన్ని దెబ్బతీయాలంటే ముందు మన రాష్ట్రంలో దానికి చెక్‌పెట్టాలి. ఆరీత్యా హైదరాబాద్ కేంద్రంగా ఈసభలు జరగడం ముదావహం. మన దేశంలోని పలు రాష్ట్రాలతో పాటు ఆసియా ఖండం నుండి పెద్ద ఎత్తున తరలివస్తున్న ప్రతినిధులకు సాదర స్వాగతం పలకాలి. ఆసియా నుండేగాక మరికొన్ని ఇతర ఖండాలకు చెందిన దేశాలనుండి కూడా వివిధ సంస్థలకు చెందిన ప్రముఖులు మన నగరానికి విచ్చేస్తున్నారు. వారిని ఆదరించి ప్రోత్సహించాలి. తరతరాల సమరశీల పోరాట వారసత్వం కలిగిన తెలుగు బిడ్డలంగా అది మన కర్తవ్యం. సామ్రాజ్యవాద వ్యతిరేక పోరాటంలో కాకలు తీరిన గడ్డ ఇది. నాటి వారసత్వాన్ని పుణికిపుచ్చుకొని మరోసారి ప్రపంచీకరణ పేరుతో సాగుతున్న అంతర్జాతీయ దోపిడిశక్తులపై సమరభేరి మోగించాలి. రానున్న ప్రతిఘటనోద్యమాలకు ఇది నాంది కావాలి.

ప్రపంచ సామాజిక వేదిక వామపక్ష సంస్థ కాదు. వివిధ భావాలకు ప్రాతినిధ్యం వహించే సమాహారం. బహుధ్రువ ప్రపంచాన్ని కోరే బహుళపక్ష వేదిక. ఎవరి సిద్ధాంతాలు ఎలా ఉన్నా అందరి భావం ఒక్కటే. అది ప్రపంచీకరణ వ్యతిరేకత. ఆ ప్రాతిపదికపైనే అనేక మంది ఒకచోట చేరగలుగుతున్నారు. ఇంటర్‌నెట్, ఈమెయిల్స్ ద్వారానే వారి మధ్య సమన్వయం జరుగుతున్నదంటే ఆశ్చర్యమేమరి. పేద దేశాలను తేలిగ్గా దోపిడీ చేయడానికి ప్రవేశపెట్టబడిన ఇన్‌ఫర్‌మేషన్ టెక్నాలజీని ప్రజా ఉద్యమాలకు సాధనంగా వాడుకోవడం అనివార్యం. ఇంగ్లీషు వారు నేర్పిన చదువులతోనే ఇక్కడ మధ్యతరగతి విద్యావంతులు తయారయ్యారు. వారే ఆ తర్వాత జాతీయోద్యమానికి నాయకత్వం వహించారు. సోవియట్ పతనానంతరం అమెరికాపై మోజు పెంచుకున్న యువతరం క్రమంగా భ్రమలు వీడి వాస్తవ ప్రపంచంలోకి అడుగుపెడుతున్నారు. ఐటి నిరుద్యోగుల సంఖ్య చాలవేగంగా పెరుగుతున్నది. వారు పునరాలోచనలో పడుతున్నారు. ప్రత్యామ్నాయ వేదికల కోసం ఎదురుచూస్తున్నారు. మైక్రోసాఫ్ట్ కంపెనీ గుత్తాధిపత్యానికి వ్యతిరేకంగా (ఫ్రీసాఫ్ట్‌వేర్ (లైనక్సు ఆపరేటింగు సిస్టమ్) మూవ్‌మెంట్ వైపు మళ్లడం దీనికొక తాజా ఉదాహరణ. బిల్‌గేట్సు ఇండియాలో పర్యటించిన సమయంలోనే ఫ్రీసాఫ్ట్‌వేర్ ఉద్యమ పితామహుడు స్టాల్‌మెన్ కూడా పర్యటించారు. పత్రికలన్నీ ఆయనపై కూడా దృష్టి నిలపక తప్పలేదు. కొన్ని ఆంగ్లపత్రికలు ఇద్దరినీ పోలుస్తూ పలు వ్యాసాలు ప్రచురించాయి. మైక్రోసాఫ్ట్ మార్కెట్‌కు ప్రమాదం ముంచుకొచ్చింది. అందుకు అంకురార్పణ ఇండియాలోనే జరగడం బిల్‌గేట్సు పర్యటనకు మూలం. నిజానికి అంతర్జాతీయ సాఫ్ట్‌వేర్ మార్కెట్‌లో ఇండియా వాటా ఒక్క శాతం మాత్రమే. అయితే ఇంతకన్నా ప్రాధాన్యత కలిగిన అంశం మరొకటుంది. అమెరికాలోని సాఫ్ట్‌వేర్ ఇంజనీర్లలో అత్యధికులు భారతీయులు కావడమే అసలు కారణం. ఈ ఇంజనీర్లు రేపు ఫ్రీసాఫ్ట్‌వేర్ ఉద్యమం వైపు మళ్లితే అసలుకే మోసం వస్తుంది. అందుకే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను సైతం ప్రలోభపెట్టి వశపరచుకునేందుకు బిల్‌గేట్సు ఏతెంచారు. కర్నాటక, మధ్యప్రదేశ్, బెంగాల్, కేరళ వంటి రాష్ట్రాలు లైనక్సు అభివృద్ధిపై శ్రద్ధ పెడుతున్నాయి. కేంద్ర ఐటి మంత్రిత్వ శాఖ కూడా దీన్ని ప్రోత్సహించక తప్పడం లేదు. హెచ్.పి, ఐబియం వంటి హార్డ్‌వేర్ కంపెనీలు మైక్రోసాఫ్ట్ చేతుల్లో నలిగిపోతున్నాయి. వారు కూడా ప్రత్యామ్నాయం కోసం చూస్తున్నారు. లైనక్సును ఓపెన్‌సోర్స్ పేరుతో వారు కూడా ఉపయోగించుకుంటున్నారు. ఈరకంగా ఐటి రంగంలో గుత్తాధిపత్యం బద్దలయ్యే స్థితి ఏర్పడింది. ఏరంగాన్నైనా అందులోనూ శాస్త్ర, సాంకేతిక రంగాన్ని గుప్పెట్లో పెట్టుకొని శాసించాలనుకుంటే సాధ్యం కాదని పరిణామాలు మరోసారి రుజువు చేస్తున్నాయి. 150 ఏండ్ల క్రితం మార్క్స్, ఎంగెల్స్‌ల చేతిలో రూపొందిన చారిత్రక భౌతికవాదం చెప్పిన సత్యం ఇదే. నిరంతరం అభివృద్ధి చెందే లక్షణమున్న ఉత్పత్తి శక్తులను రాజ్యాంగ యంత్రం సహాయంతో స్వంతం చేసుకునేందుకు కొందరు ప్రయత్నించడం, వారి దగ్గరే సర్వసంపదలూ పోగుపడటం, తత్ఫలితంగా ఆ ఉత్పత్తి శక్తులు శ్రామికుల నుండి దూరమవడం, అదే అభివృద్ధిని నిరోధించడం జరుగుతుందని ఆయన చెప్పారు. ఈ వైరుధ్యం వల్లనే సంఘర్షణ జరుగుతుందని సశాస్త్రీయంగా నిరూపించారు. ఈ ప్రాతిపదికపైనే ఆయన తన వర్గపోరాట సిద్ధాంతాన్ని రూపొందించారు. దోపిడీదారుల నుండి రాజ్యాధికారాన్ని గుంజుకోవాలని ఆయన కార్మికవర్గానికి బోధించారు. అదే నేడు మరోసారి నిజమవుతోంది. అరచేతిని అడ్డుపెట్టి సూర్యకాంతిని ఆపాలనుకునే చీకటిశక్తుల ఆటలు ఇకసాగవని హైదరాబాద్ మరోసారి గర్జించనుంది.

వి. శ్రీనివాసరావు
ఎడిటర్

పెట్టుబడుల ఉపసంహరణ - కార్మికులు

ఎన్.డి.ఎ × లెఫ్ట్ ఫ్రంట్

తపన్‌సేన్

ఈ ఏడాది ఆగస్టు 28న ఒక వ్యాసం వచ్చింది. సుప్రియాచౌదరి అనే ఆమె దానిని రాశారు. అందులో రచయిత్రి లెఫ్టిస్టులను ఒక ప్రధానాంశంపై తప్పుపట్టారు. ఆ తప్పు పార్లమెంట్‌లో లెఫ్టిస్టు సభ్యుల ధోరణికి సంబంధించింది. లెఫ్టిస్టు సభ్యులు తీసుకున్న ధోరణికీ, పశ్చిమబెంగాల్ ప్రభుత్వం అనుసరిస్తున్న

కేంద్ర ప్రభుత్వం చెప్పే ప్రైవేటీకరణ పద్ధతికీ, పశ్చిమబెంగాల్ ప్రభుత్వ వ్యూహానికీ తేడా గమనించకుండా ఆమె అభిప్రాయాలు వెలిబుచ్చింది. ఆమెరెండునేపథ్యాల మధ్య తేడా చూడడానికి ప్రయత్నించనేలేదు. భారత ప్రభుత్వపు అభివృద్ధి వ్యతిరేక ఆర్థిక విధానాల వలనా, అలాగే ఇప్పటికే కుంచించుకుపోయిన రాష్ట్ర ప్రభుత్వాల సామర్థ్యం వలనా బెంగాలు ప్రభుత్వమే కాదు మిగతా రాష్ట్రాల ప్రభుత్వాలకు కూడా తగిలిన దెబ్బ గణనీయం.

విధానానికీ పొనగటం లేదని ఆమె అభిప్రాయపడింది. అంటే వారి అభిప్రాయాలు రెండుచోట్లా రెండు విధాలుగా ఉన్నవని తాత్పర్యం. కేంద్ర ప్రభుత్వం పరిశ్రమలను ప్రైవేటీకరించడం లెఫ్ట్ ఎంపీలకు అంగీకారం కాదు కాని, పశ్చిమబెంగాల్ ప్రభుత్వం రాష్ట్ర పరిశ్రమల విషయంలో అదే విధానం అనుసరించడం అపసవ్యం కాదా! అని ఆమె ప్రశ్నించింది. 'అక్కడ మాత్రం ప్రైవేటీకరణను ఎందుకు చేబట్టారూ? అన్నది ఆమె వాదన. ఇదంతా ద్వంద్వ స్వభావంతో కూడిన వ్యవహారమని ఆమె అభిప్రాయపడింది. లెఫ్టు రాజకీయాల్లోని స్వీయ వైరుధ్యాన్ని స్పష్టం చేస్తుందని ఆమె అంటున్నారు. ఇలాంటి అభిప్రాయాన్నే అరుణ శౌరీ వ్యక్తం చేశారు. ఆయన దేశపు విలువలైన ఆస్థులను శరవేగంగా అమ్మివేసే శాఖకు మంత్రి. అవి బాగా లభించే విలువైన ప్రభుత్వ సంస్థలైనా పర్వాలేదు. ఆయన ఒక ఆంగ్ల దినపత్రికలో 3 భాగాల వ్యాసంలో రాసిన వ్యాసంలో మన రచయిత్రి మాదిరిగానే వాదించారు.

అర్థం కాకపోవడమా, లేక కావాలని వక్రీకరించడమా?

పైన చెప్పిన నిర్ణయాలకు రావడానికి ఆధారమైన వివరాలను పరిశీలిస్తే రచయిత్రి గందరగోళ మానసిక స్థితిని తెలియజేస్తుంది. అలాగే కేంద్ర ప్రభుత్వం చెప్పే ప్రైవేటీకరణ పద్ధతికీ, పశ్చిమబెంగాల్ ప్రభుత్వ వ్యూహానికీ తేడా గమనించకుండా ఆమె అభిప్రాయాలు వెలిబుచ్చింది. ఆమెరెండునేపథ్యాల మధ్య తేడా చూడడానికి ప్రయత్నించనేలేదు. భారత ప్రభుత్వపు అభివృద్ధి వ్యతిరేక ఆర్థిక విధానాల వలనా, అలాగే ఇప్పటికే కుంచించుకుపోయిన రాష్ట్ర ప్రభుత్వాల సామర్థ్యం వలనా బెంగాలు ప్రభుత్వమే కాదు మిగతా రాష్ట్రాల ప్రభుత్వాలకు కూడా తగిలిన దెబ్బ గణనీయం. అందుచేతనే సోమనాథ్ ఛటర్జీ పార్లమెంటులో.. కేంద్ర ప్రభుత్వపు ప్రైవేటీకరణ విధానాన్ని విమర్శిస్తూ 'రాజకీయ వాచాలత్వం'గా వర్ణించారు. అందుకు ప్రతిగా 'మార్కెట్ నుద్దేశించి ప్రయోగ విధానం'గా లెఫ్టు ఫ్రంట్ విధానాన్ని వర్ణించారు. ఇదంతా రచయిత్రి అర్థం చేసుకొన్న పద్ధతా(?) లేక ఆమె కనిపెట్టిన సత్యమా?

ఉపసంహరణ విధానాల సమస్యకు పోయే ముందు. ఇందులో ఇమిడి ఉన్న ప్రాథమిక సమస్యలను గురించి కొంచెం స్పృశించడం అవసరం. ఆమె వ్యాసాన్ని చూస్తుంటే... కేంద్రప్రభుత్వం అనుసరించే సామాజిక ఆర్థిక నమూనాకు భిన్నమైన, నమూనాను లెఫ్టుఫ్రెంట్ ప్రభుత్వం అమలు పరచవచ్చుననే భావమేదో ఉన్నట్లు తప్పు అభిప్రాయం ఏర్పడుతున్నది. అందువలన ఏకముఖ ఫెడరల్ నిర్మాణానికి భిన్నమైన పాలన సాధ్యమన్న తప్పుభావం కలుగుతుంది. రాష్ట్ర ప్రభుత్వాల హక్కులు పరిమితులు కూడా ఏకముఖ ఫెడరల్ నిర్మాణం నుంచే ఏర్పడతాయి. అందువలన కేంద్ర ప్రభుత్వం ఒక విధానాన్ని ప్రధాన నిర్మాణ విధానాల మార్పు Deindustrialisation కు సంబంధించిన మార్పు కాని. ఆర్థిక వ్యవస్థా యాజమాన్యానికి సంబంధించినవికాని నిశ్చయపడిన తర్వాత రాష్ట్రానికి సంబంధించిన హక్కులూ, పరిమితులూ, ఆ విధానంనుంచే ప్రవహిస్తాయి. రాష్ట్ర ప్రభుత్వం మహా అయితే, ఆక్రమంలో ఎదురయ్యే వ్యతిరేక ఫలితాలు తగ్గించడానికి ప్రయత్నించగలదు... అందుకుకూడా.. ప్రభుత్వానికి రాజకీయమైన నిశ్చితాభిప్రాయం ఉన్నప్పుడే వీలుచిక్కుతుంది. అంతేకాని పూర్తిగా భిన్నమైన ఫలితం ఊహించ సాధ్యంకాదు. అనలాక్రమాన్ని ఎదుర్కోవడం వీలేకాదు.

ఉదాహరణకు ఖాయిలాపడిన ప్రభుత్వ సంస్థలు – రాష్ట్రం, దేశం ఏదైనాసరే ఒకసారి Bifr (బోర్డు ఆఫ్ ఇండస్ట్రియల్ . ఫైనాన్షియల్ రికన్‌స్ట్రక్షన్) ఆధ్వర్యంలోకి చేరినట్లైతే.. కేంద్ర ప్రభుత్వానికే చెందిన బ్యాంకులు, ఆర్థిక వ్యవస్థలూ.. అప్పుఇవ్వవు. ఆదుకోవు. ఆ రకంగా మరింత గాయపడతాయి. ఛిద్రమౌతాయి. అక్కడ తయారయ్యే వస్తువులకు గిరాకీ ఉన్నాసరే... మూసివేతకు దగ్గర చేరతాయి. ఖాయిలాపడ్డ పరిశ్రమలకు సంబంధించి కేంద్ర ప్రభుత్వ విధానం సంపూర్ణంగా మూసివేతవైపే మొగ్గుగా ఉంటుంది. (కోలుకోవడానికి అవకాశం ఉన్నప్పటికీ పునరుద్ధరణ జరగదు) ఖాయిలా పడ్డ పరిశ్రమలు కంపెనీ చట్టం (ఐరిబీబి) రద్దు చేయడానికే, ఔరితీజీ ను రద్దు చేసి జాతీయ కంపెనీలో ట్రిబ్యునల్ శ్రీుఉఊ ను ఏర్పరిచే ప్రయత్నం జరుగుతోంది. అలాగే మూసివేత, తీసివేత.. కేంద్రం స్థాయిలో విధాన దిశగా జరిగినపుడు, రాష్ట్ర ప్రభుత్వాలు అలాంటి విధానాలను వ్యతిరేకించే ప్రభుత్వాలు అంటే వామపక్ష ప్రభుత్వాలు కూడా ఆ విధానాల నుండి తమను తాము రక్షించుకోలేవు. అంటే ఆ విధానాల ఫలితాల నుండి రక్షించుకోలేవు. అలాగే కేంద్ర ప్రభుత్వానికి భిన్నంగా ప్రజానుకూల విధానాలు అవలంభించినప్పటికీ అవి కేంద్ర విధానాల ఫలితంగా తమను కాపాడుకోలేవు.

మధ్యలో కేంద్రంలోనూ తన సరళీకరణ విధానాలు రాష్ట్రాలకు ఆర్థిక ప్రయోజనాలు కలిగించకపోగా రాష్ట్ర ప్రభుత్వాలపై భారం పెరిగింది. సమాంతరంగా ఆర్థిక ప్రయోజనాలు

పెరగలేదు. కేంద్రం నుంచి రాష్ట్రాలకు ప్రవహించవలసిన ఆర్థిక ప్రయోజనాలు ఆగిపోయాయి. కేంద్రం సూచించిన సరళీకరణ, ప్రైవేటీకరణకు ఆగిపోయాయి. కేంద్రం సూచించిన సరళీకరణ, ప్రైవేటీకరణకు సంబంధించిన సంస్కరణల నిర్వహణకూ, రాష్ట్రాలకు చేరవలసిన నిధులకూ ప్రత్యక్ష సంబంధం ఉంది. ఇందువలన రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ పై తీవ్ర ప్రభావం పడుతుంది. బెదిరింపులకు లొంగని లెఫ్ట ప్రభుత్వాలపై ఈ ఇబ్బంది మరింత ఎక్కువ విధానాలలో ఉన్న తేడా అది.

ప్రభుత్వ సంస్థలపై కేంద్ర దుష్ట విధానం

ఏదిఏమైనా, విపరీతమైన పరిస్థితిలో, ఒత్తిడి మధ్యలో కూడా, పశ్చిమబెంగాల్ వామపక్ష ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వ సంస్థల సమస్యలను గురించి మనసుపెట్టి ఆలోచిస్తోంది. (కేంద్రంలో ఎన్.డి.ఎ సమూహం తీరుకు భిన్నంగా ప్రభుత్వ సంస్థలను గురించి కేంద్ర విధానం, ప్రభుత్వ విభాగాన్ని దేశ పారిశ్రామిక చిత్రపటం నుంచి ద్వివిధ మార్గంలో రూపుమాపడమే. అందులో మొదటిది. అధికలాభాలను సంపాదించే ప్రభుత్వ సంస్థలను, అలాగే కోలుకుని మళ్లీ బ్రహ్మాండంగా లాభాలార్జించే సామర్థ్యం ఉన్న సంస్థలనూ–ఆపైన ఆస్తిపాస్తులన్నవన్న మాట – కారు చౌకగా అమ్మివేయడం వివిఎస్ఎన్ఎల్ బాల్కో, పిపిసిఎల్, మోడర్న్ ఫుడ్, హెటిఎల్, ఐపిసిఎల్, హోటల్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా ఆధిపత్యంలోని కొన్ని హోటళ్ళు... వీటన్నింటికీ బోలెడు ఆస్తులున్నాయి. (ఇవన్నమాట). ఇక్కడ... ప్రతి అమ్మకమూ ఒక స్కామ్. ఒక అవినీతి. ఇంకా పిపిసిఎల్, బాల్కో పైనున్న పేర్లలో మరికొన్నిటి విషయంలో.. కేంద్ర ప్రభుత్వం కొత్తకొనుగోలు దారులను వారికి సంభవించిన నష్టాలకారణంగా నష్టాల పూరణకు ప్రభుత్వం ఇంకా సొమ్ము ఇవ్వాల్సి ఉంది. అంటే ఆ నష్టాలు మార్పిడి కాలంలో సంభవించిన వన్నమాట. ఆ నష్టాలు అమ్మకం ద్వారా ప్రభుత్వానికి చేరిన ధనం కంటె ఎక్కువ. తత్ఫలితంగా.. ప్రజాసంస్థలు ఆస్తులు ఇంచుమించు ఏమీఖర్చులేకుండా వ్యక్తులకు దొరికాయి.

ఇక ఈ పథకంలో రెండో మెట్టు.. ఖాయిలాపడిన మిగతా ప్రభుత్వ సంస్థలను, వాటి పునరుద్ధరణను గురించి ఇసుమంతకూడా మనసు పెట్టకుండానే మూసివేయడం. ఇక కొన్ని సంవత్సరాల క్రితం ప్రభుత్వం మూసివేస్తానని పేర్లు పెట్టిన ప్రభుత్వ సంస్థల విషయంలో ఒక వింతైన విశేషముంది. ఉదాహరణకు బిఓజిఎల్, ఎంఎఎంసి మొదలైన సంస్థల విషయంలో ఆయా సంస్థలను పునరుద్ధరించడానికి అవసరమైన ధనంకంటె... తిరిగి తెరిచే ప్రయత్నాలకే ఎక్కువ ఖర్చు అవుతుందని బిఐఎఫ్ఆర్ ముందున్న వివరాలు సాక్ష్యమిస్తున్నాయి. మరో ఆసక్తికరమైన అంశంకూడా ఉంది. కొన్ని మూసివేయాలని నిర్ణయించిన కొన్ని ప్రభుత్వ సంస్థలు దిగుమతి చేసుకునే పరికరాలకు ప్రత్యామ్నాయపరికరాలను, విభాగాలను తయారుచేసే సంస్థలు అలామూసివేస్తే ఆయా ఉత్పత్తుల విషయంలో మనం పూర్తిగా దిగుమతులపై మాత్రమే ఆధారపడవలసి వస్తుంది. అంటే... ఈ చర్య వలన జాతీయ ప్రయోజనానికి భిన్నంగా, వ్యతిరేకంగా మన విదేశీ సంస్థలకు చోటుకల్పిస్తున్నాయన్న మాట. కేంద్ర ప్రభుత్వం ఎరువుల కర్మాగారాల్లాంటి ప్రధానమైన మౌలిక పరిశ్రమ విభాగాన్ని మూసివేయడానికి, నిలిపి వేయడానికి నిర్ణయించి ఆ పరిశ్రమకేమీ చేయూత నివ్వడానికి సహకరించడంలేదన్న మన్నమాట. ఆ పైన ఆహారసంరక్షణ లాంటి అత్యావశ్యకమైన అంశాన్ని, దాని ప్రాధాన్యతనూ తిరస్కరిస్తున్నా యన్నమాట.

లెఫ్ట ఫ్రంట్ - నిర్మాణాత్మక దృష్టి

ఇందుకు భిన్నంగా రాష్ట్ర ప్రభుత్వ సంస్థలలో లాభం వచ్చే వాటిని నిలుపుకోవాలని లెఫ్ట ఫ్రంట్ విధానం. అదే విధంగా నష్టాలున్నప్పటికీ కోలుకునే స్థోమత ఉన్న సంస్థలను కొనసాగించాలని కూడా వామపక్ష సంఘటన భావిస్తుంది. వాటికి కావల్సిన మద్దతును ఏర్పరచాలని కూడా నిర్ణయించింది. అందుకు అనువుగా సహకారం, రుణాల మాఫీ మొదలైన వెసులుబాట్లను ఏర్పరిచే విధానం వామపక్షాలది. ఇవన్నీ ప్రభుత్వ యాజమాన్యంలోనే సాగాలి.

ఇక రెండో రకం ప్రభుత్వ సంస్థలు, వాటికి విపరీతమైన పెట్టుబడికావాలి. ఆధునికీకరణ, వైవిధ్యమైన ఉత్పత్తులు సాధ్యపడిన సందర్భాలలో పెట్టుబడిదారులకు వాటా ఇవ్వవచ్చునని భావించడమైనది. ఆయా సంస్థలను శక్తి వంతంగా పునరుద్ధరించడానికి వీలైనంత ఎక్కువ పెట్టుబడులను ఆకర్షించాలి. వాటికి రాష్ట్ర ప్రభుత్వం భరించలేని స్థాయిలో పెట్టుబడి అవసరమవుతుంది. మరి ప్రభుత్వం మిగతా సంస్థలలోనూ, కార్యక్రమాలలోనూ అధికమైన పెట్టుబడిని సమకూర్చాలికదా ! ఈ రకమైన ఏర్పాటు ఎందుకు సూచించబడిందంటే, ప్రజాధనం తద్వారా లభించే ఫలితాలు... ప్రజలనూ, ప్రజా ప్రభుత్వానికీ దక్కకుండా.. పెట్టుబడి దారులకు మాత్రమే లభించడం ధర్మమూకాదు. సక్రమమూకాదు. ప్రభుత్వానికి శ్రమ తగ్గిస్తూ, పెట్టుబడిదారులకు కూడా వాటా ఇవ్వడం... దేశపు - రాష్ట్రపు- ఆరోగ్యానికి అవసరం. ఇలాకాకుండా, వ్యక్తులకో, సంస్థలకో ప్రభుత్వ సంస్థలను అమ్మితే.. తక్షణం నష్టపోవడమేకాక, భవిష్యత్తులో కూడా వాటి ప్రభావం కొనసాగుతుంది. వివిఎస్ఎన్ఎల్, బాల్కోలాంటి దేశ సంస్థల విషయంలో మనదేశం చాలా నష్టపడింది.

ఇక మూడో రకం సంస్థలు వాటిని పునరుద్ధరించడం అసాధ్యం. అనేక సంవత్సరాలుగా మూతపడి ఉన్నాయి. అలాంటి 36 సంస్థలు ఒకప్పుడు వ్యక్తులవే, ప్రస్తుతం ప్రభుత్వ సంస్థలుగా ఉన్నాయి. ఇవన్నీ ఖాయిలా పడిపోయినవే. రెండు సంస్థలను మూసివేయడానికి నిర్ణయమైంది. అయితే కార్మికుల ప్రయోజనాలను పరిరక్షించుకో ప్రయత్నిస్తున్నారు. అనువైన ప్రణాలికలకోసం కార్మికులతో చర్చలు సాగుతున్నాయి.

స్పష్టమైనవ్యత్యాసం

లాభసాటిగా ఉన్న ప్రభుత్వ సంస్థలనూ, అలాగే భవిష్యత్తులో లాభసాటి వ్యాపార స్థాయి సాధించగల సంస్థలనై ఏకమొత్తంగా దేశీ, విదేశీ ప్రైవేటు వ్యక్తులకూ సంస్థలకూ అప్పగించడం కేంద్రప్రభుత్వం వ్యూహంగా ఇప్పటికే స్థిరపడింది. మరోవైపున ఖాయిలా పడిన వారి విధానాల వలన ఖాయిలాపడిన సంస్థలను మూసివేయాలనే నిర్ణయమూ జరిగింది. ఇది ఇలా ఉండగా, రాష్ట్ర ప్రభుత్వ సంస్థలను రాష్ట్ర ప్రభుత్వాధ్వర్యంలో పునరుద్ధరించి కాని, సమష్టి సంస్థలుగా నిర్వహించి–మొత్తంగా ఆ సంస్థలను మూసివేసి

రాష్ట్ర ప్రభుత్వ సంస్థలలో లాభం వచ్చే వాటిని నిలుపుకోవాలని లెఫ్ట ఫ్రంట్ విధానం. అదే విధంగా నష్టాలున్నప్పటికీ కోలుకునే స్థోమత ఉన్న సంస్థలను కొనసాగించాలని కూడా వామపక్ష సంఘటన భావిస్తుంది. వాటికి కావల్సిన మద్దతును ఏర్పరచాలని కూడా నిర్ణయించింది. అందుకు అనువుగా సహకారం, రుణాల మాఫీ మొదలైన వెసులుబాట్లను ఏర్పరిచే విధానం వామపక్షాలది. ఇవన్నీ ప్రభుత్వ యాజమాన్యంలోనే సాగాలి.

చేతులు కడుక్కోవడమూ కాదు, ప్రైవేటు వ్యక్తులకు అప్పచెప్పడమూ కాదు – ముందుకు పోవడం వామపక్ష ప్రభుత్వపు నిర్మాణాత్మక పునరుద్ధరణ విధానం. రాష్ట్ర ప్రభుత్వ సంస్థల విషయంలో వలన రాష్ట్ర ప్రభుత్వం తన యాజమాన్య బాధ్యతను వీలైన మేరకు కొనసాగించప్రయత్నిస్తోంది. ఎన్ని పరిమితులున్నా ఈ రెండు అంశాలూ పరస్పరస్ఫోరకాలే. వాటిని జనరంజక రాజకీయ కవిత'గానూ, 'ద్వంద్వ విధానాచరణ' గానూ, (నిధుల) ఉపసంహరణ శాఖామాత్యులూ, వ్యాసరచయిత్రీ... పేర్కొనడం వామపక్ష దృక్కోణాన్ని వక్రీకరించడమే. ఇదొక మూర్ఖ దృక్కోణం మాత్రమే. అభివృద్ధి వ్యూహాల సందర్భంగా, వామపక్షాల కున్న దృక్పథాన్ని గజిబిజి చేయడమే ఇక్కడి పర్యవసానం. అంతర్జాతీయ ద్రవ్యనిధి సంస్థ, ప్రపంచ బ్యాంక్ వల్లె వేయించిన పాఠం మాత్రమే.

అసలు...ప్రభుత్వ సంస్థలనన్నింటినీ పునరుద్ధరించి ప్రభుత్వ యాజమాన్యాన

కొనసాగించడం గొప్ప విషయమే. నిజానికి ఆ సంస్థలు చాలావరకు ఒకప్పుడు ప్రైవేటు సంస్థలే. నీతిబాహ్యమైన పాత యాజమాన్యాలతో పీల్చి పిప్పి చేయబడ్డ తర్వాతనే, అవి ప్రభుత్వాధీనంలోకి వచ్చాయి. రాష్ట్ర ప్రభుత్వం పైన రుద్దబడిన నూతన సరళీ విధానాల వలన, ఇప్పుడున్న పరిస్థితికి పూచీ కేంద్ర ప్రభుత్వానిదే. వామపక్షాలది కానేకాదు. ఆ రకంగా ఆర్థిక, కోశాగార వ్యవహారాల అస్పష్టతకు మార్గమేర్పడింది. ఇక ఆదాయం పెంచుకునే అవకాశం తగ్గింది. ఒకవైపున బాధ్యతలు పెరిగాయి. ప్రత్యామ్నాయ మార్గాలకు అడ్డు కూడా సృష్టించబడింది. అంటే ఒకరకంగా, ఇలాంటి లోపాలన్నింటికీ, ఒత్తిడి కంతటికీ కేంద్రంలో అధికారంలో ఉన్న శక్తుల ఘోరపాపాల పుణ్యాన....వామపక్ష ప్రభుత్వం ఎంతో భారాన్ని మోయవలసి వస్తోంది.

కార్మికుల గురించి

శ్రామికులకు సంబంధించిన నిర్వహణా విధానాల వరకు, వ్యాసరచయిత్రికి వామపక్ష వైఖరిని విభేదించడంలో స్పష్టమైన కారణమే ఉంది. ఆ వైఖరి మార్కెట్ తత్వమని పిలవబడే దానికీ, వామపక్షాల దృష్టికీ మధ్య చాలా అంతరముంది. ట్రేడ్ యూనియన్ ఉద్యమం కూడా ఆ విషయంలో తీవ్ర వ్యతిరేకతను చూపింది. శ్రామిక సంబంధాల సంస్కరణల విషయంలో మెకెన్సీ సూచనలను తిరస్కరించింది. కేంద్రానికి భిన్నంగా, వామపక్ష ప్రభుత్వం ఆ వ్యతిరేకతకు ప్రాధాన్యతనిచ్చింది. "శ్రామిక చట్టాల విషయంలో ఏమీ మార్పులు తీసుకురావలసిన అవసరం లేదని తర్వాతి కాలంలో ప్రభుత్వం ప్రకటించింది" (మెకెన్సీకి భిన్నంగా వామపక్ష ప్రభుత్వం కార్మికుల కోరికలకు పరిగణనిచ్చింది)

ఎన్ని పరిమితులున్నప్పటికీ శ్రామికుల ప్రయోజనాలు, సంక్షేమం... వామపక్ష పాలనలో అధిక ప్రాధాన్యతను సంతరించు కుంటాయి. ఉద్యోగ విరమణ సందర్భంలో శ్రామికులకు కొంచెం సౌకర్యవంతమైన ప్రతిఫలం లభించే ప్రయత్నం జరుగుతుంది. ఉదారంగా ఉంటుంది. వైద్యం, ప్రమాదం లాంటి అంశాలలో మరింత ఔదార్యం చూపించబడుతుంది. అలాగే బీమా సౌకర్యం కన్పించబడుతుంది. ఈ అంశాలన్నీ ప్రణాళికాబద్ధ మౌతాయి.

అయితే అసంఘటిత కార్మికుల ప్రావిడెంట్ ఫండు విధానాన్ని అమలు పరచడంలో రాష్ట్ర ప్రభుత్వం "వామపక్షాల శ్రామికపక్ష పాతం గణించదగ్గ సౌకర్యాలుగా రూపొందడం ఎండమావే"నని రచయిత్రి వ్యాఖ్యానించింది. ఈ విధానం ఇటీవలనే ప్రవేశపెట్ట బడింది. సక్రమంగా లబ్ధిదారులను గుర్తించడం, తత్సంబంధమైన సంస్థాగత వ్యవస్థను రూపొందించడం, లక్షిత వ్యక్తులకు ఫలితాలను అందించే యంత్రాంగ వ్యవస్థను నిర్మించడం...విస్తారమైన అసంఘటిత విభాగ విషయంలో అంత సులభమైన వ్యవహారం కాదు. రాష్ట్ర ప్రభుత్వం ఆ యత్నంలోనే ఉంది. ఈ విషయంలో ట్రేడ్ యూనియన్ల చైతన్యవంతమైన పాత్ర ఎంతో ప్రధానం. కనక ఈ విషయంలో ఇంత పెందలకడనే దాని సామర్థ్యం గురించి వ్యాఖ్యానించడం సక్రమం కాదేమో! వ్యాసకర్త తెలివైనదే, కాని అపసవ్య ధోరణిలో సామాజిక రక్షణ విషయంలో....వామపక్ష ప్రభుత్వపు భిన్న దృష్టినీ, విధానాన్నీ గమనించకపోవడం విడ్డూరమే. కేంద్రంలో ఉన్న ప్రభుత్వం అందుబాటులో ఉన్న స్వల్పమైన సామాజిక రక్షా విధానాన్ని అహరహం నీరు కార్చుతోంది. ఒక విధానంగా తమ ప్రభుత్వ సహకారాన్ని నిరోధిస్తోంది. సామాజిక రక్షణా పథకాలను శ్రామికులు సమర్పించే ధనంతోనే నడిపించాలని చూస్తోంది. ఇందుకు భిన్నంగా...అనేకానేక ఆర్థిక సంబంధమైన ఇబ్బందుల మధ్యకూడా, మూతపడిన పరిశ్రమలలోని కార్మిక విభాగం వారికి ప్రావిడెంట్ ఫండ్ రక్షణను ఏర్పరచ ప్రయత్నిస్తోంది. ఆ విధంగా కార్మికుల హక్కును గుర్తించుతూ-ప్రభుత్వ సహాయ ప్రణాళికలను రాష్ట్ర బాధ్యతను స్వీకరించింది.

అలాగే రాష్ట్ర ప్రభుత్వ సంస్థల పునర్నిర్మాణ క్రమంలో...కార్మిక సమస్యలకు అధిక ప్రాధాన్యం లభిస్తుంది. ట్రేడ్ యూనియన్ ఉద్యమపు స్థైర్యం కూడా ముఖ్యపాత్రగా మారుతుంది. వామపక్షాల అసంఘటిత శ్రామిక పక్షపాతాన్ని రచయిత్రి ఏ పేరుపెట్టి పిలిచినా, శ్రామిక జనుల 'ప్రజా' 'వర్గ' సంస్థల పాత్ర...సామాజిక, రాజకీయ వాతావరణంలో, నిర్మాణంలో వామపక్షం జీవిస్తుంది, కొనసాగుతుంది. శ్రమిస్తుంది. తన శక్తిని తాను పీల్చుకుంటుంది. ఎన్ని పరిమితులున్నప్పటికీ శ్రామికుల ప్రయోజనాలు, సంక్షేమం... వామపక్ష పాలనలో అధిక ప్రాధాన్యతను సంతరించు కుంటాయి. ఉద్యోగ విరమణ సందర్భంలో శ్రామికులకు కొంచెం సౌకర్యవంతమైన ప్రతిఫలం లభించే ప్రయత్నం జరుగుతుంది. ఉదారంగా ఉంటుంది. వైద్యం, ప్రమాదం లాంటి అంశాలలో మరింత ఔదార్యం చూపించబడుతుంది. అలాగే బీమా సౌకర్యం కన్పించబడుతుంది. ఈ అంశాలన్నీ ప్రణాళికాబద్ధ మౌతాయి. కేంద్ర ప్రభుత్వ విధానాలకు భిన్నంగా 'పునరుద్యోగ'పు ఏర్పాటు, వృద్ధ కార్మికుల సంతానానికి విద్య లాంటి సౌకర్యాలు కూడా అమలు చేయడానికే వామపక్ష ప్రభుత్వం ప్రయత్నిస్తోంది. వీలైన మేరకు పిల్లల శిక్షణ – వృద్ధ కార్మికుల సంతానం –కు ఏర్పాట్లు కూడా ఈ ప్రణాళికలో భాగం.

మనముందున్న కర్తవ్యం

అయితే వామపక్ష పాలనలో అన్నీ అద్భుతంగా ఉండబోతున్నాయని భావించరాదు. అలాగే వామపక్షాల అవగాహన కూడా అంత "సుందరం"గా లేదు. ఉండదు. ఇదివరకే చెప్పినట్లు వామపక్షాధిపత్యంలో కూడా ప్రతిదీ మనోహరంగా ఉండదు. ఎందుచేత? ఇదొక ఎదురీత. వామపక్షాలు కోరుకునే ప్రాతిపదిక మీద, ప్రస్తుత పాలన సాగడం లేదు. ఆ పైన కోరుకున్న ప్రాతిపదికకు భిన్నం. రాష్ట్రపాలనపై నుంచి నిర్దేశితమైన వ్యవస్థలో పోరాటమిది. ఇవి రెండూ పూర్తిగా భిన్నమైనవి. పరస్పర వ్యతిరేకమైనవి. శ్రమజీవుల సహకారంతో కలిసి పోరాడి గెల్చుకోవాల్సిన పరిస్థితి ఇది. వామపక్ష విధానాలు తమ జీవన స్రవంతికి పక్షపాతం వెల్లడిస్తూ ప్రయాణం చేయవలసిన స్థితి. ఆ స్రవంతిలో శ్రామిక జనం, వర్గసంస్థలూ భాగస్వాములు. అందుకే ప్రాధాన్యతలను గుర్తుంచుకుని అధికారాన్ని కొనసాగించాలి. పాలనాదిశను నిర్ణయించుకోవాలి. అధికారాన్ని ఆచరణలో పెట్టాలి. అదేరకంగా...అందుబాటులో ఉన్న కొద్దిపాటి వనరులను జాగ్రత్తగా ఉపయోగించుకోవాలి. "జనరంజన" "రాజకీయోపన్యాసం" అని శత్రుశ్రేణుల నుంచి నిందలు పడినాసరే. – మనం చర్చిస్తున్న వ్యాసంలో ఈ ఆరోపణలన్నీ ఉన్నాయి. మనం ఇలా కొనసాగాల్సిందే. అదే సమయంలో...ప్రస్తుతం కొనసాగుతున్న పోరాట క్రమంలో ఈనాటి సామాజిక, ఆర్థిక విధానాన్నీ, దానివర్గ సాంప్రదాయికతనూ, తద్వారా వ్యక్తమయ్యే వినాశకర స్వభావాన్నీ, సనాతన సరళీకృత విధానాలనూ, బహిరంగ పరుస్తూ, వామపక్ష దృక్పథాన్ని స్పష్టపరచాలి. అదేవిధంగా వామపక్ష ప్రత్యామ్నాయ విధానాన్ని వివరించాలి. దానికి కొనసాగింపుగా వామపక్ష పాలనా స్వరూపాన్ని విశదీకరించాలి. ఇది పూర్తిగా భిన్నమైన ప్రజాస్వామ్య విధానమని...స్పష్ట పరచాలి.

ఇది ప్రధాన కర్తవ్యం. దీనిని పలచన చేయలేము. ఈ విషయంలో పరాకు పనికిరాదు. ఈ సందర్భంలో పెటీ బూర్జువా అవకాశవాదం గురించి లెనిన్ చెప్పిన మాటలను స్ఫురణకు తెచ్చుకోవడం అవసరం. "మార్క్సిస్టు (అనేవాడు) నైరాశ్య భావ, భాషా చాపల్యానికి తలవంచరాదు. వాస్తవానికది అరాచకవాదపు 'బోలు' విప్లవవాదం, లేదంటే శూన్యవాదం. కాదంటే అవకాశవాదం. పోరాటాన్ని గురించి పలికే ఉదారవాద మేధావుల గొణుగుడు. అది వర్గ పోరాట ప్రయోజనాల వలన స్ఫూర్తి పొందిన వ్యవహారం కాదు. ఎవరినీ నొప్పించకూడదనే చిల్లరమల్లర ప్రయోజనం కోసం రూపొందిన విధానం – ఇంచుమించుగా బతుకుతూ, బతక నియ్యని విపణీ వగైరాలు అవకాశవాదం". ("మతం గురించి") మన పోరాటం అలాంటి పెటీ బూర్జువా అవకాశవాద...దాడులను ఎదుర్కోవాలి. వామపక్ష ఉద్యమం బలపడడానికిది ప్రధానమైన

కార్యక్రమమే. అలాగే అటు ఆర్థికరంగం విషయంలోనూ, ఇటు సైద్ధాంతిక పోరాట సందర్భంగానూ వామపక్ష పాలనను పటిష్టపరచడానికి ఈ మార్గం ప్రధానమైనది.

విమర్శ - నింద

విమర్శకు ఎప్పుడైనా స్వాగతం చెప్పాల్సిందే. మనకేదైనా హ్రస్వదృష్టి ఉంటే - మనకవేస్తే - సరిదిద్దుకునే అవకాశం లభిస్తుంది. అయితే ఇటీవలి ధోరణి - మనం పరిశీలిస్తున్న వ్యాసం అందులో భాగమే. గందరగోళం సృష్టించడానికి మోసపూరితమైన వ్యూహంతో తయారైన వ్యాసమది. వామపక్ష ఉద్యమాలను నిర్ద్వంద్వంగా నిందించే-విమర్శించేకాదు - వ్యాసమది. సరళీకృత వాదుల కూటమికి స్నేహహస్తం చాచిన వ్యాసం. రచయిత్రి ప్రభుత్వ సంస్థల విషయంలో కేంద్ర ప్రభుత్వ విధానంలోని దౌష్ట్యాన్ని ...చూడ నిరాకరించింది. అలాగే వామపక్షాల ప్రభుత్వ సంస్థల పునరుద్ధరణ లక్ష్యాలను "స్వల్పం" చేయడం కూడా గమనార్హం. బెంగాల్ వామపక్ష ప్రభుత్వ చర్యలలో ఆమెకు ఏ విధమైన సౌజన్యమూ కనబడలేదు. అదీ ఆశ్చర్యకరం. పైగా పశ్చిమ బెంగాల్ ప్రభుత్వం "దొడ్డిదారిన, ఏ రకమైన నిర్వచనాల్లేని మార్కెటీకరణ కార్యక్రమంలో చొరబడిందనీ" "సక్రమమైన ప్రత్యామ్నాయ సమీకరణాన్ని గుర్తించడంలో విఫలమైందనీ"...ఎదురు నిందలు వేసారు. అయితే రచయిత్రి వామపక్ష దృక్పథంలోని ఒక దృక్పథాన్ని -అంగీకరిస్తూ "దౌర్భాగ్యమైన అనంతమైన లేమితో నిండిన దేశంలో, ప్రధానంగా వ్యాపార స్పృహతో కూడిన అభివృద్ధి కార్యక్రమంలో సహజమైన పరిమితి ఉంటుందని అంగీకరిస్తూనే వామపక్షాలు రెండు ప్రభుత్వ సంస్థలలో మాత్రమే పెట్టుబడిని ఉపసంహరించాల"ని చేసిన నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ...తనకు తాను వ్యతిరేకించారు - అలాగే అవసరమొచ్చినప్పుడు ఉద్యోగం, లేనప్పుడు పీకివేయడం' అనేది ప్రభుత్వ విధానంగా మార్చలేదని కూడా ఆమె విమర్శించారు. అలాగే...."మార్కెట్ సామర్థ్యానికి అవసరమైన అంశాలను" ప్రవేశపెట్టనందుకూ ఆమె తప్పుపట్టారు. రచయిత్రి రాడికల్‌గా నటిస్తూ, వామపక్ష ఉద్యమాలను గందరగోళమైనవిగానూ, స్వయం విరోధపూరితమైనవిగానూ వర్ణించారు. ఈ వ్యాసం ఒక బలహీనమైన ప్రయత్నం. వామపక్షాలను నిందించడానికి రాసిన వ్యాసం. అయితే ఈ వ్యాసం రచయిత్రి 'గందరగోళ మనఃస్థితిలో లెనిన్ చెప్పిన 'అజ్ఞానయుత అవకాశవాదాన్నో' వ్యక్తీకరించింది.

ఉద్యమాలకు సమాయత్తం

సిపిఎం కేంద్ర కమిటీ పిలుపు

బాబ్రీ మసీదును ధ్వంసం చేసి 10 సంవత్సరాలు పూర్తవుతున్న నేపథ్యంలో డిసెంబర్ 6ను అందరూ సమైక్యంగా పాటించాలని భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు) కేంద్ర కమిటీ పిలుపునిచ్చింది. లౌకికతత్వం, మతసామరస్యం పరిరక్షణకు, ఆర్ఎస్ఎస్, బిజెపి కూటమి కుటిలయత్నాలను ఎండగట్టేందుకు బాబ్రీ విధ్వంసక దినాన్ని పాటించాలని కోరింది. ఇరాక్‌పై అమెరికా యుద్ధోన్మాదానికి వ్యతిరేకంగా ప్రజలను సమీకరించాలని, ప్రభుత్వ రంగ సంస్థల ప్రయివేటీకరణకు నిరసనగా ఆందోళనను విస్తృతపరచాలని, కరువుపీడిత ప్రాంతాల్లో రైతులు, గ్రామీణ పేదలు ఎదుర్కొంటున్న సమస్యలపైన, వ్యవసాయోత్పత్తుల ధరలు పడిపోవడంతో ఎదురవుతున్న సమస్యలపైన ఉద్యమించాలని కేంద్ర కమిటీ పార్టీ శాఖలకు పిలుపునిచ్చింది. దాడులకు గురవుతున్న దళితులు, మహిళలు, ఆదివాసీల హక్కుల పరిరక్షణలో చురుగ్గా జోక్యం చేసుకోవాలని కూడా పార్టీ కోరింది. పార్టీ కేంద్ర కమిటీ నవంబర్ 22 నుండి 24వ తేదీ వరకూ న్యూఢిల్లీలో సమావేశమైంది. సమావేశం తర్వాత విడుదలైన ప్రకటన పూర్తి పాఠం ఇలా ఉంది.

ఇరాక్‌పై యుద్ధం వద్దు

ఇరాక్‌పై సైనిక చర్యకు పాల్పడి దానిని ఆక్రమించుకునేందుకు అమెరికా కొనసాగిస్తున్న యత్నాలను కేంద్ర కమిటీ తీవ్రంగా ఖండించింది. ఇరాక్‌పై ఐక్యరాజ్యసమితి భద్రతా మండలి ఏకగ్రీవంగా ఆమోదించిన తీర్మానం ప్రకారం ఇన్స్‌పెక్టర్లు ఆదేశంలో పర్యటించి విధ్వంసక ఆయుధాలు ఉన్నాయా లేవా అనే విషయాన్ని పరిశీలిస్తారు. తీర్మానం అమలు చేయడం ద్వారా సమస్యకు శాంతియుత పరిష్కారం సాధించాలని భద్రతా మండలిలోని పలువురు సభ్యులు కోరుకుంటున్నారు. అయితే అమెరికా వైఖరి ఇందుకు భిన్నంగా ఉంది. ఏదో ఒక సాకుతో ఇరాక్‌పై నిందమోపి సైనిక చర్యకుదిగాలని అది భావిస్తోంది. అందుకోసం బుష్ ప్రభుత్వం సైనిక సమీకరణకు ప్రయత్నాలు ప్రారంభించింది. అమెరికా దుందుడుకు వైఖరిపై ప్రపంచ వ్యాప్తంగా బలమైన నిరసనోద్యమం ఊపందుకుంటున్నది. ఇరాక్‌కు పొంచి ఉన్న యుద్ధ ప్రమాదానికి వ్యతిరేకంగా సంఘటిత ఉద్యమాన్ని నిర్మించాలని దేశంలోని ప్రజాతంత్ర వర్గాలన్నింటికి కేంద్ర కమిటీ విజ్ఞప్తి చేసింది. అమెరికా యుద్ధోన్మాదాన్ని వ్యతిరేకించేందుకు పార్టీ రాష్ట్ర శాఖలన్నీ చొరవ చూపి విస్తృతస్థాయి కమిటీలను ఏర్పాటు చేయాలని కోరింది.

గుజరాత్ ఎన్నికలు

గుజరాత్‌లో జరగనున్న అసెంబ్లీ ఎన్నికలపై కేంద్ర కమిటీ చర్చించింది. హిందూత్వను ప్రభుత్వ విధానంగా అమలు చేస్తున్న నేపథ్యంలో ఇటీవల రాష్ట్రంలో చోటు చేసుకున్న పరిణామాలు దేశానికి ఎదురవుతున్న ప్రమాదానికి సంకేతాలుగా కన్పిస్తున్నాయి. బిజెపిని ఓడించేందుకు లౌకిక శక్తులన్నీ ఏకం కావాల్సిన అవసరాన్ని కేంద్ర కమిటీ పునరుద్ఘాటించింది. బిజెపిని ఓడించే సామర్థ్యమున్న బలమైన లౌకిక అభ్యర్థికి మద్దతు ఇచ్చేలా ప్రజలను సమీకరించే విధంగా సిపిఎం ఎన్నికల ప్రచారం నిర్వహిస్తుంది.

యుపి ప్రభుత్వ సంక్షోభం

బిఎస్‌పి-బిజెపి ప్రభుత్వం మైనారిటీలో పడిందన్న వాస్తవాన్ని ఇటీవల శాసనమండలికి జరిగిన ఎన్నిక ధృవీకరించిందని కేంద్ర కమిటీ పేర్కొంది. అధికార కూటమి అభ్యర్థికి కేవలం 194 ఓట్లు మాత్రమే లభించాయి. అయినప్పటికీ ప్రభుత్వ బలనిరూపణ కోసం శాసనసభను సమావేశ పరచేందుకు ఉత్తరప్రదేశ్ గవర్నర్ నిరాకరించారు. ప్రజాస్వామ్యంపై జరిగిన ఈ దాడికి కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ఆమోదం తెలిపింది. గవర్నర్ ప్రవర్తన పక్షపాతంతో కూడుకున్నది మాత్రమే కాక అప్రజాస్వామికం కూడా. సభలో ప్రభుత్వానికి మెజారిటీ ఉన్నదీ లేనిదీ నిర్ధారించుకునేందుకు శాసనసభను వెంటనే సమావేశపరచాలని కేంద్ర కమిటీ డిమాండ్ చేసింది.

జమ్మూకాశ్మీర్ పరిస్థితి

రాష్ట్రంలో శాంతిని పునరుద్ధరించాలన్న ప్రజల ఆకాంక్షలను జమ్మూకాశ్మీర్ అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు మరింత పెంచాయి. అసెంబ్లీ ఎన్నికల్లో పార్టీ రాష్ట్రశాఖ పనితీరును కేంద్ర కమిటీ ప్రశంసించింది. ప్రభుత్వం ఏర్పడిన నేపథ్యంలో కనీస ఉమ్మడి కార్యక్రమంలో ప్రకటించిన విధానాలను అమలు చేయాలని ప్రజలు

(మిగతా 21వపేజీలో)

మతం - మతతత్వం

ప్రస్తుత రాజకీయ నేపథ్యం

సీతారాం ఏచూరి

రాంచీలోని ఆర్.సి.ఎం. చర్చి శతవార్షికోత్సవ సందర్భంగా ముఖ్యఅతిధిగా ఆహ్వానాన్ని అందుకోగల గటాన్ని గౌరవంగాను విశిష్టతగాను నేను భావిస్తున్నాను. 'ప్రస్తుత పరిస్థితిలో 'మతము-మతతత్వము' అన్న అంశంపై ప్రసంగించవలసిందిగా నన్నుకోరారు.

మతతత్వరక్కసి భయంకర రూపం ఎలా వుంటుందో యిటీవల గుజరాత్‌లో ప్రభుత్వప్రేరిత మతమారణకాండ సమయంలో ఒళ్ళు గగుర్పొడిచే రీతిలో బహిర్గతమైంది. ఇంతకుముందు గుజరాత్, ఒరిస్సా తదితర ప్రాంతాలలో క్రైస్తవులపై జరిగిన దాడులు, గ్రాహమ్ స్టెయిన్స్ సజీవదహన ఘటన ఫాసిస్టు అసహన నిజరూపాన్ని వెల్లడించాయి. మన భారతదేశాన్ని రక్షించి కాపాడుకోవలసిన పెను సవాలు యీనాడు భారతంలోని దేశభక్తులందరిముందు నిలచివుంది.

మతతత్వ ఫాసిస్టు కారుమబ్బులు మనలను చుట్టుముట్టి వుండటంతో నిజానికి ప్రస్తుత పరిస్థితి ఆందోళనకరంగా తయారైంది. ఆధునిక భారతదేశపు పునాదులకు తీవ్ర ప్రమాదం వాటిల్లింది. లౌకిక ప్రజాస్వామ్య గణతంత్ర స్వభావం గలిగిన భారతదేశాన్ని వున్మాదపూరిత అసహన మతతత్వ ఫాసిస్టు సమాజంగా మార్చాలన్న ప్రయత్నాలు జరుగుతున్నాయి. మతతత్వరక్కసి భయంకర రూపం ఎలా వుంటుందో యిటీవల గుజరాత్‌లో ప్రభుత్వ ప్రేరిత మతమారణకాండ సమయంలో ఒళ్ళు గగుర్పొడిచే రీతిలో బహిర్గతమైంది. ఇంతకుముందు గుజరాత్, ఒరిస్సా తదితర ప్రాంతాలలో క్రైస్తవులపై జరిగిన దాడులు, గ్రాహమ్ స్టెయిన్స్ సజీవదహన ఘటన ఫాసిస్టు అసహన నిజరూపాన్ని వెల్లడించాయి. మన భారతదేశాన్ని రక్షించి కాపాడుకోవలసిన పెను సవాలు యీనాడు భారతంలోని దేశభక్తులందరిముందు నిలచివుంది.

ఏది ఏమైనప్పటికీ ప్రస్తుత సందర్భానికి అనుగుణంగా నిలచేటందుకుగాను నిర్దిష్ట అంశాలను అవగాహన చేసుకోవలసిన అవసరం వున్నది. వర్తమాన భారత రాజకీయ, సామాజిక జీవనంలో యీ విధమైన ప్రమాదకర గుణాత్మక మార్పులు ఎందుకు వచ్చాయో తెలుసుకోవాలి.

నేటి మతతత్వదాడులకు గల కారణాలు

దాదాపుగా ఒక శతాబ్దం పైనుంచి భారత సామాజిక - రాజకీయ రంగాలలో మతతత్వము, తత్ఫలితమైన ఘర్షణలూ, విద్వేషాలూ ఒక భాగంగా మారాయి. మన సమాజంలో వుద్రిక్తతలకు మూలకారణంగా వున్న యీ స్థితి యీనాడు గుణాత్మకంగా నూతన వుపద్రవంగా మారటానికి కారణాలేమిటి?

వీటిని తెలుసుకోవడానికిగాను స్వతంత్ర భారతదేశంలో వర్గపాలనానుభవాల గురించి సంక్షిప్తంగా మననం చేసుకోవలసిన అవసరం వున్నది. భారతీయ బూర్జువా వర్గానికీ దాని నాయకత్వానికీ, భారతీయ గుత్తపెట్టుబడులకూ పరిమిత సామాజిక పునాది వుండటాన స్వతంత్ర భారతదేశంలో తమ వర్గపాలనను నిలుపుకోవడానికిగాను విధిగా భూస్వామ్య తరగతులతో పొత్తుపెట్టుకొనవలసి వచ్చింది. తత్ఫలితంగా, భారతదేశ సాంఘిక-రాజకీయ, ఆర్థికాభివృద్ధి దిశను, అంతస్సారాన్ని నిరంతరం శాసించే నూతన వైరుధ్యాలు చోటుచేసుకున్నాయి. ఈవిధమైన పొత్తుకు ఫలితమేమిటంటే ఒకవైపున సామ్రాజ్యవాద ఆర్థిక పెత్తనాన్నుంచి నిర్ణయాత్మకంగా విడగొట్టుకొని మరోవైపు ఫ్యూడలిజం అవశేషాలను తొలగించి దాని ప్రభావం నుంచి భారతీయులను, దేశ ఆర్థిక వ్యవస్థను తప్పించలేని అశక్తతలో పాలకవర్గం కూరుకుపోవడం. మధ్యతరగతి త్వరితగతిని పెరిగినప్పటికీ జాతీయ మార్కెట్ విస్తరించకపోవడంలో పైన వుటంకించిన వాటిలో రెండవ అంశం వ్యక్తమవుతున్నది. చారిత్రకంగా చూస్తే, ఉత్పత్తిలో ఫ్యూడల్ సంబంధాలను తొలగించకుండా ఎక్కడా పెట్టుబడిదారీ వ్యవస్థ అభివృద్ధిచెందలేదు.

స్వతంత్ర భారతంలో ఒకవైపున సామ్రాజ్యవాదంతోను, మరోవైపున భూస్వామ్య విధానంతోను రాజీపడినందువల్ల భారత బూర్జువా వర్గం ఆశించిన పెట్టుబడిదారీ అభివృద్ధి వికసనానికి పూర్తిస్థాయి పునాదులు పడలేదు. ఫ్యూడల్ నిర్మాణంపై పెట్టుబడిదారీ వ్యవస్థను రుద్దటానికి చేసిన అన్ని ప్రయత్నాలూ ఫ్యూడల్ అవశేషాలను తొలగించాలన్న వాంఛిత లక్ష్యాన్ని సాధించలేకపోయాయి. కోట్లాది ప్రజల అల్పస్థాయి కొనుగోలుశక్తి ప్రతిబింబించినట్లుగా తత్ఫలితమైన జాతీయ మార్కెట్ పరిమితతత్వము, పాలకవర్గాల అశక్తత కారణంగా సమూల భూసంస్కరణల ద్వారా సమగ్ర వ్యవసాయ విప్లవాన్ని తేలేకపోవడంతో పెట్టుబడిదారీ వ్యవస్థ అభివృద్ధికోసం బూర్జువాలు విదేశీ మార్కెట్లకై విధిగా అన్వేషణను జరుపవలసి వచ్చింది. విదేశీ మార్కెట్‌లో పోటీని ఎదుర్కోగల సామర్థ్యాన్ని భారతీయ పెట్టుబడిదారులకు కల్పించేటందుకై సామ్రాజ్యవాదుల పెట్టుబడులపైన, సాంకేతిక పరిజ్ఞానంపైన భారత ఆర్థిక వ్యవస్థ పెద్ద ఎత్తున ఆధారపడవలసి వచ్చింది. దీని పర్యవసానమేమిటంటే భారత ప్రజలపై వినాశకర ప్రభావాన్ని చూపే నూతన ఆర్థిక విధానాన్ని చేపట్టడం.

ఈ విధమైన రాజీ కారణంగా తలఎత్తిన వైరుధ్యాలను అధిగమించేందుకై ఒకవైపున హానికరమైన రీతిలో సామ్రాజ్యవాదంపై దేశాన్ని అంతకంతకు ఆధారపడేలా చేయటంతోపాటు మరోవైపున యీ బహుముఖ సంక్షోభ భారాలను సాధారణ ప్రజలపై నెట్టివేయటానికి భారత బూర్జువా వర్గం ప్రయత్నిస్తున్నది. ఆర్థిక రంగంలో భూస్వామ్యవిధానంతో రాజీ పడటంవల్లనే యీ పరిస్థితి తల ఎత్తింది.

అసంతృప్తిని సొమ్ముచేసుకున్న మతతత్వశక్తులు

ఈ వైరుధ్యం యొక్క వ్యక్తీకరణల్లో యిది ఒకటికాగా యింతే ప్రాధాన్యతగల అంశం మరొకటి కూడా వున్నది. ఫ్యూడలిజం అవశేషాలను తొలగించలేని అశక్తత ఫలితమేమిటంటే ఉపరితలంపై ఫ్యూడలిజంతో ముడిపడిన సామాజిక చైతన్యం శాశ్వతంగా తిష్టవేయడం. మతతత్వ, కులతత్వ ప్రభావం సామాజిక క్రమంపై స్వారీ చేస్తూ వుండటం. పెట్టుబడిదారీ విధానాన్ని

బలవంతంగా రుద్దే ప్రయత్నాల కారణంగా ఫ్యూడలిజంతో ముడివడిన అరకొర చైతన్యం, పెట్టుబడిదారీ చైతన్యంలోని దిగజారుడు లక్షణాలతో మిళితమయ్యే పరిస్థితి ఏర్పడింది.

పెట్టుబడిదారీ అభివృద్ధి ఫలితంగా రూపుదిద్దుకునే వర్గపొందిక క్రమం ఆ రకంగా వునికిలోవున్న కులవిభజిత సమాజ పరిధుల మధ్య ఒదిగిపోతుంది. పెట్టుబడిదారీ పూర్వసామాజిక సంబంధాలను త్రోసిపుచ్చటం ద్వారా కాక వాటితో రాజీపడటం ద్వారా యీ పరిణామం చోటుచేసుకొన్నది. ఈనాడు భారతీయ సమాజాన్ని ప్రభావితమొనర్చి ఆధిపత్యం వహించే విషయ క్లిష్టతను సరిగ్గా యీ కోణమే వివరించగలదు. కనుకనే పురోగమన వర్గ పోరాటాన్ని, యిప్పటికే వునికిలో వుండి సజీవంగా వున్న కుల అణచివేత ఆవరించివున్నది. వర్ధమానభారతంలో దోపిడీకి గురవుతున్న వర్గాలకు, అణచివేతకు గురవుతున్న కులాలకు మధ్య పరస్పర సంబంధం వుండటానికి కారణం యిదేనని చెప్పాలి.

ఆ విధంగా సమాజ వుపరితల స్థాయిలో ఫ్యూడల్ క్షీణత, పెట్టుబడిదారీ హైన్యత సమ్మిశ్రితమై, సమాజంలో నేరస్వభావం, కులమత ధోరణులతో చెట్టపట్టాలేసుకుని తిరిగే పరిస్థితిని సృష్టిస్తుంది. దీనినే పాలకవర్గాలు తమ రాజకీయ, ఎన్నికల ప్రయోజనాల కోసం వినియోగించుకొంటాయి.

స్వాతంత్ర్యానంతరం చలనంలోకి వచ్చిన వైరుధ్యాల యీ ప్రత్యేక వ్యక్తీకరణ మతతత్వశక్తులు పథకం ప్రకారం సాగించిన ప్రస్తుత దాడికి పాదార్థిక ప్రాతిపదికను ఏర్పాటుచేసింది. అనేక సంవత్సరాలుగా కొనసాగుతున్న వ్యవస్థాగత సంక్షోభ ఫలితంగా భారత ప్రజలలో పేరుకుపోయిన అసంతృప్తి అంతకంతకూ పెరుగుతున్నది. దోపిడీకి గురవుతున్న వర్గాలు పైకెగబ్రాకటంవల్లకాక దోపిడీ వర్గాల నుండి వునికిలోకి వచ్చి విస్తరించిన మధ్యతరగతిని కూడా యీ అసంతృప్తి దెబ్బతీస్తున్నది. దోపిడీ వర్గాల చైతన్యం బలంగా వుండి అసంతృప్తితో కలగలవటంతో మతపరమైన భావజాలం పెరగటానికి అనువైన భూమిక ఏర్పడుతున్నది. ఈ అసంతృప్తిని వినియోగించుకొని, చైతన్యలేమిని అవకాశంగా తీసుకుని మతతత్వశక్తులు తమ రాజకీయ లబ్ధికోసం యీ అసంతృప్తిని మతతత్వ మార్గాలవైపు మళ్ళించగలుగుతున్నాయి. ఇందులో భాగంగానే మతతత్వశక్తులు ద్వివిధ వ్యూహాన్ని అనుసరిస్తున్నాయి. ఒకవైపున హిందు మతస్తులైన భారతీయ సామాజికులలోని విస్తృత వైవిధ్యం స్థానంలో ఏదో ఒకరకమైన ఏకశిలా సదృశమైన ఐక్యతను కొనిరావాలని చూస్తున్నాయి. మరోవైపు హిందువిశ్వాసాలకు వెలుపలవున్నవారిపై అంటే ముస్లిం, క్రైస్తవులపైన విద్వేషాన్ని రగిలించాలని చూస్తున్నాయి. ఫాసిస్టు పద్ధతులపై ఆధారపడిన వారి ప్రచారమంతా యీ ద్వివిధ వ్యూహాన్ని సఫలం చేసేటందుకే జరుగుతున్నది.

'హిందూరాష్ట్ర' సిద్ధాంత చరిత్ర

1920లలో వి.డి.సావర్కర్ ద్వారా హిందూరాష్ట్ర సిద్ధాంతానికి పునాదులు పడ్డాయి. ఆ తర్వాత 1925లో వునికిలోకి వచ్చిన ఆర్.ఎస్.ఎస్. దీనిని స్వీకరించి యిందుకోసం ఒక నిర్మాణాన్ని రూపొందించింది. మతవిభజనకు బ్రిటిష్‌వారి ప్రోత్సహంతో మూడవ దశకంలో యీ సిద్ధాంతాన్ని పూర్తిగా వినియోగించుకొన్నది.

ఈ కర్తవ్యానికి రూపనిర్దేశం చేసిన వారు మరెవరోకాదు, దీర్ఘకాలంపాటు ఆర్.ఎస్.ఎస్. అధినేతగా పనిచేసిన ఎం.ఎస్.గోల్వాల్కర్ 1939కి ముందే మనము లేదా మన జాతీయతా నిర్వచనం అన్న తన రచనలో దానికొక రూపమిచ్చారు. ఆర్.ఎస్.ఎస్. అజెండాకు ఆయన యిచ్చిన ఫాసిస్టు రూపం యీనాటికి కాషాయమూకలకు స్ఫూర్తినిస్తూనే వున్నది. భారతదేశంలో హిందువులు మాత్రమే దేశీయ జాతిగా వుంటారన్న అసంగత వాదన అనంతరం ఆయన యిలా చెపుతాడు:

"విదేశీయుల ముందు కేవలం రెండు మార్గాలు మాత్రమేవున్నాయి. వారు తమంతట తాము దేశీయ జాతిలో విలీనమై దాని సంస్కృతిని స్వీకరించటం, లేదా దేశీయ జాతి వారిని అంగీకరించినంతకాలం దాని దయాదాక్షిణ్యాలపై నివసిస్తూ, దేశీయజాతికాదన్న నాడు దేశాన్ని విడిచిపెట్టి వెళ్ళాలి. .....ఈ రీత్యా వివేకయుతమైన ప్రాచీన జాతుల అనుమోదాన్ని అనుసరించి హిందూస్థాన్‌లోని విదేశీ జాతులు హిందు సంస్కృతినీ, భాషను స్వీకరించాలి, హిందుమతాన్ని గౌరవించటం, పూజ్యభావంతో చూడటం తప్పనిసరిగా అలవరుచుకోవాలి, హిందూ జాతి, సంస్కృతులను అంటే హిందూ దేశాన్ని కీర్తించేవి మినహా వేరే భావాలను ఎంతమాత్రం కలిగి వుండరాదు, హిందూ జాతిలో మమేకమ య్యేటందుకై తమ ప్రత్యేక వునికిని తప్పనిసరిగా విడనాడాలి, లేదా హిందూదేశానికి పూర్తిగా లోబడి, ఏమీ అడగకుండా, ఎలాంటి సౌకర్యాలను కోరకుండా, ప్రత్యేక ఆదరణ లేకుండా, చివరకు పౌరహక్కులను సైతం కోరకుండా దేశంలో వుండవచ్చు. ఇంతకుమించి వారు చేపట్టగలిగిన మరోమార్గం ఏదీ లేదు. మనది ప్రాచీన జాతి, విదేశీ జాతులపట్ల ప్రాచీన జాతులు ఎలా వ్యవహరించాలనుకున్నాయో, ఎలా వ్యవహరించాయో అలానే మన దేశంలో నివసించ గోరిన వారిపట్ల మనం కూడా వ్యవహరించు దాము."

ఇహపోతే ప్రాచీన జాతులు ఎలా వ్యవహరించాయి? జాతి పరిశుద్ధతనూ, తన సంస్కృతినీ నిలబెట్టుకొనేందుకై సెమిటిక్ జాతులను అంటే యూదులను దేశంనుండి తరిమివేయడం ద్వారా ప్రపంచాన్ని జర్మనీ దిగ్భ్రాంతి పరిచింది. జాత్యభిజాత్యము యిక్కడ అత్యున్నత స్థాయిలో వ్యక్తమైంది. మూలంలో విభిన్నతలు గలిగిన జాతులు, సంస్కృతులు ఏకమొత్తంగా కలిసివుండటం ఎంత అసాధ్యమో కూడా జర్మనీ చూపింది. హిందూస్థాన్ లోని మనకు యిదొక గుణపాఠం కావాలి. దానిని అధ్యయనం చేసి లాభం పొందాలి."

మహాత్మాగాంధీ హత్యానంతరం ఆరెస్సెస్‌పై విధించిన నిషేధాన్ని తొలగింపచేసుకునేటందుకుగాను యీ గోల్వాల్కరే అనేక రాజీ ప్రతిపాదనలను చేయడంతోపాటు ఆరెస్సెస్ మున్ముందు సాంస్కృతిక సంస్థగా మాత్రమే వుండగలదని అప్పటి హోంమంత్రి సర్దార్ పటేల్‌కు హామీ ఇచ్చాడు. కాగా ఒక రాజకీయ సంస్థ స్థాపనకోసం శ్యాంప్రసాద్ ముఖర్జీకి తోడ్పడేటందుకై కొంతమంది ప్రచారకులను గోల్వాల్కర్ పంపాడు. నెహ్రూతో విభేదాలు వచ్చి కేంద్రమంత్రి వర్గానికి రాజీనామా యిచ్చిన ముఖర్జీ 1951లో రాజకీయ పార్టీని స్థాపించాడు. బి.జె.పి. పూర్వావతారమైన జనసంఘ్ స్థాపనార్థం పంపిన వారిలో ప్రస్తుత ప్రధానమంత్రి, హోంమంత్రికూడా వున్నారు. బి.జె.పి. అనేది ఆరెస్సెస్ రాజకీయ సంస్థ కాదనుకొనేవారు పూర్తిగా పొరపాటు పడ్డారనే చెప్పాలి.

తన తదనంతర రచనయైన పాంచజన్యం అన్న గ్రంథంలో మూడు రకాలైన అంతర్గత శత్రువుల గురించి ఒక ప్రత్యేక అధ్యాయంలో గోల్వాల్కర్ పేర్కొన్నాడు. భారతదేశపు లౌకిక ప్రజాతంత్ర స్వభావాన్ని విధ్వంసం చేయకుండానూ అలానే ఫాసిస్టు హిందూ రాష్ట్ర దిశలో ఆరెస్సెస్ సాగిపోకుండానూ యీ శత్రువులు నిరోధిస్తున్నాయని ఆయన పేర్కొన్నారు. మహమ్మదీయులు, క్రైస్తవులు, కమ్యూనిస్టులు యీ శత్రువులని ఆయన పేర్కొన్నారు. నిజమే సోదరా! అన్న పాల్ రాబ్‌సన్ మాటలను యీ సందర్భంగా వుదహరించాలనుకొంటున్నాము.

లౌకిక ప్రజాస్వామ్యంపై దుర్మార్గపుదాడి

హిందూ మతతత్వ దాడి అలానే మహమ్మదీయ, లేదా ఛాందసవాదంపై ఆధారపడిన అన్ని యితర మతాలూ యీనాడు ఆధునిక భారతానికి అద్దం పట్టే లౌకిక ప్రజాస్వామ్య

అనేక సంవత్సరాలుగా కొనసాగుతున్న వ్యవస్థాగత సంక్షోభ ఫలితంగా భారత ప్రజలలో పేరుకుపోయిన అసంతృప్తి అంతకంతకూ పెరుగుతున్నది. దోపిడీకి గురవుతున్న వర్గాలు పైకెగబ్రాకటంవల్లకాక దోపిడీ వర్గాల నుండి వునికిలోకి వచ్చి విస్తరించిన మధ్యతరగతిని కూడా యీ అసంతృప్తి దెబ్బతీస్తున్నది. దోపిడీ వర్గాల చైతన్యం బలంగా వుండి అసంతృప్తితో కలగలవటంతో మతపరమైన భావజాలం పెరగటానికి అనువైన భూమిక ఏర్పడుతున్నది.

రాజకీయ పునాదులపై నిలచిన మన స్వాతంత్ర్య, సార్వభౌమత్వాలపైనే దుర్మార్గపు దాడి జరుపుతున్న సంగతిని తదనంతర అనుభవాలు తెలియజేస్తున్నాయి. నిజానికీశక్తులు ఒక దానికొకటి పూతంగా వుంటున్నాయి. ఆధునిక భావాలైన లౌకికత్వం, ప్రజాస్వామ్యం, జాతీయతలపై వీరు చేస్తున్న దాడిలో సారూప్యత కొట్టొచ్చినట్లు కనిపిస్తున్నది. ఒక వైపు యీ భావాలను తమ మత సంస్కృతులకు అన్యమైనవని చెప్తూ మరోవైపు 20వ శతాబ్దపు ఫాసిజాన్ని అక్కున చేర్చుకొనడానికి యివి ఏంతమాత్రం సంకోచించడం లేదు. మతాన్ని కేంద్రంగా గలిగిన జాతీయత యొక్క తప్పుడు నిర్వచనాన్ని వారు తమకు ప్రాతిపదికగా చేసుకొన్నారు. ఏదేశ నిర్మాణానికైనా (ఉదాహరణకు పాకిస్తాన్, బంగ్లాదేశ్) మతం అనేది చోదకశక్తిగా వుండలేదని, వుండజాలదని నొక్కిచెప్తున్న చారిత్రక అనుభవాన్ని త్రోసిపుచ్చి, యిటు రాజకీయాలలోనూ అటు సమాజంలోనూ మతానిదే పైచేయిగా వుండాలని వీరు వుండాలని వీరు బహిరంగంగానే చెప్తున్నారు. ఆరకంగా వుభయులూ వివిధ దేశాల చారిత్రక అనుభవాన్ని త్రోసివుచ్చుతూ, జాతీయతకుగల శాస్త్రీయ పునాదిని తిరస్కరిస్తున్నారు.

మతతత్వంగానీ దాని ఛాందసవాద భావజాలంగానీ ముందుపీఠిని నిలవగలిగేవి కావు. మతాన్ని రక్షించగలిగినవీ కావు. రాజకీయ ప్రయోజనాలకోసం ప్రయత్నపూర్వకంగా ఒక పథకం ప్రకారం ప్రజలలో మత విభజనలకు అది ఉపయోగపడుతుంది. నిర్దిష్ట రాజకీయ ప్రయోజనం కోసం జరిగే మతఘర్షణ ప్రాతిపదికపై నిలచిన భావజాలమది. తమ వలసపాలనను శాశ్వతం చేసుకొనేందుకై బ్రిటీష్‌వారు దానిని ఉపయోగించుకొన్నారు.

మతతత్వంగానీ దాని ఛాందసవాద భావజాలంగానీ ముందుపీఠిని నిలవగలిగేవి కావు. మతాన్ని రక్షించగలిగినవీ కావు. రాజకీయ ప్రయోజనాలకోసం ప్రయత్నపూర్వకంగా ఒక పథకం ప్రకారం ప్రజలలో మత విభజనలకు అది ఉపయోగపడుతుంది. నిర్దిష్ట రాజకీయ ప్రయోజనం కోసం జరిగే మతఘర్షణ ప్రాతిపదికపై నిలచిన భావజాలమది. తమ వలసపాలనను శాశ్వతం చేసుకొనేందుకై బ్రిటీష్‌వారు దానిని ఉపయోగించుకొన్నారు. మన దేశాన్ని విభజించడంలో జయప్రదమయ్యే స్థాయికి దానిని ప్రోత్సహించడం జరిగింది. ఈ ధోరణే కొనసాగి అసంఖ్యాకుల మరణాలకు కారణమవుతూనే వున్నది. కనుక మతతత్వమనేది మతానికి చాలాదూరం. తన వునికికీ, పెరుగుదలకూ ఆధారంగా మత సమాజాల మధ్య యిది చిచ్చును రేపి శాశ్వతంగా వుంచుతుంది.

మార్క్సిజమూ - మతము

ఈ రకమైన పూర్వరంగంలో మతాన్ని గురించిన మార్క్సిస్టు అవగాహన పట్ల అన్ని వేళలా అపారమైన వాదవివాదాలు వుంటూనే వున్నాయి. మతం ప్రజలపాలిట నల్లమందు అన్న సుప్రసిద్ధ సూక్తి సాధారణంగా దాని సందర్భంనుంచి వేరుచేసి వుటంకిస్తూ వుంటారు. నిజానికి యీ వాక్యమున్న సందర్భాన్ని వుద్దేశపూర్వకంగానే పూర్తిగా వుటంకించడం లేదు. మార్క్స్ యీ విధంగా పేర్కొంటాడు. "*మతపరమైన వేదన ఏకకాలంలో వాస్తవ వేదన వ్యక్తీకరణగానూ, వాస్తవ వేదనకు నిరసనగానూ వుంటుంది. మతం అణగారిక జీవి నిట్టూర్పు, హృదయరహిత ప్రపంచపు హృదయం, ఆత్మలేని పరిస్థితి ఆత్మగా వుంటుంది. ఇది ప్రజల పాలిట నల్లమందు*" (ఇంట్రడక్షన్ టు ది క్రిటిక్యూ ఆఫ్ హెగెల్స్ ఫిలాసఫీ ఆఫ్ రైట్, 1844)

మతం నల్లమందు అంటే అర్థం భ్రమాజనిత ప్రపంచాన్ని సృష్టించడంలో నల్లమందుకున్న శక్తి దానికి కూడా వున్నదనే. అణగారిన మానవుని విషయానికి వస్తే మతం అతనికి ఉపశాంతిని ప్రసాదిస్తుంది. హృదయరహిత ప్రపంచంలో ఒక హృదయాన్ని, ఆత్మరహిత పరిస్థితిలో ఒక ఆత్మనూ చూపెడుతుంది. సరిగ్గా యీ కారణం చేతనే అది ప్రజలు కోరుకొనే నల్లమందుగా మారింది. నిర్వ్యాపారతలో తమను తాము జోకొట్టకోవడానికి ది ఉపయోగపడుతుంది. తమ గ్రహింపుకూ, అదుపుకూ వెలుపలవున్నట్లు కన్పించే పరిస్థితులలో వున్నంతకాలం యిలానే వుంటుంది.

మతాన్ని గురించిన మార్క్సిస్టు అవగాహన పూర్తిగా ఆ సిద్ధాంతపు తాత్విక పునాదులతో అనివార్యంగా మమేకమై వుంటుంది. మానవుని యధార్థ స్వాతంత్ర్యానికి తత్ఫలితమైన స్వేచ్ఛను ఆరకమైనదేమిటన్న సాధారణ ప్రశ్నకు సమాధానాన్ని అన్వేషిస్తూ ఫాయెర్‌బాహ్ ప్రాతినిధ్యం వహించే మేధోవిప్లవం అన్న హెగెలియన్ భావాన్ని మార్క్స్ తిరస్కరించి కీలక ప్రాధాన్యతగల నిర్ధారణకు వస్తాడు. అదేమిటంటే, మానవుని చైతన్యాన్ని సామాజిక పరిస్థితులు నిర్ణయిస్తాయిగాని అందుకు విరుద్ధంగా జరగదు. "*మానవుల అస్తిత్వాన్ని నిర్ణయించేది వారి చైతన్యం కాదు, తద్భిన్నంగా, వారి సామాజిక అస్తిత్వమే వారి చైతన్యాన్ని నిర్ణయిస్తుంది*". *(రాజకీయార్థిక విమర్శకు ప్రవేశిక)*

ఈ విధమైన మౌలిక ప్రాధాన్యతగలిగిన నిర్ధారణను ప్రాతిపదికగా చేసుకొని మార్క్స్ యీ విధంగా చెపుతాడు. : "మతరహిత విమర్శకు ప్రాతిపదిక ఏమిటంటే, మానవుడు మతాన్ని సృష్టించాడు, మతం మానవుని సృష్టించలేదు", అన్నదే. మరోవిధంగా చెప్పాలంటే ఆలోచన, మేధోపరమైన ఆచరణ వంటి మానవచైతన్యం యొక్క ప్రతివ్యక్తీకరణవలెనే మతం కూడా మానవ సామాజిక అస్తిత్వపు వుత్పత్తి, అంతేగాని దానికి హేతువుగానీ కారణంగానీ కాదు.

ఈ రకమైన అవగాహన కారణంగా మతం అనేది చరిత్రలో స్వయంవ్యక్తం కాదు, దానంతట దేవునికిలో వున్నదికాదు, సామాజిక చోదక శక్తికి స్వతంత్రంగా వున్నదికాదు అన్న నిర్ణయానికి వస్తాము. నిజానికి సరిగ్గా యీ కారణం చేతనే కోపర్నికస్‌ను లేదా ఏకలవ్యుడినీ హింసించటానికి మతాన్ని కారణంగా మార్క్సిజం చూడదు. *మతం అనేది మొత్తం లిఖిత చరిత్ర అంతటా భావజాలపు ఆధిపత్యరూపంగా* వున్నందున మతపరమైన రూపంలో తమను తాము వ్యక్తం చేసుకొనే సామాజిక శక్తుల, కదలికల సహజ వ్యక్తీకరణగానే యీ ప్రకటనలను మార్క్సిజం భావిస్తుంది. భావజాలపు ఆధిపత్యరూపంగా మతం వున్నంతకాలం, పురోగమన-తిరోగమన భావాలుగానీ, పాలకవర్గాల స్వార్థ ప్రయోజనాలుగానీ, లేదా దోపిడీకి గురవుతున్న వర్గాల డిమాండ్లుగానీ మానవ హృదయంలో తమను తాము మతరూపంలోనే వ్యక్తం చేసుకుంటాయి. కనుకనే మత సంస్కరణ వుద్యమాలలో ఉదాహరణకు సూఫీ, భక్తి వుద్యమాల లోని సానుకూల, పురోగమన అంశాన్ని మార్క్సిజం గుర్తించ గలిగింది. అయితే అదే సమయంలో అది వాటి పరిధులను కూడా గమనించింది. ఈ వుద్యమాలు మతపరిధికి లోబడి వున్నంతకాలం వాంఛిత ఫలితాలను సాధించలేవు. నిర్దిష్ట మత రూపంలో ఆధిపత్యం వ్యక్తమయ్యే సామాజిక పరిస్థితులను మార్చగలిగే శక్తి వారికి లేనంతకాలం ఆ ప్రత్యేక రూపము దానికి జతగా వుండే అణచివేత తొలగిపోలేదు. ఆవిధంగా మత సంస్కరణ వుద్యమాలలోని సానుకూలకోణాన్నీ, దాని పరిమితులనూ గుర్తిస్తూనే అదే సమయంలో మార్క్సిజం, మానవనాగరికత పరిణామపరిధిలోకి, మానవ చైతన్యస్థాయిలోకి మత చరిత్రను గొనివచ్చింది.

ఆ రకంగా మార్క్సిజం చరిత్రను శాస్త్రీయ పరిశీలనకు గురిచేస్తూ మహత్తర సామాజిక ఘర్షణల్లో మతం నిర్వహించిన సంక్లిష్ట పాత్రను గుర్తించింది. రోమన్ సామ్రాజ్య పతనాన్ని పట్టి చూపే ప్రజా తిరుగుబాటుల్లో క్రైస్తవ మత ఆవిర్భావ మూలాలను చూడగలము. ఇస్లామ్ ఆవిర్భావానికి సంబంధించి మార్క్స్, ఏంగెల్స్ లిరువురూ బెదోనియన్లకూ పట్టణ ప్రజలకూ మధ్య సాగిన అంతర్గత పోరాటాలనూ, అబిసీనియన్ల నుండి అరేబియన్ ద్వీపకల్పాన్ని విముక్తి చేయటం కోసం పుట్టుకొచ్చిన అరబ్ జాతీయ చైతన్యాన్ని, సుదీర్ఘమైన వాణిజ్య మార్గాలను తిరిగి హస్తగతం చేసుకోవటాన్ని పరిశీలించారు. ఇదే విధంగా ప్రొటెస్టెంట్ సంస్కరణోద్యమాన్ని పతనమవుతున్న ఫ్యూడల్ క్రమానికీ, ఆవిర్భవిస్తున్న బూర్జువా

వాదానికి మధ్య చోటుచేసుకొన్న సంక్లిష్ట వర్గపోరాటపు ప్రతిబింబంగానే భావించారు. *అప్పుడే పుంజుకొంటున్న బూర్జువాల అజేయతకు సమానంగా మొక్కవోని ప్రొటెస్టెంట్ల నిరసన వున్నది. (ఎంగెల్స్, ఫాయెర్‌బాఖ్)*

కనుక, వేటిలోనైతే మానవుడు అస్తిత్వాన్ని కలిగివున్నాడో, ఆ అస్తిత్వాన్ని కొనసాగిస్తున్నాడో ఆ సామాజిక పరిస్థితుల వుత్పాదితమే మతమని మార్క్సుగానీ, మార్క్సిస్టులుగానీ భావించారు. ఒక అర్థంలో మత చరిత్ర అనేది మానవ పరిణామం యొక్క చరిత్రకు ప్రతిబింబమనవచ్చు. ఆరకంగా మతం అనేది యథార్థ జగతికి ప్రతిబింబంగా వుంటుంది. తమ దైనందిన అస్తిత్వాన్ని నిశ్చయాత్మకం చేస్తూ, తమ భవితవ్యాన్ని నడుపుతున్నట్లుగా కన్పించే ప్రాకృతిక లేదా సామాజిక శక్తులను మానవులు గ్రహించలేనంతకాలం పరలోకపు అతీత శక్తులను సృష్టించవలసిన అవసరం మిగిలేవుంటుంది. కనుక మతం అనేది మానవునికి, నిజజీవితంలో అతనికి లభ్యంకాని సౌఖ్యాన్ని, సౌందర్యాన్ని, ఓదార్పును యిస్తుంది. అదే సమయంలో అది భావజాలపు ఆధిపత్యరూపంగా వుంటుంది. ఏకాలంలో అయినప్పటికీ మతం అనేది పాలకవర్గాల ఆధిపత్యపు వ్యక్తీకరణగానే వుంటుంది.

సామాజిక నిర్మాణస్థితి ద్వారా మతం పాత్ర నిర్ధారితమై, నిశ్చయమవుతుందని మతం పుట్టుకను, మూలాలను, మానవ మేధపై అది కొనసాగించే ఆధిపత్యాన్ని శాస్త్రీయరీతిలో అవగాహన చేసుకొన్న మార్క్సుగానీ, మార్క్సిజంగానీ సాధికారికంగా చెప్పగలగటానికి సరిగ్గా పై కారణమే దారితీసింది. సరిగ్గా యీ కారణం చేతనే మార్క్సిజం మతంపై నేరుగా దాడిచేయదు. మతం తల ఎత్తటానికి దారితీసే పరిస్థితులపైనా, ప్రజలపై మతం పలుకుబడిని వదిలం చేసే పరిస్థితులపైనా మార్క్సిజం దాడిచేస్తుంది. వర్గపరమైన అణచివేతకు పనిముట్టుగా మతాన్ని శాశ్వతంగా వుంచే ప్రాతిపదికను అందించే పరిస్థితులను సమూలంగా మార్చివేయాలని మార్క్సిజం భావిస్తుంది.

మార్క్సిస్టులు భౌతికవాదులు. వర్గవిభజన సమాజంలో మతం నిర్వహించే సంక్లిష్టపాత్రను వారు భౌతికవాదులుగా అవగాహనచేసుకొని గ్రహిస్తారు. అదేవిధంగా ఉపరితలరూపంలో మతం ఎలా కొనసాగేదీ, వర్గరహిత సమాజ ఆవిర్భావ అనంతరం కూడా దీర్ఘకాలంపాటు ఎలా వునికిలో వుండేదే వారు గ్రహిస్తారు. మార్క్సిజం దాడి నేరుగా మతంపైన కాకుండా మతం తల ఎత్తటానికి వీలు కల్పించే సామాజిక పరిస్థితులపై వుంటుంది. ఈ అవగాహనే దాని కార్యాచరణకు దిశానిర్దేశం చేస్తుంది.

ఇదీ మతం గురించిన మార్క్సిస్టు భౌతికవాద అవగాహనా, గ్రహింపూనూ. దానిలోని మానవీయ సారాంశాన్ని అదే సమయంలో వర్గపాలన సాధనంగా దాని వినియోగాన్ని మొత్తంగా గ్రహించటం జరుగుతుంది. మతం పట్టును పెంచటానికి వుపయోగపడే సామాజిక పరిస్థితులను మార్చటానికి కమ్యూనిస్టు పనిచేస్తాడు. అంతేకాని మతంపై దాడిచేయడు.

మతతత్వ వ్యతిరేక పోరాటం

మతాన్ని సమర్థించటంలో మతతత్వ, మత ఛాందసవాద శక్తులు ప్రకటించుకొన్న స్వయంగుత్తాధిపత్యాన్ని బహిర్గతమొనర్చటం అన్నది ప్రస్తుతం వునికిలో వున్న సాంఘిక పరిస్థితులకు వ్యతిరేకంగా జరిగే పోరాటంలో ఒక భాగం. భారతదేశంలోని యీ పరిస్థితులలో పరివర్తన తేవటానికి మార్క్సిస్టులూ, సిపిఎం కృషిచేస్తున్నది. భారతదేశానికి స్వాతంత్ర్యం రాకముందు బ్రిటీష్‌వారు తమ వలనపాలనను కొనసాగించేటందుకై హేయమైన విభజించి పాలించు విధానం కోసం రాజ్యాధికారసాధనంగా మతతత్వాన్ని పెంచి వుపయోగించుకొన్నారు. 1857 నాటి ప్రథమ భారతస్వాతంత్ర్య పోరాట సమయంలో హిందూ - ముస్లిం ఐక్యత అత్యున్నత స్థాయిలో వ్యక్తమయింది. దానితో బ్రిటిష్‌వారు వుద్దేశ్యపూర్వకంగా మతతత్వరాజకీయాలను చేపట్టారు. వలసపాలన కొనసాగింపు కుద్దేశించిన రాజకీయ అజెండాలో హిందు-ముస్లిం విభజన ప్రాతిపదికపై ఓటర్లను వేరుచేయటం, బెంగాల్ విభజన, ముస్లింలీగ్‌కు ప్రోత్సహం వంటివి చోటుచేసుకున్నాయి.

స్వాతంత్ర్యం లభించిన అనంతరం భారతదేశంలో, పైన పేర్కొన్నటువంటి వ్యవస్థాగత సంక్షోభం ప్రజలలో అసంతృప్తికి కారణమైంది. మత విభజనను వుపయోగించుకోవడం ద్వారా దానిని అధిగమించాలని పాలకవర్గాలు భావించాయి. విభజన అనంతరం ఎడతెగకుండా వ్యాపిస్తున్న మతోన్మాద విషాన్ని తొలగించటానికి వుద్దేశపూర్వకంగా పనిచేయటానికి బదులు సంకుచితమైన రాజకీయ ప్రయోజనాల కోసం పూగిసలాటలు, రాజీల ద్వారా మత విభజనను తరచుగా ఉపయోగించుకోవడం జరిగింది.

ఒక ప్రముఖ మేధావి అన్నట్లు యీనాడు భారతదేశంలో ఫాసిస్టు ముందరి దశ నడుస్తున్నది. ప్రజా జీవితానికి సంబంధించిన ప్రతిరంగంలోనూ యీ ధోరణి కనిపిస్తున్నది. ఉన్మత్తపూరిత మతవిభజన, ఆరెస్సెస్ బోధించే హిందూరాష్ట్రను తిరస్కరించే ప్రతిదానిపట్ల, ప్రతిఒక్కరిపట్ల ఫాసిస్ట్ తరహా అసహనం, ప్రజాతంత్ర సమాజానికి చెందిన అన్ని విభాగాలలోకి ఆరెస్సెస్‌వాదులు జొరపడటం, అధర్మవర్తన, కుటిల కార్యకలాపాలు, అన్ని సూత్రాలను, ప్రమాణాలను నీచస్థాయికి దిగజార్చటం, మున్నెన్నడూ ఎరుగనిరీతిలో ప్రజలపై ఆర్థికభారాలను మోపటం, అవధులులేని అవినీతి వంటివన్నీ సర్వసాధారణమయ్యాయి.

మార్క్సిస్టులు భౌతికవాదులు. వర్గవిభజన సమాజంలో మతం నిర్వహించే సంక్లిష్టపాత్రను వారు భౌతికవాదులుగా అవగాహనచేసుకొని గ్రహిస్తారు. అదేవిధంగా ఉపరితలరూపంలో మతం ఎలా కొనసాగేదీ, వర్గరహిత సమాజ ఆవిర్భావ అనంతరం కూడా దీర్ఘకాలంపాటు ఎలా వునికిలో వుండేదే వారు గ్రహిస్తారు. మార్క్సిజం దాడి నేరుగా మతంపైన కాకుండా మతం తల ఎత్తటానికి వీలు కల్పించే సామాజిక పరిస్థితులపై వుంటుంది.

ఇప్పటి యీ ప్రభుత్వ విధానాలు సామ్రాజ్యవాద అనుకూలమేకాక భారతీయ గుత్తపెట్టుబడికి చెందిన అత్యంత ప్రతీఘాత సెక్షన్ల ప్రయోజనంకోసమేనన్న విషయం చాలా స్పష్టంగా వెల్లడయింది. నిజానికి స్వతంత్ర భారతదేశంలో అధికారానికి వచ్చిన వాటన్నిటికన్నా వాజ్‌పేయి ప్రభుత్వం అమెరికాకు అత్యంత అనుకూలమైన ప్రభుత్వంగా వున్నది. దాని ఆర్థిక విధానాల కారణంగా ఒకవైపున మనదేశ ఆర్థిక సార్వభౌమత్వం తాకట్టుపడుతుంటే మరోవైపున భారతీయులలోని అత్యధికులు దరిద్రులుగా మారుతున్నారు. విదేశాంగ విషయానికివస్తే యీ ప్రాంతంలో అమెరికా వ్యూహంలో భారతదేశం ఒక పావుగా వుపయోగపడేస్థాయికి దిగజారింది.

అంతేకాక యీ ప్రభుత్వ హయాంలో భారతీయ విద్యావ్యవస్థపై ఏకైక లక్ష్యంతో దాడి పెరుగుతున్నది. మైనారిటీలకు ప్రత్యేకించి ముస్లింలకు, క్రైస్తవులకు వ్యతిరేకంగా మత విద్వేషాలను రగుల్కొపడం ద్వారా హైందవ మత విశ్వాసులలోని సంపద్వంతమైన బహుళత్వపు స్థానంలో ఏకత్వాన్ని రుద్దటం ఆరెస్సెస్ లక్ష్యంగా వున్నది. విద్యార్థులకోసం తయారుచేసిన పాఠ్యాంశాలలో చేసిన మార్పులనుబట్టి యీ విషయాన్ని గ్రహించవచ్చు. ఈ విధంగా మత దురవగాహనలకు బలం చేకూర్చేలా విద్యావ్యవస్థను పునర్వ్యవస్థీకరించటం జరిగింది. ఈ మార్గంలో తన ఫాసిస్టు లక్ష్యాలను సాధించటం తేలికని కాషాయమూకలు ఆశపడుతున్నాయి.

ఇదేవిధంగా యీ కాలంలోనే భారతీయ చరిత్రను పునర్లిఖించే ప్రయత్నాలు జోరుగా సాగుతున్నాయి. ఈ దేశానికి చెందిన ప్రముఖులు దీనిని ఇండియాగా పిలిచారన్న తమ బూటకపు వాదనలను ప్రచారం చేసుకొనేందుకై వాస్తవాలను వక్రీకరించటం, చారిత్రకాధారాలు సంపాదించటం, కాషాయమూకలకు ఎంతైనా

అవసరం. హిందూరాష్ట్ర కోసం భారతదేశపు ఆదిమ నివాసులు హిందువులేనని నిరూపించవలసిన అవసరం వారికి ఎదురైంది. హిందువులు బయటనుండి యిక్కడకు రాలేదనటానికి ఆధారాలు చూపవలసివుంది. అలాకాని పక్షంలో యిక్కడకువచ్చి స్థిరపడిన వివిధ మతాల అనుయాయులకు భిన్నంగా యీ జాతులను గురించి వారు చెప్పేది వుండజాలదు.

ఇంతకుముందు గోల్వాల్కర్ యిప్పుడు ఆరెస్సెస్‌వాదులు హిందుపదాన్ని ఆర్యన్ పదంతో సమానంగా వాడుకచేస్తున్నారు. హిందూసమాజపు పురోహితులు యీనాటికీ దీనిని ఆర్యావర్త అని పిలుస్తున్నారు.

చారిత్రకాధారాలన్నిటినీ ఫాసిస్టు ధోరణితో తిరస్కరిస్తూ భారతదేశం మళ్ళీ చెప్పాలంటే భారతదేశమొక్కటే ఆర్యుల మాతృభూమి అని రుజువుచేసే ఏకైక లక్ష్యంతో భారతీయ చరిత్రను తిరగరాసే ప్రయత్నాలు జరుగుతున్నాయి. ఆర్యులు యిక్కడనుండి బయలుదేరి ప్రపంచమంతా తిరిగారన్న విషయాన్ని నమ్మవలసిందిగా వారు మనలను కోరుతున్నారు. ఆర్యజాతి ఆధిక్యత పేరుతో జర్మనీలో ఫాసిజాన్ని రుద్దిన హిట్లర్ నిజానికి భారతదేశం నుంచి వలసవెళ్ళినవాడని కాషాయ మూకలు నమ్మబలుకుతున్నాయి!

తన ఫాసిస్టు లక్ష్యాన్ని చేరుకోవ డానికిగాను ఆరెస్సెస్ ఏ చిన్న అవకాశాన్ని వదలటంలేదన్న సంగతిని యిటీవలి సంవత్సరాల అనుభవం తెలియజేస్తున్నది. ఏదిఏమైనప్పటికీ దాని కార్యకలాపాల సారాంశం మతతత్వాన్ని రెచ్చగొట్టి తదనంతర కలహాలకు పథకరచన చేయడమే. స్వాతంత్ర్యానంతరం సంభవించిన మతకలహాలపై ఏర్పడిన ప్రతి విచారణ సంఘమూ ఆరెస్సెస్ జోక్యాన్ని నిర్ధారించాయి.

తన ఫాసిస్టు లక్ష్యాన్ని చేరుకోవ డానికిగాను ఆరెస్సెస్ ఏ చిన్న అవకాశాన్ని వదలటంలేదన్న సంగతిని యిటీవలి సంవత్సరాల అనుభవం తెలియజేస్తున్నది. ఏదిఏమైనప్పటికీ దాని కార్యకలాపాల సారాంశం మతతత్వాన్ని రెచ్చగొట్టి తదనంతర కలహాలకు పథకరచన చేయడమే. స్వాతంత్ర్యానంతరం సంభవించిన మతకలహాలపై ఏర్పడిన ప్రతి విచారణ సంఘమూ ఆరెస్సెస్ జోక్యాన్ని నిర్ధారించాయి. కాగా అధికారానికి వచ్చిన నాటినుండి యీ విషయంలో దాని కార్యకలాపాలు పెచ్చుమీరాయి.

ఏది ఎలా వున్నప్పటికీ ప్రభుత్వ ప్రేరణతో గుజరాత్‌లో జరిగిన నరమేధం వారు సాగించిన కార్యకలాపాలలో అత్యంత పాశవికమైన, ఆటవికమైన చర్యగా మిగిలిపోతుంది. ఇటీవల గుజరాత్‌లో సంభవించినది జాతి ప్రక్షాళనా కార్యక్రమం వంటిదేనని చెప్పాలి. గుజరాత్‌లో సాగిన కిరాతక హత్యాకాండపట్ల ఆరెస్సెస్‌గానీ, దాని అనుబంధ సంస్థలుకానీ ఎలాంటి పశ్చాత్తాపాన్ని ప్రకటించకపోగా దానంతటినీ 'హైందవ ప్రతాపం'గా చెప్పుకొంటున్నాయి.

సకల విశ్వాసాలకు, మతాలకూ, కులాలకూ, భాషలకూ చెందిన ప్రజలను ఐక్యంచేసిన భారత జాతీయవాదం స్థానంలో ఆరెస్సెస్ బోధించే జాతీయ వున్మాదాన్ని ప్రతిష్టించే ప్రయత్నాలు జరుగుతున్నాయి.

ఈవిధమైన అపార వైవిధ్యం (కేవలం మతం విషయంలోనేకాక భాష, సంప్రదాయం, ఆచారాలు మొదలైన వాటిలో సైతం) గల దేశ సమైక్యత, సమగ్రతలు ఆ వైవిధ్యంలోని వుమ్మడితత్వాన్ని బలోపేతం చేసినపుడే సజీవంగా వుండగలవు. ఈ వైవిధ్యం స్థానంలో ఏకత్వాన్ని స్థాపించటానికి ఏమాత్రం ప్రయత్నించినా భారతదేశ సమైక్యత సమగ్రతలు చిన్నాభిన్నమవుతాయి. అయితే మతతత్వ ఫాసిస్టుశక్తులు సరిగ్గా దానినే కోరుతున్నాయి.

మతతత్వ విషం వ్యాపించి, తీవ్రమైన స్థాయిలో మతవిభజన చోటుచేసుకొంటే దేశం విచ్ఛిన్నమయ్యే ప్రమాదం ఎదురవటమేకాక ఒకరకంగా అంతర్యుద్ధ పరిస్థితులు నెలకొనటానికి అవసరమైన పునాదులు పడతాయి. అంతేకాక జనతా ప్రజాతంత్ర దిశలో పయనించటానికి ఎవరి ఐక్యత అయితే అవసరమో ఆ అణగారిన ప్రజల ఐక్యతను వుద్దేశపూర్వకంగాను, శక్తివంతంగా దెబ్బతీయటం జరుగుతుంది. ఎవరి బలంపైన ప్రస్తుత వర్గపాలన వ్యతిరేక పోరాట వుధృతి ఆధారపడివుందో ఆ మౌలికవర్గాల ఐక్యత బలహీనపడటాన్ని యీనాటి మతతత్వ పెరుగుదల తెలియచెప్తున్నది. ఈనాడు మతతత్వశక్తులకు వ్యతిరేకంగా జరిగే పోరాటమూ, అదేవిధంగా మౌలిక వర్గాల ఐక్యతను నిలబెట్టేందుకు సాగే పోరాటమూ మొత్తంమీద భారతదేశాన్ని పరిరక్షించి, ముందుకు గొనిపోయే పోరాటంలో అంతర్భాగాలు మాత్రమే.

విముక్తి విశ్వాస పత్రం

ఇరవయ్యవ శతాబ్దపు 6,7 దశకాలలో విముక్తి సిద్ధాంతం ఆవిర్భవించిన తరువాత అణగారిన తరగతులకు చెందినవారి దుర్భర దుస్థితులూ, దౌర్భాగ్యపు బ్రతుకులూ, మానవ ఔన్నత్యంకోసం, విముక్తికోసం వారు చేసే పోరాటాలూ రోమన్ కేథలిక్ చర్చి ఆలోచనల్లో ప్రతిబింబించాయి. 1968లో కొలంబియాలోని మెడిలిన్‌లో జరిగిన లాటిన్ అమెరికా బిషప్పుల సమావేశం దానినే వ్యక్తం చేసింది. పెరూకు చెందిన బోధకుడు గుస్తావో గుటెర్జ్ 1971లో విముక్తి విశ్వాసానికి చెందిన పూర్తి పాఠాన్ని విడుదల చేశాడు. అసంఖ్యాక జనులు చిక్కుకొన్న మానవ, సామాజిక నరకంపట్ల ఆయన వెలిబుచ్చిన ఆగ్రహం ధర్మబద్ధమైనదే. ఈ రకమైన పరిస్థితి గురించి తీవ్ర నిరసనను తెలిపే విముక్తి విశ్వాసం గురించి నేనర్థం చేసుకొన్న మేరకు యీ దిగువ అంశాలు వున్నాయి.

1. సామాజిక స్థాయిలో : సామూహిక అణచివేత, బహిష్కరణ, ఎడంగా వుంచటం.
2. వైయక్తిక స్థాయిలో : అన్యాయము, మానవహక్కులు నిరాకరణ.
3. మతంస్థాయిలో : 'సృష్టికర్త అభీష్టానికీ, ఆయనకు యీయవలసిన గౌరవానికీ విరుద్ధంగా' సామాజిక పాపం.

'విముక్తి విశ్వాసంలోని కొన్ని అంశాలు' అన్న శీర్షికతో 1984 ఆగస్టు 6న ఒక ఆదేశిక పత్రాన్ని వాటికన్ విడుదల చేస్తూ సంక్షిప్తంగా యిలా పేర్కొన్నది. 'విశ్వాసులకు సవాళ్ళను విసురుతున్న దారిద్ర్య పరిస్థితిని ఒక్కమారుగా విస్మరించటం సాధ్యంకాదు యీ యధార్ధమైన విముక్తి సిద్ధాంతాన్ని రూపొందించటం ఒక సవాలు.

పెద్దగా వివరాలలోకి వెళ్ళకుండానే ఈనాటి భారతీయ పరిస్థితులలో దీనిగురించి ఆలోచించవచ్చు. తమ జీవనాన్ని మెరుగుపరచుకోవాలని కోరుతూ, యధార్ధమైన విముక్తి, ఔన్నత్యాలవైపుకు సాగుతున్న అణగారిన ప్రజల పోరాటాలను నిరోధించి మతతత్వం వైపుకూ, వుద్రిక్తతలవైపుకూ మళ్ళించటం జరుగుతున్నది.

ఈ జీవనపోరాటాలను బలోపేతం చేసి మతతత్వ రక్కసిని ఓడించనట్లయితే మానవ విముక్తి వైపుకుసాగే పయనానికి ఆటంకాలు ఎదురవుతాయి. ఈ రకమైన పరిస్థితిలో దారిద్ర్య పరిస్థితి ఆటవిక మత విద్వేషాలతో కలగలసిపోకుండా చూడవలసిన బాధ్యత మనపై వున్నది. ఈ పోరాటాలకు దూరంగా ఏ ఒక్కరూ వుండజాలరు. మంచి మౌనం వహించినపుడే చెడు విజయం సాధిస్తుందన్న ప్రాక్తన సామెతను మనం గుర్తుంచుకోవాలి.

మరింత వుచ్ఛస్థితికి గొనిపోయే క్రమంలోనే భారత్‌కు రక్షణ వుంటుంది. రాజకీయ స్వాతంత్ర్యం ద్వారా 1947 నుంచీ సాధించినదేమైనా వున్నదంటే అది కాస్తా మతతత్వశక్తుల దాడితో తిరోగమనం పడుతున్నది. భవిష్యత్‌లోకి పురోగమించేందుకుగాను సాధించిన దానిని పదిలపరచుకోవటం దేశ భక్తులందరి కర్తవ్యం.

★

ప్రపంచమంతటికీ ఒకే ఆర్థిక నమూనా చెల్లదు

(జోసెఫ్ స్టిగ్లిట్జ్ ప్రపంచబ్యాంకు చీఫ్ ఎకనామిస్టుగా పనిచేసి దాని విధానాలతో విసిగిపోయి రాజీనామా చేసి బయటకు వచ్చారు. ఆయన అభిప్రాయాలను ఇక్కడ ప్రచురిస్తున్నాం. ఇవి వారి స్వంత అభిప్రాయాలుగా తీసుకొని అధ్యయనం చేయగలరని విన్నపం -సంపాదకులు)

జోసెఫ్ స్టిగ్‌లిట్జ్

ప్రపంచంలోని మెజారిటీ పేదలకు నేడు ప్రపంచీరణ మేలు చేయలేకపోతున్నది. మెజారిటీ ప్రాంతంలో పర్యావరణాకి కూడా ఇది దోహదం చేయటం లేదు. ప్రపంచ ఆర్థిక వ్యవస్థ సుస్థిరతకు ఇది సహకారిగా లేదు. కమ్యూనిస్టు వ్యవస్థలనుండి పెట్టుబడిదారీ వ్యవస్థలకు మళ్లిన దేశాల (ట్రాన్సిషన్)ఆర్థిక వ్యవస్థలు హీనస్థితికి దిగజారాయి. తమకంటూ స్వతంత్ర మార్గాన్ని అనుసరించిన చైనా,వియత్నాం, మరికొన్ని తూర్పు యూరప్ దేశాలు మాత్రమే ఇందుకు మినహాయింపు. మిగిలిన ట్రాన్సిషన్ దేశాల్లో ఆదాయాలు కుప్పకూలగా, పేదరికం అమాంతం పెరిగిపోయింది.

ఈ నేపథ్యంలో కొందరు ప్రపంచీకరణకు చెత్తకుండీలోకి చేర్చటమే ఏకైక పరిష్కారం అని వాదిస్తున్నారు. ఆచరణలో ఇది సాధ్యమూ కాదు, అనుసరణీయం అంతకంటే కాదు.

ప్రపంచీకరణ అనేక ప్రయోజనాలు అందించింది. తూర్పు ఆసియా దేశాలు ఆర్థిక శక్తులుగా ఎదగటం ప్రపంచీకరణ పుణ్యమే. ప్రత్యేకించి వాణిజ్య అవకాశాలు, మార్కెట్ విస్తరణ, సాంకేతిక పరిజ్ఞానం పంపిణీ వంటివి దీని ముఖ్యమయిన ఫలితాలుగా చెప్పుకోవచ్చు. ప్రపంచీకరణ మెరుగయిన ఆరోగ్యాన్ని, ప్రజాస్వామ్యం, సామాజిక న్యాయం కోసం పోరాడే శక్తివంతమైన పౌరసమాజాన్ని రూపొందించింది. ఇక్కడ సమస్య ప్రపంచీకరణ కాదు. ఈ ప్రపంచీకరణను ఎలా అమలు చేస్తున్నారన్నది సమస్య.

ఇందులో ప్రధాన సమస్య ఐఎంఎఫ్, ప్రపంచబ్యాంకు, డబ్ల్యుటిఓ వంటి అంతర్జాతీయ ఆర్థిక సంస్థల్లోనేఉన్నది. ఈ సంస్థలే ప్రపంచీకరణ అమలు జరగాల్సిన విధివిధానాలను రూపొందిస్తాయి. ఈ సంస్థలు తరచూ విధాన నిర్ణయాలు రూపొందించేటప్పుడు వర్థమాన దేశాల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకోవటం కాక సంపన్న దేశాల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని వ్యవహరిస్తుంటాయి. కేవలం ఆయా దేశాల ప్రయోజనాలు నెరవేర్చేందుకు మాత్రమే కాక తరచూ ప్రపంచీకరణ పట్ల నిర్దిష్ట ఆర్థికవ్యవస్థ నమూనాను దృష్టిలో ఉంచుకుని సంకుచితమైన మానసిక దృక్పధాన్ని రూపొందించుకుని పని చేస్తాయి.

విధాన రూపకల్పనపై జరిగే బహిరంగ చర్చల్లో ఎవరో కొద్దిమంది మాత్రమే తమ స్వంత ప్రయోజనాలకు అనుగుణంగా మాట్లాడతారు. అది మినహా మిగిలిన అన్ని విషయాలు ప్రజా ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకునే మాట్లాడుతున్నట్లు కనిపిస్తుంది. నిర్దిష్ట విధానం ప్రజా ప్రయోజనాలను ఏవిధంగా దెబ్బతీస్తుందో తెలుసుకునేందుకు ఒక నమూనా అవసరం అవుతుంది. ఈ నమూనాలో మొత్తం వ్యవస్థ ఏవిధంగా పని చేస్తుందో అవగాహన కలుగుతుంది. అయితే మిగిలిన ప్రపంచానికంతటికీ ఏకైక మార్కెట్ ఆర్థికవ్యవస్థ నమూనా మాత్రమే గతికాదు.

మార్కెట్ ఆర్థికవ్యవస్థల్లోనే జపాన్, అమెరికా, జర్మనీ, స్వీడన్ వ్యవస్థల మధ్య చాలా అంతరాలు ఉన్నాయి. ప్రపంచంలో అనేక దేశాలు తలసరి ఆదాయం, తక్కువ అసమానతలు, పేదరికం, సువ్యవస్థిత ఆరోగ్యం, జీవన ప్రమాణాలకు చెందిన ఇతర విషయాలలో అమెరికాతో పోటీ పడగలగిన దేశాలు ఉన్నాయి. అమెరికా, స్వీడన్ దేశాల్లో మార్కెట్ కీలకమైనప్పటికీ రెండు దేశాల ప్రభుత్వాలు వేర్వేరు మార్గాన్ని అనుసరిస్తున్నాయి. సామాజిక సంక్షేమం విషయంలోనూ, ప్రజారోగ్యం, నిరుద్యోగ భీమా, పదవీవిరమణ అనంతరం ఇచ్చే ప్రయోజనాలు వంటి విషయాల్లో అమెరికా ప్రభుత్వం కంటే స్వీడన్ ప్రభుత్వం ఎక్కువ బాధ్యతను తీసుకుంటుంది. అయినప్పటికీ నేడు చెప్పుకుంటున్న నూతన ఆర్థిక వ్యవస్థ ప్రమాణాల్లోనైనా స్వీడన్ అన్నివిధాలు సఫలమయినదే.

అందరికీ కాక పోయినా, మెజారిటీ అమెరికా ప్రజలకు అమెరికన్ తరహా పెట్టుబడిదారీ విధానం బాగా పని చేస్తుంది. అలాగే మెజారిటీ స్వీడన్ ప్రజలకు అమెరికా నమూనా ఆమోదయోగ్యం కాదు. స్వీడన్ వాసులకు స్వీడన్‌తరహా పెట్టుబడిదారీ విధానమే అనుకూలంగా ఉన్నది. ఆసియా విషయానికి వస్తే వివిధ దేశాల్లో వివిధ నమూనాలు బాగా పని చేశాయి. ప్రపంచ ద్రవ్య సంక్షోభాన్ని గమనంలోకి తీసుకున్నప్పటికీ మలేషియా, కొరియా, చైనా, తైవాన్‌ల నమూనాలు విజయవంతమయినాయి.

ఇక్కడ నేను చెప్పదలుచుకున్న అంశంపై నమూనాలను రూపొందించిన మార్కెట్ తాత్వికుల వెనకేసుకురావటమో లేక నేను ప్రతిపాదించే నిర్దిష్ట నమూనాను నొక్కి చెప్పటమో కాదు. పేరుపొందిన ఆర్థికశాస్త్రవేత్తల మధ్య కూడా ఏ నమూనా విశిష్టమయినది అన్న అంశంపై అభిప్రాయ బేధాలు ఉన్నాయన్న విషయాన్ని ముందుకు తేవటమే నా ఉద్దేశ్యం. మరికొందరు మరో అడుగు ముందుకు వేసి ఆర్థికవేత్తల మధ్య అభిప్రాయ బేధాలు నిరంతరం ఉంటాయి కనుక వారు చెప్పేది తిరస్కరించమని వాదిస్తారు. కానీ అది తప్పు. కొన్ని కీలక విషయాలు, దేశాలు తమకున్న వనరుల్లోనే అభివృద్ధి మార్గాన్ని ఎంచుకోవాలి, భారీ ద్రవ్యోల్బణం ప్రమాదాలు వంటి అంశాల్లో మెజారిటీ ఆర్థిక వేత్తల్లో ఏకాభిప్రాయం ఉన్నది.

కీలక సమస్య ఐఎంఎఫ్, ఇతర అంతర్జాతీయ ఆర్థిక సంస్థలు ప్రతిపాదించే కొన్ని విధానాలు. వ్యవస్థాగత నమూనాలపై అంతర్గతంగాకూడా ఏకాభిప్రాయం లేకుండానే రుణగ్రస్త దేశాలకు ఈ నమూనాలు నిర్దేశిస్తుంటారు. ఉదాహరణకు ఐఎంఎఫ్ ప్రతిపాదించిన పెట్టుబడి మార్కెట్ సరళీకరణ ఫలితాలు సఫలం అయ్యాయని వేళ్లమీద లెక్కించి గలిగిన నమూనాలు ఉంటే విఫలం అయ్యాయని చెప్పే నమూనాలు కోకొల్లలు. భారీ ద్రవ్యోల్బణం వల్ల దేశాలు అభివృద్ధి చెందవన్న అంశంపై స్థూలంగా ఏకాభిప్రాయం ఉన్నప్పటికీ

ప్రధాన సమస్య ఐఎంఎఫ్, ప్రపంచబ్యాంకు, డబ్ల్యుటిఓ వంటి అంతర్జాతీయ ఆర్థిక సంస్థల్లోనేఉన్నది. ఈ సంస్థలే ప్రపంచీకరణ అమలు జరగాల్సిన విధివిధానాలను రూపొందిస్తాయి. ఈ సంస్థలు తరచూ విధాన నిర్ణయాలు రూపొందించేటప్పుడు వర్థమాన దేశాల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకోవటం కాక సంపన్న దేశాల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని వ్యవహరిస్తుంటాయి.

ద్రవ్యోల్బణాన్ని అంతకంతకూ తగ్గించుకుంటూ పోయినందున సత్ఫలితాలు వస్తాయని కానీ, ధరలు తగ్గుతాయని కానీ ఖండితంగా చెప్పేందుకు గల ఆధారాలు నామమాత్రమే. (ప్రస్తుతం భారతదేశంలో ద్రవ్యోల్బణం తగ్గిపోవటం ఆర్థిక వ్యవస్థ పతితనానికి, ప్రభుత్వ వాదన ప్రకారం ధరలు తగ్గుతున్నాయని చెప్పేందుకు ఒక ప్రామాణిక వాదనగా మారింది. సరళీకరణ విధానాలు సఫలం అయ్యాయని చెప్పేందుకు వీరు చెప్పే వాదన 1990ల్లో 10-13వరకూ ఉన్న ద్రవ్యోల్బణం నేడు 3- 4 శాతానికి తగ్గిందనేది.) మరికొందరు ఆర్థిక వేత్తలు ద్రవ్యోల్బణాన్ని నిర్దిష్ట పరిమితికి మించి తగ్గించటం వల్ల ప్రతికూల ప్రభావాలు ఉంటాయని కూడా అభిప్రాయపడుతున్నారు.

సమాజంలో ఉన్న మిగిలిన అన్ని అంశాలకంటే ఆర్థికరంగం ప్రాధాన్యత సంతరించుకునేందుకు కారణం అయినంత మాత్రాన ప్రపంచీకరణపై ప్రతికూలత పెరగటం లేదు. నిర్దిష్టంగా ఒక నమూనా, ప్రత్యేకించి మార్కెట్ ఛాందసవాదాన్ని ఆధిపత్య భావనగా ముందుకు తెస్తున్నందునే ఈ ప్రతికూలత పెరుగుతుంది. ప్రపంచంలోని అనేక ప్రాంతాల్లో వెల్లువెత్తుతున్న ప్రపంచీకరణపట్ల వ్యతిరేకత కేవలం నామమాత్రమయినది కాదు. ఇంకా చెప్పాలంటే అభివృద్ధికి దోహదం చేసే నూతన ఆర్థిక వనరులు, నూతన మార్కెట్ అవకాశాలపై వ్యతిరేకత కాదు. ఈ వ్యతిరేకతకు కారణం నిర్దిష్ట సిద్ధాంతాలు.- వాషింగ్టన్ ఒడంబడిక ముద్రతో అంర్జాతీయ ఆర్థికవ్యవస్థలు రూపొందించి, అమలుకై ఆదేశిస్తున్న విధానాలపై వ్యతిరేకత ప్రపంచీకరణ వ్యతిరేకతగా మనకు కనిపిస్తున్నది. ఈ ప్రతిఘటన కేవలం విధానాలకే పరిమితమయ్యింది కాదు. ఒకే ఒక ఆర్థిక నమూనా సరయినది అనే వాదనకు వ్యతిరేకంగా వ్యక్తమవుతున్న సూత్రప్రాయమైన వ్యతిరేకతగా కూడా గుర్తించాలి. ఈ భావన, వాణిజ్య ఆంక్షలు రద్దు చేయాలన్న వాదన, కనీస పరిజ్ఞానంతో చేసే వాదన, రెండు మార్గాల్లోనూ కనిపిస్తోంది. ఇక్కడ గుర్తుంచుకోవాల్సింది ప్రపంచీకరణనుండి ఈ దశలో వెనక్కుమళ్లలేము. దీన్ని సానుకూలంగా ఎలా పనిచేయించుకోవాలనేదే తక్షణ లక్ష్యం కావాలి. ప్రపంచీకరణ ప్రజానుకూలంగా వాలంటే ఈ క్రింద ప్రతిపాదించే సంస్కరణలు కీలకం, అనివార్యం అని భావిస్తున్నాను :ద్రవ్యమార్కెట్ సరళీకరణ దుష్ఫలితాలు, గాలివాటు పెట్టుబడుల (స్వల్పకాల పరిమితితో కూడిన విదేశీ పెట్టుబడులు. వీటినే ఆర్థికపరిభాషలో హాట్ మనీ అంటారు. ఈ నిధులు ఎక్కడ మార్కెట్ అనుకూలంగా ఉంటే అక్కడకు తరలి వెళ్లిపోతాయి.) వల్ల వర్ధమాన దేశాల ఆర్థికవ్యవస్థలకు వచ్చే నష్టాలను గుర్తించాలి.

ప్రైవేటు రుణగ్రహీతలు దివాళా తీస్తే దీనికి పరిష్కారం దివాళా చట్టాలే తప్ప ఐఎంఎఫ్ రుణాలతో వీరిని కాపాడేందుకు తీసుకునే చర్యలు సమస్యకు పరిష్కారం కాదు అని కూడా గుర్తించాలి. ఇందుకు గాను దివాళా చట్టాల్లో సంస్కరణలు తీసుకురావాలి. ఇందులో సూక్ష్మ ఆర్థిక పరిణామాల వలన సంభవిస్తున్న దివాళాల స్వభావం గుర్తించి ప్రస్తుత యాజమాన్యంలోనే దీన్ని పునరుద్ధరించేందుకు అవకాశాలు కల్పించాలి. అంతే తప్ప రుణదాతలకు అనుకూలంగా ఉండే సంస్కరణలు ప్రతిపాదించటం పరిష్కారం కాదు. దీనర్థం (వర్ధమాన దేశాల్లో వచ్చే ఆర్థిక సంక్షోభాల్లో) ఐఎంఎఫ్ కీలక పాత్ర పోషించలేదు. ఐఎంఎఫ్ ప్రధాన రుణదాత. దీని యాజమాన్యంలో రుణదాతలయిన దేశాలే అధికంగా ఉన్నాయి. దివాళా తీసిన వాడు, వాడి ప్రతినిధులు ప్రతిపాదించిన దివాళా వ్యవస్థలు ఎంతమాత్రమూ అంగీకారయోగ్యం కాదు.

ఆర్థిక సహాయాలపై (బెయిల్ అవుట్స్-రుణాలు తీసుకోవటం ద్వారా ఆర్థిక సంక్షోభాన్ని అధిగమించటం) తక్కువగా ఆధారపడాలి. భారీ మొత్తాలతో కూడిన బెయిల్ అవుట్‌లు తరచుగా విఫలం అవుతున్నాయి. ఈ రుణాలు తిరిగి రుణదాతల ఖజానాలకు చేరే విధంగా పరిష్కారం ఉండటం కానీ, లేక సాధారణంగా యధాతథస్థితికి వచ్చే మారకద్రవ్యం రేట్లు సుదీర్ఘకాలం తీవ్ర అంతరాలతో ఉండటం వంటివి ఈ వైఫల్యానికి కారణాలు. (దీని ద్వారా దేశంలోని సంపన్నులు తమ లాభాలు తాము స్వంతం చేసుకుంటుండగానే దేశం రుణగ్రస్తంగా మారిపోతుంటుంది. ప్రస్తుతం భారతదేశం పరిస్థితిలాగా)సంపన్న దేశాలు, వర్ధమాన దేశాల్లో బ్యాంకింగ్ సంస్కరణలు ఒకే విధంగా ఉండేలా చూడటం ద్వారా అభివృద్ధి నిరోధక రుణ విధానాలకు చెల్లు చీటి ఇవ్వవచ్చు. మారకద్రవ్యం రేట్లు నిరంతరం మారిపోతుండటం వలన మెజారిటీ దేశాలు తీవ్రమైన ఇక్కట్లు ఎదుర్కొంటున్నాయి. ఈ సమస్య ఉన్నంత స్పష్టంగా దీనికి ప్రతిపాదించిన పరిష్కారం లేదు. ఐఎంఎఫ్‌లలో ఉన్న వారితో సహా పలువురు నిపుణులు తాము ప్రతిపాదించిన మారకద్రవ్య విధానాల నుండే వైదొలగారు. వర్ధమాన దేశాలు ఈ ఇక్కట్లను తట్టుకోవటం నేర్చుకోవాలి. ఒక మార్గం మారకద్రవ్య ధరల మార్పు ద్వారా వచ్చే నష్టాలకు అంతర్జాతీయ ద్రవ్యమార్కెట్‌లల్లో భీమా చేసుకోవాలి. దురదృష్టవశాత్తూ నేడు వర్ధమాన దేశాలు స్వల్పకాల ఇక్కట్లకు మాత్రమే భీమా తీసుకుంటున్నాయి. అందువల్లే సంపన్న దేశాలు, అంతర్జాతీయ ఆర్థిక సంస్థలు సంక్షోభంలో ఉన్న వర్ధమాన దేశాలకు రుణాలు ఇచ్చి సంక్షోభభారాన్ని వడ్డీల రూపంలో మార్చుకుని ఈ తమ ఖజానాకు చేర్చుకుంటున్నాయి.

సంక్షోభనివారణ మార్గాల్లో మరోటి ఆయా దేశాల్లోనే ఆర్థికంగా బలహీనులయినవారిని ఇటువంటి సంక్షోభ భారాలు తట్టుకునేట్లు చేయటం. మెజారిటీ వర్ధమాన దేశాల్లో సేఫ్టీనెట్‌లు చాలా బలహీనంగా ఉన్నాయి. (ఒక విధానం ద్వారా వచ్చే నష్టాన్ని భర్తీ చేయటానికి మరోవిధానంద్వారా వనరులు ప్రజలకు అందుబాటులోకి తెచ్చేవిధానాన్ని సేఫ్టీనెట్ అని పిలుస్తారు. ఈ సేఫ్టీనెట్ ద్వారా పారిశ్రామిక ఉత్పత్తులకు డిమాండ్ స్థిరంగా ఉంచటం ఒక లక్ష్యం) మరికొన్ని దేశాల్లో నిరుద్యోగభీమా పథకాలు కూడా లేవు. ఈ సేఫ్టీనెట్‌లను గణనీయంగా మెరుగుపర్చుకోవాలంటే అంతర్జాతీయ సహకారం అనివార్యం.

కార్మికులు, చిన్న వ్యాపారుల ఆందోళనలను రుణదాతల ఆందోళనలతోపాటు చూడగలిగితే సంక్షోభ సమయంలో సక్రమంగా స్పందించినట్లే. భవిష్యత్ ద్రవ్య సంక్షోభాలను నివారించటం అనేది సామాజిక, రాజకీయ నేపథ్యంలో ఉంటుంది. సంక్షోభనివారణలో అవకతవకలు జరిగినప్పుడు ప్రజలు తిరుగుబాటు చేయటం ద్వారా వచ్చే నష్టంతోపాటు, రాజకీయ, సామాజిక అసంతృప్తి బలీయంగా ఉన్న దేశాలకు విదేశీ పెట్టుబడులు కూడా అంతగా రావు. ఇటువంటి అసంతృప్తిని నియంతృత్వ ప్రభుత్వాలు తప్ప మరే ప్రభుత్వమూ నియంత్రించలేదు. ప్రత్యేకించి ఈ సంక్షోభం విదేశీ శక్తుల పెత్తనం కింద వచ్చినదయితే ఇక చెప్పే పనే లేదు. ఈ పరిస్థితుల్లో ఆర్థికవ్యవస్థలో ప్రాథమిక సూత్రాలను అమలు చేయటం తక్షణావసరం. పెట్టుబడిదారుల మనస్తత్వం, విశ్వాసం కలిగించటంలో అనుమానాలు వంటివాటిని వదిలి ఐఎంఎఫ్ ఆయా దేశాలు ముందు ఆర్థికంగా గాడినెక్కించే ప్రయత్నాలు చేయాలి. ఆర్థిక స్తబ్దతలో కొట్టుమిట్టాడుతున్న దేశాల ఆర్థికవ్యవస్థల్లో గిరాకీ కల్పించేందుకు నిధులు అందించాలి. అమెరికా ఆర్థికంగా తిరోముఖం పట్టినప్పుడు గిరాకీని పెంచుకునే ఆర్థిక విధానాలు, ద్రవ్య విధానాలు డిమాండ్ చేస్తూ మిగిలిన దేశాలు సంక్షోభంలో ఉన్నప్పుడు ఇందుకు పూర్తిగా విరుద్ధమైన విధానాలు ప్రతిపాదిస్తుందని అందరూ ప్రశ్నిస్తుంటారు.

అమెరికా 2001లో స్తబ్దతను ఎదుర్కొంటున్నప్పుడు ఆర్థికంగా రాయితీల ప్యాకేజిని అమలు పర్చాలనే చర్చ రాలేదు. ప్రభుత్వానికి మాత్రం ఆ అవగాహన ఉన్నది. ఇదే అవగాహనను రష్యా, తూర్పు ఆసియా దేశాల విషయంలో కూడా అమలు జరిపాల్సి ఉన్నది.

ఆర్థికవ్యవస్థలో ప్రాథమిక సూత్రాలను అమలు చేయటం తక్షణావసరం. పెట్టుబడిదారుల మనస్తత్వం, విశ్వాసం కలిగించటంలో అనుమానాలు వంటివాటిని వదిలి ఐఎంఎఫ్ ఆయా దేశాలు ముందు ఆర్థికంగా గాడినెక్కించే ప్రయత్నాలు చేయాలి. ఆర్థిక స్తబ్దతలో కొట్టుమిట్టాడుతున్న దేశాల ఆర్థికవ్యవస్థల్లో గిరాకీ కల్పించేందుకు నిధులు అందించాలి.

ప్రపంచీకరణ - వైరుధ్యాలు

మన చారిత్రక పరిణామ క్రమమంతా వైరుధ్యాల విశ్వజనీనతతో కూడుకొని వున్నది. దీనిలో భాగంగానే మానవ జీవితాన్ని అంతటిని సరుకుగా మార్చివేసే, అలాగే ప్రకృతిని కూడా సరుకుగా మార్చివేసే దానిలో భాగంగా మారకపు విలువకు వినియోగ విలువ అనేది విశ్వజనీనంగా, సర్వసంపూర్ణంగా లోబడిపోతోంది. అభివృద్ధి చెందిన పెట్టుబడిదారి దేశాల సామాజిక జీవితంలో మార్కెట్ ఆధారిత స్థితి తాలూకు పరస్పర విరుద్ధ తప్పనిసరి అవసరాలు ప్రగాఢంగా చొచ్చుకుపోయాయి. అవి అన్నీ మానవ ఆచరణలలోకి, సామాజిక సంబంధాలలోకి చొచ్చుకుపోయాయి. అదే సమయంలో, ఈ తప్పనిసరి అవసరాలు భౌగోళికంగా కూడా అంటే ప్రపంచ వ్యాప్తంగా విస్తరించాయి. పెట్టుబడిని ప్రోది చేసుకోవడం తాలూకు వత్తిడి ప్రతి భౌతిక ఆటంకాన్ని అదేవిధంగా ప్రాకృతిక, భౌతిక, మానవ సంబంధిత ఆటంకాలను బ్రద్దలు చేయ ప్రయత్నిస్తోంది. (మార్క్స్ చెప్పినట్లుగానే) పెట్టుబడి దారి స్వీయ విస్తరణకు ఆటంకాలుగా నిలిచే భౌతిక, సామాజిక పరిమితులు అయిన మానవ శ్రమ, ప్రాకృతిక వాతావరణం చిన్నాభిన్నం చేయబడుతున్నాయి. ఈ అర్థంలోనే – మార్కెట్ ఆధారిత స్థితి విశ్వజనీనత తాలూకు అర్థంలో – మనం 'ప్రపంచీకరణ'ను అర్థం చేసుకోవాలి.

దీనిని చెప్పడం అంటే ప్రపంచీకరణ అనేది, లేదా అది మరేదైనా, అభివృద్ధి చెందిన పెట్టుబడిదారి శక్తులు, ప్రధానంగా వాటిలో ఒకటి, తమ అభిమతాన్ని ప్రపంచంపై రుద్దేందుకై చేపట్టిన చేతనాపూర్వక నిర్దిష్ట విధానాల తాలూకు వరుసలో ఒకటని నిరాకరించడం కాదు. కాని ఈ నూతన సామ్రాజ్యవాదం దాని పాత రూపంలో లేదు. అది భిన్నమైనది. ఎందుచేతనంటే, అది పూర్తిగా భిన్నమైన నేపధ్యంలో పని చేస్తోంది. ఈ నేపథ్యాన్ని అన్నింటికంటే ఎక్కువగా నిర్వచించేది పెట్టుబడిదారి విశ్వజనీకరణ, దాని తాలూకు తప్పనిసరి వైరుధ్యాలు. ఇవి పెట్టుబడికి ఒక ప్రక్కన కొత్త సామర్థ్యాలను ఇస్తూనే, మరో ప్రక్కన కొత్త బలహీనతలను, లొసుగులను కూడా ప్రవేశపెడుతున్నాయి.

ఈ తేడాను నిర్వచించే ఒక మార్గం వున్నది. అది, నూతన సామ్రాజ్యవాదం, ముఖ్యంగా దాని ప్రపంచీకరణ రూపంలో, కేవలం సాధారణ సైనిక దాడి లేదా ప్రత్యక్ష రాజకీయ ఆధిపత్యం రూపంలో మాత్రమే లేదని చెప్పడం, కాగా అది ఆర్థిక పద్ధతుల ద్వారా సాగే నూతన ఆధిపత్యంగా కూడా వున్నది. ఈ విషయంలో మనం, ప్రపంచీకరణకు, పెట్టుబడిదారి సమాజంలో వర్గ ఆధిపత్యానికి మధ్య సారూప్యతను చూడవచ్చు. పెట్టుబడిదారి సమాజపు ముందరి సమాజాలలో ఆధిపత్యం అనేది ప్రత్యక్ష 'ఆర్థికేతర' వత్తిడిపై ఆధారపడి వున్నది. కాగా, పెట్టుబడి శ్రమపై 'ఆర్థిక' పద్ధతులలో ఆధిపత్యం వహిస్తుంది మార్కెట్ ఆధారిత స్థితి వలన ఏర్పడే తప్పనిసరి ఆర్థిక అవసరాల ద్వారా ఇది తన ఆధిపత్యాన్ని సాధిస్తుంది. శ్రమ చేసే సాధనాలను తమ అందుబాటులోకి తెచ్చుకునేందుకే, శ్రామికులు ముందుగానే తమ అదనపు విలువను వదులుకోవాల్సి వుంటుంది. (వాస్తవానికి వారికి తప్పనిసరి అవసరమైన శ్రమను కూడా – వేతనంతో దానిని మార్పిడి చేసుకుంటూ).

ఇది యితర విషయాలతోపాటుగా, పెట్టుబడిదారి వ్యవస్థలో 'ఆర్థిక', 'రాజకీయాల' మధ్య నిర్దిష్ట వేరు చేసే క్రమాన్ని గురించి మాట్లాడడం తాలూకు అర్థం. ఈ వేరుపరచడం, ప్రైవేటు దోపిడీని ప్రభుత్వ బాధ్యత నుంచి ప్రక్కకు తప్పించడం అనేవి రెండూ పెట్టుబడికి ఎటువంటి ప్రత్యక్ష అదనపు – ఆర్థిక శక్తిని వుపయోగించ కుండానే పెత్తనాన్ని సంపాదించే ప్రత్యేక శక్తిని ఇస్తాయి. పెట్టుబడిదారీ వ్యవస్థ తాలూకు తప్పనిసరి ఆర్థిక అవసరాలను, ఇప్పటికీ రాజ్యం బలప్రయోగం ద్వారా కొనసాగించుకోవలసి వుంటుందని వేరే చెప్పనవసరంలేదు. అయితే, పెట్టుబడిదారులకు స్వయంగా ప్రత్యక్ష రాజకీయ పాలన లేదా రాజకీయ హక్కులపై గుత్తాధిపత్యం అవసరం లేదు. కార్మికులు తమ మనుగడకై మార్కెట్‌పై మినహా మరే యితర పద్ధతులపైనా ఆధారపడలేని, తమ స్వంత శ్రమపై కూడా ఆధారపడలేని స్థితిలో, రాజకీయ హక్కులు విశ్వజనీనం అయిన చోటకూడా, పెట్టుబడిదారీ వర్గాలు వారిపై పెత్తనాన్ని చెలాయించగలుగుతున్నాయి.

పెట్టుబడిదారీ సామ్రాజ్యవాదం గురించి కూడా దరిదాపు ఇదే చెప్పవచ్చును. 'ఆర్థిక', 'రాజకీయ' అంశాలను వేరుచేయడం, ఆర్థిక శక్తిని రాజకీయ బలప్రయోగం దూరంగా వుంచడం, ప్రైవేటు దోపిడీని ప్రభుత్వ బాధ్యత పరిధి నుంచి తప్పించడం అనేవి అన్నీ పెట్టుబడికి ప్రత్యక్షంగా బలప్రయోగాన్ని వుపయోగించకుండానే ఆధిపత్యాన్ని సాగించుకోగల ప్రత్యేక సామర్థ్యాన్ని ఇస్తుంది. అలాగే ఇవన్నీ పెట్టుబడి భౌగోళిక పరిధిని విస్తరించుకోగల అవకాశాన్ని కల్పిస్తాయి. మార్కెట్ తాలూకు తప్పనిసరి అవసరాలు అనేవి, ప్రత్యక్ష రాజకీయ, సైనిక పాలనలకంటే విస్తృతమైన ప్రభావం కలవి. ఎంతో కొంత స్థాయిలో సార్వభౌమాధికార రాజ్యాలుగా అభివృద్ధి చెందేందుకు – తమకు లోబడి వున్న ప్రజలను అనుమతిస్తూనే తరచుగా, వాస్తవానికి ఆ రకంగా వుండేలా వత్తిడి తెస్తూనే ప్రధాన పెట్టుబడిదారీ దేశాలు, ఆ ప్రజలపై మార్కెట్టు తాలూకు తప్పనిసరి అవసరాల ద్వారా, తమ సామ్రాజ్యవాద ఆధిపత్యాన్ని కొనసాగించగలవు. వాస్తవానికి, జాతీయరాజ్యం అనేది విశ్వజనీన రాజకీయ రూపంగా, కేవలం పెట్టుబడిదారీ వ్యవస్థ క్రిందనే రూపుదిద్దుకుంది. తప్పనిసరి మార్కెట్ అవసరాలను వాటిపై రుద్దడం ద్వారా ప్రత్యక్ష – ఆర్థికేతర శక్తి తాలూకూ ఒత్తిడులు లేకుండానే పెట్టుబడిదారీ సామ్రాజ్యవాదం ఆ రాజ్యాలపై ఆధిపత్యాన్ని విస్తరించుకోగల ప్రత్యేక సామర్థ్యాన్ని కలిగి ఉంది. ప్రపంచీకరణ (ఉదాహరణకు 'వ్యవస్థాగత సర్దుబాట్లు' వంటి వాటి సహాయంతో) పెట్టుబడిదారీ రూపమైన సామ్రాజ్యవాద పాలనను విశ్వజనీనం చేయడానికి గుర్తు.

అయితే, ఇక్కడ మనం వైరుధ్యాలకు వస్తున్నాం. దీర్ఘకాలంగా సాగుతోన్న వర్గవైరుధ్యాలు, శతృత్వాలు, ఘర్షణలు, పోరాటాలలో, పెట్టుబడి, శ్రమల మధ్య గల సంబంధం తాలూకు మధ్యవర్తిత్వాలు ఏ విధంగా చారిత్రకంగా నిర్దిష్ట అంశమైన వైరుధ్యాన్ని ప్రవేశపెడతాయో మనం చూశాం. ఇది సాధారణ రీతిలో పెట్టుబడిదారీ సామ్రాజ్యవాదం, నిర్దిష్టంగా ప్రపంచీకరణల విషయంలో కూడా నిజం. ఈ రూపంలోని మాధ్యమం ద్వారాపనిచేస్తోన్న సామ్రాజ్యవాద ఆధిపత్యం, దాంతోపాటుగా మార్కెట్ ఆధారిత

దీర్ఘకాలంగా సాగుతోన్న వర్గవైరుధ్యాలు, శతృత్వాలు, ఘర్షణలు, పోరాటాలలో, పెట్టుబడి, శ్రమల మధ్య గల సంబంధం తాలూకు మధ్యవర్తిత్వాలు ఏ విధంగా చారిత్రకంగా నిర్దిష్ట అంశమైన వైరుధ్యాన్ని ప్రవేశపెడతాయో మనం చూశాం. ఇది సాధారణ రీతిలో పెట్టుబడిదారీ సామ్రాజ్యవాదం, నిర్దిష్టంగా ప్రపంచీకరణల విషయంలో కూడా నిజం. ఈ రూపంలోని మాధ్యమం ద్వారా పనిచేస్తోన్న సామ్రాజ్యవాద ఆధిపత్యం, దాంతోపాటుగా మార్కెట్ ఆధారిత స్థితి తాలూకు అన్ని వైరుధ్యాలను మోసుకు వస్తుంది.

స్థితి తాలూకు అన్ని వైరుధ్యాలను మోసుకు వస్తుంది. ఇది దోపిడీ చేయబడే వారికే కాక, దోపిడీ చేసేవారికి కూడా వర్తిస్తుంది. వారి మధ్య సంబంధాలలోనికి అది పెట్టుబడిదారి వ్యవస్థ తాలూకు అందరికీ తెలిసిన అస్థిరత్వాలు అన్నింటినీ, పెట్టుబడిని ప్రోది చేసుకునే నిరంతర ప్రక్రియను స్వయంగా దెబ్బతీసుకోవడాన్ని, ఇక పెట్టుబడిదారీ పోటీతో పాటుగా వచ్చే అధిక ఉత్పత్తి తాలూకు గగ్గోలును మొదలైన వాటినన్నింటిని ప్రవేశపెడుతుంది. ఇవన్నీ నేడు అంతర్జాతీయ స్థాయిలోకి పైకెత్తబడడం వలన, అనంతంగా విస్తరించాయి, తీవ్రతరం అయ్యాయి.

ఇప్పటికే ప్రపంచీకరణ తాలూకు సాధారణ లక్షణంగా వున్న ధనికులు, పేదల మధ్య వ్యత్యాసం పెరిగిపోవడం – అన్నీ పడవలను అలలపై పైకెత్తగల శక్తి పెట్టుబడిదారీ విధానానికి నేడు మరింతగా తగ్గిపోవడం ఇదేమి కేవలం ధనికులు, పేదలను దోచుకొనే తాలూకు స్వల్ప విషయం కాదు. తమ ఆధిపత్యం క్రింద వున్న ఆర్థిక వ్యవస్థలను తప్పనిసరి మార్కెట్ అవసరాలకు తలవొగ్గేలా చేయడం ద్వారా నేడు ఇదంతా జరుగుతోంది. కాగా ఆధిపత్యం గల పాలకవర్గాలు ఈ శక్తులను తమకు అనుకూలంగా వినియోగించుకుంటున్నాయి. ప్రత్యక్ష, బలప్రయోగ పద్ధతుల ద్వారా అదనపు విలువను దోచుకోకుండానే ఈ రకమైన దోపిడీని సాధించవచ్చును. తనకు అణిగిమణిగి వున్న ఆర్థిక వ్యవస్థను మార్కెట్‌పై ఆధారపడేలా చేయడం, దాని 'సూత్రాలపై' ఆధారపడేలా చేయడం మాత్రమే దీనికి కావలసినది. ఇదంతా, పెట్టుబడిదారి అభివృద్ధి తొలిదశలో ప్రత్యక్ష వుత్పత్తిదారులు, మార్కెట్ తాలూకు తప్పనిసరి అవసరాల ద్వారా దోపిడీ చేయబడుతూ, పూర్తిగా కేవలం 'ఆర్థిక' పద్ధతులపై ఆధారపడిన దోపిడీకి గురవ్వడం వంటిదే.

కొన్ని సందర్భాలలో, ఈ రకమైన సామ్రాజ్యవాద దోపిడీ తనకు లోబడివున్న ఆర్థిక వ్యవస్థలను పేదరికం అంచులకు నెట్టివేసే ప్రభావాన్ని కలిగివుంటుంది. – ఉదాహరణకు, వ్యవసాయాన్ని స్వయం సమృద్ధితో కూడిన జీవనోపాధిగా కలిగివున్న అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థలకు ఎగుమతుల మార్కెట్‌కై వాణిజ్య పంటలను పండించేలా పెట్టుబడితాలూకు ప్రాతినిధ్య సంస్థలు వత్తిడితేవడం, లేదా ఏదో ఒక వనరుల వెలికితీతలో ఆ దేశాలు ప్రత్యేకంగా కేంద్రీకరించేలా వత్తిడితేవడం వంటిది. తమ సరుకులకు ప్రపంచ మార్కెట్‌లో స్థానం తగ్గిపోయిన కొద్దీ అలాగే ధనిక పెట్టుబడిదారి ఆర్థిక వ్యవస్థలో తమ స్వంత వ్యవసాయదారులకు సబ్సిడీలు, ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో పూర్తిగా అంచులకు నెట్టివేయబడతాయి. ఇక తమ తమ దేశాలలో మనుగడకు అవసరమైన వాటిని అన్నింటిని కోల్పోతాయి. కాగా ప్రపంచ ఆర్థిక వ్యవస్థలోకి ఎక్కడైతే అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థలు కాస్తోకూస్తో విజయవంతంగా ప్రవేశించగలిగాయో, అక్కడ కూడా ఈ సాపేక్ష విజయం తాలూకు షరతు యధావిధిగా దోపిడీ మాత్రమే – స్వదేశీ, విదేశీ పెట్టుబడి రెండింటి చేతిలోను – 'పోటీ పాటవం' తాలూకు ప్రయోజనాల దృష్ట్యా తక్కువ వ్యయం అయ్యే వుత్పత్తి. సులువుగా చెప్పాలంటే, అసమాన అభివృద్ధి వలన పెట్టుబడి లాభపడుతుంది. జాతీయ ఆర్థిక వ్యవస్థలలో సామాజిక పరిస్థితులలో భిన్నత్వం వలన కూడా అది లాభపడుతుంది. తద్వారా తక్కువలో ఖరీదైన శ్రామికులు వున్న పాలనలను రక్షించుకోగలుగుతుంది. ఫలితంగా సాపేక్షంగా పేదరికం పునరుత్పత్తి అవుతూనే వుంటుంది.

అయితే, పెట్టుబడిదారి మార్కెట్ మధ్యవర్తిత్వం వహించే ప్రతీ ప్రక్రియ లాగానే, ఇది కూడా ప్రగాఢంగా వైరుధ్య భరితమైన ప్రక్రియ. ఇది మార్క్స్ వర్ణించిన పెట్టుబడిదారి వర్గ సంబంధాల తాలూకు దానికి తర్కంలో పోలిక కలదే. దీనిలో వుత్పత్తిదారులపై జరిగే పెట్టుబడి తాలూకు దోపిడీ, వినియోగం తాలూకు దాని స్వీయ అవసరాన్ని దెబ్బతీస్తుంది. పెట్టుబడిదారీ వ్యవస్థ తన స్వీయ మానవ, భౌతిక పునాదులను తనంతట తానే దెబ్బతీసుకునే ధోరణిని కొంతమేరకు అభివృద్ధి చెందిన పెట్టుబడిదారి సమాజాలలో పరిష్కరించుకున్నట్లుగా, ప్రపంచ స్థాయిలో ఈ సరిదిద్దుడు చర్యలను వినియోగించడం మరింత కష్టతరం అన్నది ఇక్కడ వున్న తేడా. కాబట్టి మార్కెట్, సామాజిక విధానాల తాలూకు వైరుధ్యాలను, స్థిరీకరించేందుకు వుద్దేశించిన ఆర్థిక విధానాలు అంటే సమతుల్యతను తెచ్చే చర్యలు అనివార్యంగా విఫలం అవుతాయి.

అదే సమయంలో పెట్టుబడిదారి 'అభివృద్ధిని' సృష్టించడంలో అణిచివేయబడిన ఆర్థిక వ్యవస్థలు విజయవంతం అయిన కొద్దీ, అవి కేవలం అధిక ఉత్పత్తి తాలూకు వైరుధ్యాలను ప్రగాఢం మాత్రమే చేస్తాయి. అసమాన అభివృద్ధి తాలూకు వైరుధ్యభరిత పరిస్థితులలో కాస్తంత అయినా ఊహించదగినది అయినా ఇటువంటి పరిణామం పర్యావరణ వినాశనాన్ని కొనితేగలరు. మన భూగోళం సూత్రరీత్యా భౌతిక సౌఖ్యాలను, మించి సౌభాగ్యాన్నీ సరిసమానంగా పంచలేకపోవడం వలన పెట్టుబడిదారీ వ్యవస్థ ఈ పరాకాష్టకు చేరిన వైరుధ్యాన్ని చూపించటం లేదు. దీనికి కారణం ఈ వ్యవస్థ తాలూకు తర్కానికి, వినియోగ విలువల పంపిణీతో ఎటువంటి సంబంధం లేకపోవటమే. అంతేకాకుండా పెట్టుబడిని ప్రోది చేయడం తాలూకు తప్పనిసరి అవసరాలకు సంబంధించిన వృధా అయిన అపరిమిత, వినాశకరమైనవన్నీ కూడా దీనికి కారణం.

మార్కెట్ ఆధారిత స్థితి తాలూకు ప్రపంచీకరణలో ఒక నిర్దిష్ట వైరుధ్యం వున్నది. ఇది, స్థానిక వర్గ వైరుధ్యాలలోగా వెల్లడికాదు. పెట్టుబడిదారి వ్యవస్థ తాలూకు తప్పనిసరి ఆర్థిక అవసరాలు పెట్టుబడి అనే దానిని ప్రత్యక్ష రాజకీయ మరియు సైనిక ఆధిపత్యం పరిధులను దాటి వెళ్ళగలిగేలా అనుమతిస్తాయి. అయితే అదే సమయంలో, పెట్టుబడి అనేది ఏనాటికి తప్పనిసరి మార్కెట్ అవసరాల అమలుదలను తొలగించుకోలేదు. అలాగే ఈ అవసరాలు తమ మూలంగా కలిగి వున్న ఆస్తి సంబంధాల వ్యవస్థను కూడా అది చట్టబద్ధ, రాజకీయ పద్ధతుల ద్వారా ప్రక్కన పెట్టలేదు. పెట్టుబడిదారీ వ్యవస్థకు, మరే యితర వ్యవస్థ కంటే కూడా మరింత ఎక్కువగా స్థిరమైన, వూహించవీలైన రాజకీయ, చట్టబద్ధ వ్యవస్థ అవసరం. మొత్తం ప్రపంచస్థాయిలో ఆచరణాత్మకంగా ఎటువంటి వ్యవస్థను ఏర్పరచటం అసాధ్యం. అందుచేతనే, పెట్టుబడి వ్యవస్థకు యింతవరకు జాతీయ రాజ్యం కంటే మెరుగైన ఏ సాధనమూ దొరకలేదు. కనుచూపు మేరలో ఎటువంటి ఒక వ్యవస్థను కనుగొనే ఆశకూడా లేదు. బలప్రదర్శనకై ప్రపంచం ఇంతకుముందు ఎప్పుడూ కనివినీ ఎరుగని స్థాయిలోకి అమెరికా సైనిక పాటవం చేరుకోగలిగింది. అయితే అది కూడా, పెట్టుబడిని ప్రోదిచేయడం తాలూకు దైనందిన నియంత్రణను, స్థిరత్వాన్ని యిచ్చేందుకు ఎట్టి పరిస్థితులలోను అనుకూలమైనదికాదు. అందుచేతనే జాతీయ రాజ్యపు శక్తి సన్నగిల్లడం తాలూకు లక్షణంతో కూడినదిగా చెప్పబడుతున్నయుగంలో 'ప్రపంచ' పెట్టుబడి, దాని తాలూకు బహుళజాతి సంస్థలు జాతీయ రాజ్యానికి గ్రహణం పట్టిస్తోన్న యుగంలో, ఈ జాతీయ రాజ్యం అనేది ఇంతకుమునుపు ఎప్పటికంటే ప్రపంచపు విశ్వజనీన రాజకీయ రూపంగాను, ప్రపంచపెట్టుబడి తాలూకు అనివార్య మాధ్యమంగాను వుంటోంది.

దీని ఫలితం, మరో మారు, ఒక వైరుధ్యం, ఆర్థిక ఆధిపత్యాన్ని, రాజకీయ పాలన నుంచి వేరుచేసే ప్రక్రియ ద్వారా, గత చరిత్రలో ఏ సామ్రాజ్యవాద శక్తి సాధించలేని సామర్థ్యాన్ని పెట్టుబడి విస్తరించుకోగలగడమే, దాని తాలూకు మౌలిక బలహీనతకు మూలం. ఒక ప్రక్కన తన స్వదేశంలో కూడా ప్రపంచ పెట్టుబడి రాజ్యం పైన ఆధారపడడమే కాక (ప్రధానంగా అమెరికాలో) అది తన తప్పని అవసరాలకై ప్రపంచంలో ఇతర చోట్ల స్థానిక రాజ్యాలపై కూడా

మార్కెట్ ఆధారిత స్థితి తాలూకు ప్రపంచీకరణలో ఒక నిర్దిష్ట వైరుధ్యం వున్నది. ఇది, స్థానిక వర్గ వైరుధ్యాలలోగా వెల్లడికాదు. పెట్టుబడిదారి వ్యవస్థ తాలూకు తప్పనిసరి ఆర్థిక అవసరాలు పెట్టుబడి అనే దానిని ప్రత్యక్ష రాజకీయ మరియు సైనిక ఆధిపత్యం పరిధులను దాటి వెళ్ళగలిగేలా అనుమతిస్తాయి. అయితే అదే సమయంలో, పెట్టుబడి అనేది ఏనాటికి తప్పనిసరి మార్కెట్ అవసరాల అమలుదలను తొలగించుకోలేదు.

ఆధారపడుతోంది. అది జాతీయ రాజ్యాన్ని విశ్వజనీన రాజకీయ రూపంగా ప్రోత్సహిస్తోంది. మంచి, ప్రపంచ పెట్టుబడి, స్వదేశీ పెట్టుబడుల ప్రయోజనాలను నెరవేర్చేందుకు అన్ని రాజ్యాలను పునర్నిర్మించచూస్తోంది. మరో ప్రక్కన, అలా చేయడం ద్వారా అది క్రొత్త ప్రతిఘటనల తాలూకు రంగాలను తయారు చేస్తోంది. దోపిడీ సంబంధాలు సాపేక్షంగా స్థానికంగా వున్నంతవరకు బలప్రదర్శన తాలూకు రాజకీయ ఆర్థిక పెత్తనానికి దరిదాపుగా సరితూగగలవు. అయితే పెట్టుబడి తాలూకు ఆర్థిక విస్తరణ, రానురాను దాని తాలూకు ఆర్థికేతర పట్టును దాటిపోతున్నాయి. వాటి మధ్య అగాధం పెరుగుతోంది. అంటే, అన్నింటితోపాటుగా ఇది కూడా ప్రతిఘటనా పోరాటాలను సూచిస్తోంది. ఈ అర్థంలో, 'ఆర్థిక', 'రాజకీయ' రంగాలను వేరుచేయడం అనేది పెట్టుబడి తాలూకు అత్యంత పెద్ద బలం మాత్రమే కాదు, అది పెరుగుతున్న బలహీనతగా కూడా నిరూపణ అవ్వవచ్చు.

ప్రపంచ పెట్టుబడిదారి వ్యవస్థలో ఇది నేడు అత్యంత ప్రగాఢమైన ఒక వైరుధ్యం. జాతీయ రాజ్యం అనేవి మునుపు ఎప్పటికంటే కూడా పెట్టుబడి అధికారం తాలూకు కేంద్రీకరణ బిందువుగా వున్నది. పెట్టుబడి ప్రయాణానికి ఇది తప్పనిసరి మాధ్యమం అంటే, అది కేవలం ప్రపంచ ఆర్థిక వ్యవస్థపై పెట్టుబడి ఆధిపత్యాన్ని సాగించేందుకు మాత్రమే అవసరం కాదు. జాతీయ రాజ్యాలు ప్రపంచ ఆర్థిక వ్యవస్థను అమలు జరుపుతాయి. దానిలో జోక్యం చేసుకోవడంలో అవి సమర్థవంతమైన మార్గాలుగా వుంటాయి. అంటే రాజ్యం అనేది ప్రపంచ పెట్టుబడి తాలూకు అత్యంత బలహీనమైన కేంద్రం. ఆధిపత్యం వహిస్తోన్న ఆర్థిక వ్యవస్థలలో రాజ్యం అనేది ప్రతిపక్షం దాడికి లక్ష్యంగా వున్నది. ఇక ఇతర చోట్ల అది ప్రతిఘటన తాలూకు సాధనంగా వున్నది. అంటే, గతంలో ఎప్పటికంటే కూడా రాజ్యంలో నిక్షిప్తమైవున్న నిర్దిష్ట వర్గశక్తులపై పరిస్థితి చాలా ఆధారపడి వున్నది. అలాగే మునుపు ఎప్పటికంటే కూడా నేడు వర్గపోరాటం తాలూకు పరిధి విస్తరిస్తోంది. అవసరం పెరుగుతోంది.

పెట్టుబడిదారీ వ్యవస్థ తాలూకు వైరుధ్యాలనుంచి తీసుకోగలిగిన పాఠం. అవి ఆ వ్యవస్థకు మునుపెన్నడూ లేని బలాన్ని, క్రియాశీలతను యిచ్చాయి. అయితే అదే సమయంలో అది ఆ వ్యవస్థ తాలూకు బలహీనతలకు మూలం. కాబట్టి పెట్టుబడి వ్యవస్థ బలాలే, అదే సమయంలో దాని బలహీనతలు. ఇవి ప్రతిపక్షపు వర్గ పోరాటానికి స్థానాన్ని సృష్టిస్తున్నాయి.

ప్రచార మాధ్యమాల ఆవల కార్పొరేట్, వర్గశక్తి

1. పైరవీ : ఈ మధ్య సంవత్సరాల కాలంలో శాసనాలు చేసే సంస్థల అధికారం తగ్గిపోయింది. కాగా పైరవీలు తదితర పైకి కనపడని పద్ధతుల ద్వారా విధానాలను ప్రభావితం చేసే పద్ధతులు విపరీతంగా పెరిగిపోయాయి. అమెరికాలో మామూలు సాంప్రదాయ రూపంలో వున్నా డబ్బు/ఎలక్ట్రానిక్ డబ్బు మధ్య తేడా నుంచి మొదులుకొని "ప్రశ్నలు అడిగినందుకు డబ్బు" అనేవరకు ఇది చేరుకుంది, ఇక బ్రిటన్‌లో ఇతర పైరవీల దుమారాలను కూడా పేర్కొనవచ్చును. పైరవీలను నియంత్రించడం విషయంలో అమెరికాలో కొంతమేరకు పారదర్శకత వున్నప్పటికీ, అసలు ఈ పైరవీలు అనేవే పైకి కనపడని వ్యాపారం. ఇది రాజకీయ ప్రభావాన్ని డబ్బుతో కొంటుంది. సాధారణంగా ప్రజాభిప్రాయాన్ని ప్రభావితం చేసేందుకు ప్రయత్నిస్తుంది. దాని దైనందిన కార్యకలాపాలలో, అది బహిరంగ చర్చకు అతీతంగా వుంటుంది. ఇది ప్రజాస్వామ్యంపై సంఘటిత కుట్ర. అంటే, చట్టసభలను, వాటి నిర్ణయాలను, ప్రజాస్వామ్య యుతంగా లేదా చర్చలద్వారా కాక ప్రైవేటు ప్రయోజనాలు ప్రభావితం చేసేందుకు ప్రయత్నించడం అనే అర్థంలో. ఇక్కడ ప్రచార మాధ్యమాల పాత్ర అనేది ఒక్క మినహాయింపులో నామ మాత్రమైనది. అంటే ఈ పైరవీల తాలూకు దుశ్చర్యలు ప్రచార మాధ్యమాలలో బహిరంగపరచబడినప్పుడు కానీ ఇది తగినంత మేరకు జరగడం లేదు. అయితే, కార్పొరేట్ ప్రయోజనాల తాలూకు ఏదో ఒక భాగాన్ని ప్రచార మాధ్యమాలు కొన్నిసార్లు దెబ్బ తీసే పాత్రను వహిస్తుంటాయి. అటువంటి సందర్భాలలో మినహా, అటు అమెరికాలోను, ఇటు బ్రిటన్‌లోనూ కూడా నిర్ణయాలను తీసుకోవడం చాలా మేరకు తీక్షణమైన ప్రచార మాధ్యమాలకు తెలియకుండానే జరుగుతుంది. అంతేకాకుండా, అది అతికొద్ది విలువైన ప్రజల భాగస్వామ్యంతో జరుగుతుంది. గత రెండు దశాబ్దాల కాలంలో పునఃపంపిణీ చేసే పన్నులు, సామాజిక వెచ్చింపుపై కోతలు, ప్రభుత్వ ఆస్తులను ప్రైవేటీకరించడం ద్వారా పేదల నుంచి ధనికులు దోచుకున్న అత్యంత పెద్ద మొత్తాలు, వనరుల దృష్ట్యా ఇది తక్కువ ప్రాధాన్యత గలదేమికాదు. (ముఖ్యంగా అమెరికాలోను, బ్రిటన్‌లోను).

రెండు ఉదాహరణలు బహుశా చాలా విలువైనవి. చైనాలో ప్రపంచ పెట్టుబడికి ద్వారాలు తెరిచే కార్పొరేట్ ప్రయత్నానికి, అమెరికా కాంగ్రెస్ చైనా వ్యాపార బిల్లును ఆమోదించవలసి వున్నది. ఈ బిల్లుపై పైరవీ జరిపేందుకు కనీసం 113.1 మిలియన్ డాలర్లు వెచ్చించినట్లుగా పబ్లిక్ సిటిజెన్స్ గ్లోబల్ ట్రేడ్ వాచ్ సంస్థ తెలిపింది.

అయితే ఇదేమి ప్రధాన స్రవంతి వార్తల అజెండాలో భాగం కాలేదు. లేదా దీనిపై విస్తృత ప్రజా చర్చ జరగలేదు. ఈ ఉదాహరణలో ప్రచార మాధ్యమాలకు దూరంగా అధికారం వినియోగించబడింది. ఇక రెండవది మనం అమెరికాల స్వేచ్ఛా వ్యాపార ప్రాంతపు (ఎఫ్‌టిఎఎ) చర్చల గురించిన ఉదాహరణగా చూడవచ్చు. ఉత్తర, దక్షిణ అమెరికాల ప్రాంతాలలో బడా ధనాఢ్యవర్గాల తాలూకు అతిక్రమణలను అదుపులో వుంచేందుకు ఇప్పటికీ వున్న కనీస ప్రజాతంత్ర అదుపులను రద్దు చేసేందుకు చేస్తోన్న ప్రధాన దుస్సాహస ప్రయత్నం. దీనిని గురించి ప్రధాన స్రవంతి ప్రచార మాధ్యమాలలో నామమాత్రపు చర్చ మాత్రమే జరిగింది. ఇక ప్రజలు ఈ విషయంలో పూర్తిగా అంధకారంలో వుంచబడ్డారు.

దానికి వ్యతిరేకంగా 2001వ సంవత్సరం ఏప్రిల్ నెలలో క్యూబెక్‌లో జరిగిన నిరసనల తరువాత చాలా ఎక్కువ మంది ప్రజలు ఖచ్చితంగా దీనిని గురించి తెలుసుకొని వుంటారు. అయితే, నిజమైన అధికారం ఎక్కడ వున్నదీ అన్నదానికి తార్కాణం, దానిని గురించి చర్చలు జరుపుతున్న రాజ్యం, కార్పొరేట్ సంస్థలు, ప్రతినిధులు ఆ ఒప్పందం ప్రతిని రహస్యంగా వుంచడమే. ఇక వినియోగదారులు దీనిని గురించిన చర్చల విషయంలో పూర్తిగా సమాచారం లేకుండా వున్నారు. దీని అర్థం, వారు వ్యవస్థ తాలూకు మారు రూపాలని లేదా వారు సైద్ధాంతికంగా వ్యవస్థను విశ్వసిస్తున్నారని కాదు – కేవలం వారికి వాస్తవం తెలియదు.

ప్రపంచ 'పరిపాలన' వ్యవస్థ ఆవిర్భవించిన కొద్దీ ప్రపంచ ప్రజానీకం మరింతగా తమ మాటకు విలువలేనివారు, అధికారహీనులు అవుతున్నారు. తమ అభిప్రాయాలను ఏర్పరచుకునేందుకు కావలసిన కనీస సమాచారం వారికి తిరస్కరించబడుతోంది. పెట్టుబడిపై ప్రజాతంత్ర అదుపులని క్రమేణా నీరు కార్చి వేయడం ద్వారా ప్రపంచ 'పరిపాలన' తాలూకు ధోరణిని ప్రోత్సహిస్తున్నారు. దీనికి కారణం కార్పొరేట్ సంస్థలు రాజకీయ ప్రక్రియను మరింతగా కొనివేయ చూడడమే. ఆంగ్ల భాష మాట్లాడే ప్రపంచంలో "కార్పొరేట్ టేక్ ఓవర్" వంటి పేర్లు గల లెక్కలేనన్ని పుస్తకాలు వెలువడుతున్నాయి. దానితోపాటుగా ఈ కార్పొరేట్ సంస్థల ఆధిపత్యంతోపాటు సాగే 'అగౌరవకరమైన', 'కుంభకోణాలు' వెలుగు చూస్తున్నాయి. ప్రజాతంత్ర అదుపులు బలహీనపడడాన్ని ఈ పరిణామాలు సూచిస్తున్నాయి. ఇక ఈ పరిణామాలు వ్యవస్థలో నియంత్రణ లేక

పెట్టుబడిదారీ వ్యవస్థ తాలూకు వైరుధ్యాలనుంచి తీసుకోగలిగిన పాఠం. అవి ఆ వ్యవస్థకు మునుపెన్నడూ లేని బలాన్ని, క్రియాశీలతను యిచ్చాయి. అయితే అదే సమయంలో అది ఆ వ్యవస్థ తాలూకు బలహీనతలకు మూలం. కాబట్టి పెట్టుబడి వ్యవస్థ బలాలే, అదే సమయంలో దాని బలహీనతలు. ఇవి ప్రతిపక్షపు వర్గ పోరాటానికి స్థానాన్ని సృష్టిస్తున్నాయి.

సమతుల్యతను కొనసాగించగల సాధనాలుగా ప్రచార మాధ్యమాల పాత్ర తగ్గిపోవడాన్ని కూడా సూచిస్తున్నాయా;? దీనికి భిన్నంగా, తమ లాభాలను భారీగా పెంచుకునే కార్పొరేట్ సంస్థల లక్ష్యాలకు అనుగుణంగా ప్రచార మాధ్యమాల అజెండాను మరింతగా తయారు చేయబడుతున్నాయి.

2. బహిరంగంగా ప్రైవేటు చర్చలు

ప్రధాన స్రవంతి వార్తా పత్రికలలో వార్తలను చదివే ఎక్కువ మంది పాఠకులకు, ఆ వార్తలు నిజంగా వుద్దేశించినవి కాదనే అభిప్రాయం బలపడుతుంది. శక్తివంతుల మధ్య జరిగే ప్రైవేటు చర్చలు, రాజ్య యంత్రాంగం లేదా కార్పొరేట్ సంస్థల మధ్య జరిగే కుమ్ములాటలలో భాగంగా ప్రచార మాధ్యమాలలో వెలుగును చూడవచ్చు. ఉదా: మెట్రోపాలిటన్ పోలీసు దళం తాలూకు ప్రత్యేక విభాగం ఎంఐఎస్ గూఢచారి సంస్థల మధ్య జరిగిన కుమ్ములాట. ఈ కుమ్ములాట బ్రిటన్‌లో తీవ్రవాద వ్యతిరేక కార్యకలాపాలకు సంబంధించి జరిగింది. లేదా అలాగే బ్రిటీష్ విమానయాన సంస్థ వర్జిన్ అట్లాంటిక్ విమానయాన సంస్థల మధ్య జరిగిన 'అవమానకర ఎత్తుగడల' కుమ్ములాట. లేదా వేలాది యితర కుట్రలు, అధికార పోరాటాల వార్తలూ మాత్రమే. మనం గనుక జాగ్రత్తగా పరిశీలించగలిగితే వార్తల నడుమ దాగొనివున్న వాస్తవాలను గుర్తించవచ్చు. అయితే మనకు ఆ చర్చలో భాగస్వాములము అయ్యే మార్గాలు బహుతక్కువ.

3. శత్రుపూరిత వార్తాకథనాలను తట్టుకోవడం

అసలు ప్రశ్నల్లా 'నిర్వచనం తాలూకు ఏ ప్రయోజనమైనా వున్నదా?' అన్నది కాదు. అయితే, అది 'నిర్వచనం తాలూకు అననుకూలత ఏమి తేడాను చూపగలదు?' అన్నదీ. ప్రచార మాధ్యమాలు శత్రు వైఖరితో వ్యవహరిస్తే ఎప్పుడు అది సమస్య అవుతుంది? బ్రిటన్‌లో 'అగౌరవ' సమస్య అనేది మంత్రివర్యుల రాజకీయ కెరీర్‌ను కొంతమేరకు టోరీలకు అపఖ్యాతిని కలిగించగలదు. 'ధనస్వాముల' ఆధిపత్యం గురించిన చర్చ జరగగలదు. ఎందు చేతనంటే ప్రైవేటీకరించబడిన మౌలిక సదుపాయాల యాజమాన్య సమస్య వెలును చూసింది. అయితే ఇదంతా వ్యాపార ప్రపంచంలో తప్పనిసరిగా పెద్ద కలవరాన్ని ఏమీ కలిగించలేదు. అలాగే అది కనీసం కార్పొరేట్ సంస్థల బోర్డు రూమ్ చెల్లింపు రేట్ల తాలూకు మెరుగుదలను కూడా ఏమాత్రం గణనీయంగా మార్చలేకపోయింది. మించి (కాస్తంత ప్రజా కర్షక వుపన్యాసాలు మినహా), ఇది లేబర్ ప్రభుత్వం కార్పొరేట్ సంస్థల బోర్డు రూమ్ చెల్లింపుల పెరుగుదల లేదా కార్పొరేట్ సంస్థల అధికారానికి వ్యతిరేకంగా ఎటువంటి ప్రధానమైన చర్యను తీసుకునేలా చేయలేకపోయింది. కార్పొరేట్ సంస్థల, ప్రయోజనాలకు వ్యతిరేకంగా వచ్చే ప్రచార మాధ్య మాల వార్తలు తరచుగా పెద్ద ప్రభావం చూపడం లేదు.

4. ప్రజాభిప్రాయాన్ని, ప్రతిపక్షాన్ని, నిరసనను పట్టించుకోకుండా

ప్రజా వ్యతిరేక వార్తా కథనాల వెనుక మరొక రంగం కూడా వున్నది. అది ప్రజాభిప్రాయం, కార్యాచరణకు సంబంధించిన ప్రశ్న ఒక నిర్దిష్ట నిర్ణయానికి అనుకూలంగా లేదా మద్దతుగా వుండే విస్తృత ప్రజాభిప్రాయాన్ని, లేదా నిరసనను కార్పొరేట్ సంస్థలు, రాజ్య విధాన నిర్ణేతలు విస్మరించగలుగుతున్నారు. విస్తృత ప్రజారాసుల నిరసనను కూడా ప్రతిఘటించ వచ్చును. పోల్ టాక్స్‌కు వ్యతిరేకంగా బ్రిటన్‌లో జరిగిన నిరసనలను చాలాకాలం పాటు విస్మరించారు. చివరకు ఆ పన్ను కన్సర్వేటివ్ పార్టీని నిలువునా రెండుగా చీల్చే పరిస్థితి వచ్చిన తరువాతే దానిని తొలగించారు. వుత్తర ఐర్లాండ్‌లో తిరుగు బాటుదారుల వ్యతిరేక యుద్ధం పరిస్థితి కూడా ఇదే. ఈ యుద్ధం జరుగుతున్న కాలమంతటిలోనూ, ప్రతి ప్రజాభిప్రాయ సేకరణ బ్రిటీష్ సైన్యాన్ని ఉత్తర ఐర్లాండ్ నుంచి వెనక్కు పిలవాలని ఎక్కువ మంది ప్రజలు కోరుతున్నట్లుగా నిరూపించింది. అయితే ఈ విషయంలో ప్రధాన స్రవంతి రాజకీయ పక్షం ప్రజాభిప్రాయాన్ని అమలు జరిపేందుకు ఎప్పుడూ ప్రయత్నించలేదు. బ్రిటన్‌లోను, అమెరికాలోనూ, అత్యధిక శాతం ప్రజానీకం కార్పొరేట్ సంస్థలు సృష్టిస్తోన్న కాలుష్యాన్ని వ్యతిరేకిస్తున్నారు. అలాగే వారు విద్యుత్ రంగం మొదలుకొని, రవాణా, ఆరోగ్యం, విద్యా రంగాలకు ప్రభుత్వ నిధులను కోరుతున్నారు. అయితే ఈ రెండు దేశాలలోని ప్రభుత్వాలు మాత్రం మరింతగా తమ సామాజిక, ఆర్థిక విధానాలలో మార్కెట్ దిశగా సాగుతున్నాయి. ప్రపంచ వాణిజ్య సంస్థ చర్చలను "నిలిపివేయ వలసిందిగా" సియాటెల్‌లో జరిగిన నిరసన ప్రదర్శనను ఆ సంస్థ పనితీరును నిలువరించలేకపోయాయి. దాని మౌలిక మార్గం మారే సూచనలు ఏమాత్రం కనబడడంలేదు.

ముగింపు

మార్పును సాధించడం చాలా కష్టమని చెప్పడమే దీని ఉద్దేశం. దానికోసమై భాషలోను, కార్యాచరణలోను, పోరాటం జరగాలి. మాటని మార్చడం అంటేనే ప్రపంచాన్ని మార్చడం కాదు. పెట్టుబడిదారి వ్యవస్థ అనేది కేవలం సిద్ధాంతం ద్వారా తనను తాను పునరుజ్జీవింపచేసుకోదని చెప్పేందుకు ఈ వ్యాసం ప్రయత్నించింది. అయితే అన్ని వేళలలో సిద్ధాంతాలు దాగి వున్న లెక్కలేనన్ని సామాజిక ప్రక్రియల ద్వారా అది పునరుజ్జీవనానికి ప్రయత్నిస్తుంది. ఇదంతా అధికారం వనరులకోసమై జరిగే విస్తృత పోరాటంలో భాగం మాత్రమే.

కాగా వర్గపోరాటాన్ని ప్రతిబింబించడంలో ప్రచార మాధ్యమాల పాత్ర ఏమిటి? ప్రధాన స్రవంతి భావజాలాన్ని పెంచి పోషించడంలో ప్రచార మాధ్యమాలకు ఈ పాత్ర ప్రధానమైనది. అధికారాన్ని వినియోగించే, వనరులను పంపిణీ చేసే పలు రకాల యంత్రాంగాలు, పద్ధతులు సమాజంలో వున్నాయి. వీటిలో ప్రచార మాధ్యమాల పాత్ర కనీసమైనది. పైరవీలు చేయడమే సుస్పష్టమైన ఉదాహరణ. ఇటువంటి ప్రక్రియలలో సైద్ధాంతికత, సమాచార మార్పిడి సదావున్నాయనేది తెలిసినదే. అంగీకారం అనేది కేవలం సైద్ధాంతిక ప్రక్రియే కాదు. అది భౌతిక, శ్రేష్ఠమైన ప్రయోజనాలతో పరస్పర సంబంధం కలిగి వుంటుంది. సిద్ధాంతం అనేది ఈ ప్రయోజనాల తాలూకు గ్రహణ శక్తిని ప్రభావితం చేయగలిగినప్పటికీ 1945వ సంవత్సరపు – అనంతర బ్రిటన్‌లో ఈ ఆమోదం అనేది కేవలం సిద్ధాంతాల ద్వారానే కాక, జాతీయీకరణ వంటి వాస్తవికమైన రాజీల ద్వారాను, సంక్షేమ రాజ్యం ఏర్పాటు ద్వారాను సాధించబడింది. సిద్ధాంతం అనే దానిని ప్రత్యేక అధికారాలు గల వివరణాత్మక సూత్రంగా చేసి దానిపై ఆధారపడడం ప్రయోజనాలు, ఆలోచనల మధ్య సంబంధాన్ని తెంపివేస్తుంది. అలాగే అది ఆలోచనలను సృష్టించడంలో భౌతిక ప్రయోజనాల తాలూకు అదుపు ప్రాధాన్యతను విస్మరిస్తుంది.

నిగూఢత్వం, సెన్సార్ షిప్, సమాచార యాజమాన్యం అనేవి అని దైనందినం ప్రజాస్వామ్యం జరుగుతున్న కుట్రలు. ప్రశ్నలు అనుమతించబడడం లేదా అనుమతించబడక పోవడం అనేది అంతుపట్టని, పరిశోధనకు అనువైన అంశం అంటువంటి పరిశోధన, ప్రచార మాధ్యమాల యాజమాన్యాన్ని, వ్యవస్థలను, సిద్ధాంతాలను కూడా పరిశీలించాలి. అలాగే కార్పొరేట్ సంస్థలు; రాజ్యాలు అలుపు లేకుండా పథక రచన చేసే, అమలు జరిపే నిజమైన కార్యకలాపాలు, వ్యూహాలను కూడా పరిశీలించాలి. నేను మాట్లాడుతున్నది ప్రభుత్వాలు, కార్పొరేట్ సంస్థల సమాచార యాజమాన్య, ఇమేజిని పెంచుకునే కార్యకలాపాల గురించి. వాటి రహస్య, చాపకింద నీరు వంటి పైరవీలు, గూఢచర్యం గురించి. ఇవి రాజ్యం లేదా పెట్టుబడికి తప్పని సరిగా అవసరం కాని చిన్నా చితకా విషయాలు కాదు. మన వ్యవస్థ పనిచేసే కొన్ని కీలక మార్గాలు.

కొందరు ప్రజలు కొన్ని పరిస్థితులలో తమ ప్రయోజనాలకు వ్యతిరేకమైన శక్తివంతుల ప్రయోజనాలకు అవసరమైన కొన్ని విషయాలను విశ్వసిస్తారు. అయితే కార్మిక వర్గం, బూర్జువా వర్గం తాలూక్కు ప్రచారంలోని ప్రతీ అంశాన్ని నమ్మదు. పెట్టుబడీదారి వ్యవస్థ మనుగడ సాధించి నంత వరకు వారు అలా నమ్మవలసిన అవసరం లేదు. లేదా మరింత ఖచ్చితంగా చెప్పాలంటే, మనం గనుక ప్రస్తుత చారిత్రక యుగాన్ని తీసుకుంటే, ఆ వర్గం మరింత బలపడేందుకు ఇది అవసరం లేదు. సైద్ధాం తిక విషయాలకు, ప్రజల చైతన్యానికి మధ్యన ఎటు వంటి సూటైన, దానంతట కదే పనిచేసే సంబంధం లేదు. వర్గం, ఇతర విభజనలను వివరిం చేందుకు గాను సిద్ధాంతాన్ని ముసుగుగా వాడుకుం టున్నారు. పాలకవర్గ భావనలు పలు పద్ధతులలో పరిపాలిస్తాయి. వీటిలో ప్రచారం, సిద్ధాంతాలను పనికట్టుకుని వక్రీకరించడం వంటివి కూడా వుంటాయి. ఇవి కొంత మంది ప్రజలను కొద్ది కాలం పాటు విజయవంతంగా దగా చేయగలవు. అయితే, అవి మన అందరినీ ఎల్లకాలం దగా చేయలేవు.

(సోషలిస్టు రిజిస్టర్ 2002 నుండి)

మహత్తర విప్లవ విజయ సూచిక వింటర్ ప్యాలెస్ స్వాధీనం

తెలకపల్లి రవి

మానవాళి చరిత్రను మలుపు తిప్పింది అక్టోబర్ విప్లవమైతే వింటర్ ప్యాలెస్ స్వాధీనం ఆ విప్లవ విజయానికి ప్రతీక అయింది.అదే సమయంలో అరోరా యుద్ధనౌక పేలుళ్లు ప్రపంచమంతటా ప్రతిధ్వనించి మనిషిని మనిషి దోచుకునే వ్యవస్థకు సమాధికట్టినట్టు ప్రకటించాయి. 1917 అక్టోబరు 24-25 తేదీలలో(కొత్త క్యాలెండర్ ప్రకారం నవంబరు7) జరిగిన ఈ ఘటనలు చరిత్రలో చిరస్థాయిగా నిల్చిపోయాయి.

జారు చక్రవర్తిపై రష్యన్ల భ్రమలు తొలగడానికి 1905 జూన్‌లో జరిగిన రక్తసిక్త ఆదివారం ఘటన ఎలా తోడ్పడిందో గత సంచికలో చూశాం. ఆ తర్వాత కాలంలో బొల్షివిక్‌లు తమ కృషిని మరింత ముమ్మురం చేశారు. పెరుగుతున్న నిరంకుశత్వానికి, దిగజారుతున్న జీవన పరిస్థితులకు వ్యతిరేకంగా అన్ని తరగతుల ప్రజలలో చైతన్యం రగిలించారు. ఉదాహరణకు 1914 మొదటి ఆరునెలల్లో 14 లక్షల మంది కార్మికులు సమ్మె పోరాటాలలో పాల్గొన్నారు. రష్యాలో అసంతృప్తి పెల్లుబికింది..



ఈ పరిస్థితులలో మొదటి ప్రపంచయుద్ధం యుద్ధం వచ్చింది. 1914 జులై 19న జర్మనీ రష్యాపై యుద్ధం ప్రకటించింది. జర్మనీ. ఆస్ట్రియా, హంగరీ, టర్కీ, బల్గేరియా ఒకపక్క- రష్యా, ఫ్రాన్స్, బ్రిటన్ వగైరాలు మరోపక్క పోరాడాయి. కొత్త మార్కెట్ల కోసం ప్రపంచాన్ని పునర్విభజించుకోవాలనే సామ్రాజ్యవాద పేరాశలు ఈ యుద్ధానికి దారితీశాయి. జారు ప్రభుత్వానికి కూడా అంతర్గతంగా పరిస్థితిని చక్కదిద్దే సత్తాలేకపోయినా సామ్రాజ్యవాద రాజ్యదాహం మాత్రం వుంది.యుద్ధం వల్ల పరిస్థితులు మరీ దిగజారాయి.అది రాజకీయ సంక్షోభాన్ని పరాకాష్టకు చేర్చింది. రష్యాలో విప్లవ పరిస్థితి పరిపక్వమైందని లెనిన్ దూరదృష్టితో చూడగలిగారు. అంతకు ముందే ఆయన చెప్పినట్టు రష్యా సామ్రాజ్యవాదపు లింకులో అతి బలహీనమైన లింకుగా తేలిపోయింది.ఈ యుద్ధాన్ని అంతర్యుద్ధంగా మార్చాలని లెనిన్ పిలుపిచ్చారు. యుద్ధంలో జారు ప్రభుత్వం ఓడిపోవడం ప్రజల విముక్తి పోరాటాన్ని బలోపేతం చేస్తుందని ఆయన వివరించారు. వాస్తవానికి మొదటి ప్రపంచ యుద్ధ తరుణంలో ఐరోపా దేశాలలోని కార్మిక వర్గ పార్టీల నాయకులందరూ జాతీయ దురభిమానానికి లోనై తమ దేశాల పాలకులకు వంత పాడారు. రెండవ ఇంటర్నేషనల్ ఈ దురభిమానాలకు వేదికగా మారింది.రష్యాలో బోల్షివిక్కులు మాత్రమే ఈ యుద్ధపు సామ్రాజ్యవాద స్వభావాన్ని చూడగలిగారు.అప్పుడే లెనిన్ సామ్రాజ్యవాదం గురించిన తన గ్రంథాన్ని పూర్తి చేశారు.జారు గెలవడం కంటే ఓడటం రష్యన్లకు తక్కువ నష్టమని ఆయన సూత్రీకరించారు.యుద్ధం తాకిడికి దేశంలో పరిస్థితులు మరింతగా దిగజారాయి.అస్తవ్యస్త పాలనకు తోడు సైన్యం కూడా సరైన స్థితిలో లేకపోవడం వల్ల పరాజయాలు పరంపరగా సంభవించాయి.జారు యుద్ధ మంత్రి సుఖోస్లనోవ్ జర్మన్లతో కుమ్మక్కయి విద్రోహానికిపాల్పడినట్టు వెల్లడైంది. ఆ మూడేళ్లలో చాలానష్టం జరిగింది.యుద్ధంలో గాని, దుర్భరపరిస్థితుల వల్ల ఆకలి అనారోగ్యాల వల్ల గాని మొత్తం లక్షన్నర మంది రష్యన్లు చనిపోయారు. ఆహారానికి తీవ్ర సంక్షోభం ఏర్పడింది. ఆఖరుకు పెట్టుబడిదారుల్లో కూడా అసంతృప్తి పెరిగింది.వారు జార్ రెండవ నికొలస్‌ను కూలదోసి మైకెల్ రోమనోవ్‌ను ప్రతిష్టించాలని కుట్రలు పన్నసాగారు. దీన్ని ఉపయోగించుకోవాలని అవకాశవాద రాజకీయ శక్తులన్నీ రంగంలోకి దిగాయి. ముఖ్యంగా కమ్యూనిస్టులలో దిగజారుడుకు ప్రాతినిధ్యం వహించే మెన్షివిక్కులు, విప్లవం రావడం ఏ మాత్రం ఇష్టంలేని సోషలిస్టు రివల్యూషనరీలు ఈ వాతావరణాన్ని సొమ్ము చేసుకోవాలని పొంచి కూచున్నారు. ఇంకోవైపున పతనమవుతున్న నిరంకుశత్వాన్ని,పెట్టుబడిదారీ రాజ్యాన్ని కాపాడాలనే పచ్చి అభివృద్ధి నిరోధక శక్తులు కూడా తమ తమ పథకాలతో సిద్ధంగా వున్నాయి.

1917 ఫిబ్రవరిలో సైనికులు కూడా తిరగబడ్డంతో రష్యాలో బూర్జువా విప్లవం పూర్తయింది. జారును కూలదోసింది. ఒక తాత్కాలిక ప్రభుత్వం ఏర్పడింది. దానికి బూర్జువా వర్గం నాయకత్వం చేపట్టింది. ఈ విజయంతో పెటీబూర్జువా మెన్షివిక్కులు, ఇతర మధ్య తరగతివర్గాలు, మేధావులు అలసత్వంలోనూ అధికారం దాహంలోనూ మునిగిపోగా లెనిన్ ఈ పరిణామాలను సరైనరీతిలో ప్రభావితం చేసేందుకు ఎప్పటికప్పుడు ఎత్తుగడలు రూపొందిస్తూ విప్లవపోరాటానికి నాయకత్వం వహించారు. ఈ విషయంలో ఆయన ప్రదర్శించిన ప్రతిభాసంపత్తి శ్రద్ధాసక్తులు ప్రపంచ చరిత్రలోనే అరుదైనవి.ఆ పరిణామాలను తీర్చిదిద్దడంలో అడుగడుగునా ఆయన ముద్ర వుంది. ఆయన విశ్లేషణా పటిమ, వ్యూహ నైపుణ్యం వున్నాయి.

విప్లవాలు ఇంత ఖచ్చితత్వంతో జయప్రదం కావడం అన్నివిధాలా అసాధారణం. మార్క్సిజాన్ని ప్రగాఢవిశ్వాసంతో అధ్యయనం చేయడమే కాక దాన్ని మారిన కాలానికి అనుగుణంగా సుసంపన్నం చేసి, తమదేశ పరిస్థితులకు నిర్దిష్టంగా అన్వయించడంలో లెనిన్ చూపిన మార్గం ఎన్నటికి శిరోధార్యంగానే వుంటుంది. 1917 ఏప్రిల్‌కు-జూలైకి మధ్య లెనిన్ 170 వ్యాసాలు, కరపత్రాలు, తీర్మానాలు రాశాడంటే ఆశ్చర్యం కలగవచ్చు. పరిస్థితిని క్షుణ్ణంగాపరిశీలించడమే కాక విశ్లేషించేందుకు, రాజకీయ కర్తవ్యాలు రూపొందించేందుకు ఆయన అంత కృషి చేశారు. కార్మికవర్గ పార్టీ ఎత్తుగడలు రూపొందించే ప్రక్రియ ప్రాధాన్యత ఏమిటో తెలిపే పెద్ద బాలశిక్షల వంటివి అవి.

ఫిబ్రవరి బూర్జువా విప్లవం గురించి వినగానే లెనిన్ కార్మికవర్గంపైనా దాని పార్టీపైనా వున్న కర్తవ్యాల గురించి ఆలోచించడం ప్రారంభించారు. సుదూరం నుంచి వుత్తరాలు అనే తన రచనలో ఆయన పార్టీనూతన విధానానికి ప్రాథమిక రూపకల్పన చేశారు. బూర్జువా విప్లవాన్ని సోషలిస్టు విప్లవ దశలోకి తీసుకెళ్లే మార్గాలు నిర్దేశించారు.

ఫిబ్రవరి విప్లవం తర్వాత రష్యాలో ద్వంద్వ అధికార వ్యవస్థ ఏర్పడింది. సెంట్ పీటర్స్‌బర్గ్‌లో, ఇతర నగరాలలో జన బాహుళ్యం తమ ప్రతినిధులతో సోవియట్‌లు ఏర్పరచారు. అయితే బొల్షివిక్కులు ఇంకా రహస్య జీవితంలో వుండటాన్ని ఆధారం చేసుకుని ఈ సోవియట్‌లలో మెన్షివిక్కులు ఇతరులు అధిక సంఖ్యలో వచ్చి కూచున్నారు. తమను ఎన్నుకున్న కార్మికవర్గం తరపున నిలబడిహక్కులు సాధించేందుకు బదులుగా వీరు తాత్కాలిక బూర్జువా ప్రభుత్వ పాచికలకు వంతపాడే పాత్ర చేపట్టారు.

లెనిన్ అప్పుడు ప్రవాసంలో వున్నారు. స్టాలిన్ సైబీరియాలో శిక్ష అనుభవిస్తున్నారు. తాత్కాలిక ప్రభుత్వం క్షమాభిక్ష ప్రకటించగానే ఆయన 1917 మార్చి 12న తిరిగివచ్చారు. వైబ్రోగ్ జిల్లాలోని స్వగృహం వద్ద ఆయనకు అఖండ స్వాగతం లభించింది. లెనిన్‌ను మాత్రం ప్రభుత్వం తిరగిరానివ్వలేదు. ఆ స్థితిలో స్టాలిన్ కీలక బాధ్యతలు నిర్వహించారు. తాత్కాలిక కేంద్ర కార్యాలయం ఏర్పాటు చేశారు. ప్రావ్దా సారధ్యం స్వీకరించి వ్యాసాలలో పరిస్థితిని వివరించుతూ చైతన్యం పెంచారు. పెట్రోగ్రాడ్ తిరిగివస్తున్న లెనిన్‌ను ఒస్ట్రోవ్‌స్టేషన్ దగ్గర కలుసుకుని రాజకీయ పరిస్థితి వివరాలు చర్చిస్తూ వెంటవచ్చారు. లెనిన్‌కు 1917 ఏప్రిల్ 16న పెట్రోగ్రాడ్ రైల్వేస్టేషన్‌లో వేలాది మంది ప్రజలు అఖండ స్వాగతం పలికారు. అక్కడ క్లుప్తంగా మాట్లాడిన లెనిన్ ఆ మరుసటి రోజు ఉదయం సోవియట్‌లలోని కార్మిక ప్రతినిధుల సమావేశంలో తక్షణ కర్తవ్యాలపై నివేదిక ప్రవేశ పెట్టారు. అదే ఆ తర్వాత ఏప్రిల్ థీసిస్ గా ప్రసిద్ధి కెక్కింది. బూర్జువా విప్లవాన్ని సోషలిస్టు విప్లవంగా మార్చేందుకు తీసుకోవలసిన చర్యలేమిటో లెనిన్ దానిలో వివరించాడు. విప్లవానికి కీలకమైంది రాజ్యాధికార బదలాయింపు. ఫిబ్రవరిలో జారు చేతుల్లోనుంచి బూర్జువాల చేతుల్లోకి అధికారం రావడంతో ఆ దశ పూర్తయిపోయింది. ఇక ఇప్పుడు కార్మికవర్గం అధికారం తనచేతుల్లోకి తీసుకుంటే తప్ప విప్లవ కర్తవ్యాలు పూర్తికావు. ఆ విధంగా తీసుకోవడం ఇప్పుడు ప్రధాన కర్తవ్యం. అదే జరిగితే సోషలిస్టు విప్లవ దశలోకి ప్రవేశించినట్టవుతుంది అని లెనిన్ వివరించారు. రష్యాలో అందుకు అవసరమైన భౌతిక ప్రాతిపదిక వుంది. సోవియట్లు కార్మిక వర్గనియంతృత్వానికి సాధనాలుగా ఉపయోగ పడతాయి అని ఆయన గుర్తించారు. అందుకు తక్షణం సాధ్యం కాదని తెలిసినా సర్వాధికారాలు సోవియట్లకే అని పిలుపిచ్చారు. అదే సమావేశంలో స్టాలిన్ జాతులసమస్య పై తీర్మానం నివేదిక వివరణ ఇచ్చారు. అప్పటికే ప్రజల చేతుల్లో ఆయుధాలు వున్నాయి కనక సోవియట్లకు అధికారం బదలాయించగలిగితే శాంతియుతంగా మార్పు సాధించే అవకాశం వుందని లెనిన్ అన్నారు. బొల్షివిక్ విప్లవాన్ని రక్తసిక్తంగా వర్ణించేచాలా మంది చరిత్ర కారులు కావాలనే ఈ అంశాన్ని మరుగుపరుస్తుం టారు. చరిత్రలో ఎప్పుడూ పాలకవర్గాలే ప్రజలపై హింసాకాండకు పాల్పడతాయి. వాటిని ప్రతిఘటించేందుకే ప్రజలు సాయుధ చర్యలు కూడా చేపట్టవలసి వస్తుంది. అత్యంత అరుదైన రీతిలో శాంతియుత పరివర్తనకు అవకాశమే గనక లభిస్తే తప్పక ఉపయోగించుకోవలసిందే అని లెనిన్ అన్నారు. సోవియట్లకు అధికారం బదలాయింపు పూర్తయితే అలాటి పరివర్తన జరుగుతుందని లెనిన్ భావన. కాని మెన్షివిక్కులు, సోషల్ రెవల్యూషనరీల వైఖరి వల్ల అది జరగలేదు. చివరకు సోషలిస్టు రివల్యూషనరీ నాయకుడు కెరెన్‌స్కీ అభివృద్ధి నిరోధక శక్తుల తరపున అధికారం చేపట్టాడు.

జూలైలో పరిస్థితి మరింతగా మారింది. కార్మికులు సైనికులు కూడా పెద్ద ఎత్తున వీధులలోకి వచ్చారు. సైన్యంతో అనుసంధానం చేసే బాధ్యత స్టాలిన్‌కు అప్పగించారు. తాత్కాలిక ప్రభుత్వం బొల్షివిక్కులపై తీవ్ర నిర్బంధానికి, నిఘాకు పాల్పడింది. అందుకోసం ప్రత్యేక దళాలను ఏర్పాటు చేసింది. లెనిన్‌పై కూడా తప్పుడు కేసు బనాయించి, అరెస్టు కోసం వల పన్నింది. పోలీసుల నిఘా మధ్య పార్టీ నిర్ణయం మేరకు లెనిన్ జూలై ఆరున ఆఖరు సారి ప్రవాసం వెళ్లారు. మళ్లీ మూడు మాసాల తర్వాతే తిరిగి వచ్చారు. ఈ దశలో కూడా ఆయన సైద్ధాంతికంగా అనేక కీలక రచనలు చేశారు. రాజ్యాంగ యంత్రం- విప్లవం అనే పుస్తకం పూర్తిచేశారు. సెప్టెంబరు నాటికి ఆయన తిరిగి సాయుధ తిరుగుబాటుకు సన్నాహాలు ప్రారంభించారు. కార్మికవర్గం నాయకత్వంలో లక్షలాదిరైతాంగంతో పాటు సైనికులు కూడా ఇటే రావడంతో పరిస్థితి పరిపక్వమైంది అన్నారు. విప్లవాలు చరిత్రలో మూలమలుపు లాటి ఘటనలను ఉపయోగించుకోవాలి అని ఉద్బోధించారు. 1917 మేలోజరిగిన ఆరవ పార్టీ మహాసభలోనూ లెనిన్ లేరు. స్టాలిన్ దాన్ని నిర్వహించాల్సి వచ్చింది. అప్పుడు ఆయనతో సహా ఒక పొలిట్‌బ్యూరో ఎన్నికైంది. సోవియట్లకు మొత్తం అధికారం బదలాయింపు గావడం కాక కెరెన్‌స్కీ ప్రభుత్వం ఏర్పడ్డంతో శాంతియుతంగా విప్లవాన్ని సాధించే అవకాశాలు ముగిశాయని పార్టీ నిర్ణయానికొచ్చింది. సాయుధ విప్లవ వ్యూహం చేపట్టింది.

1917 అక్టోబరులో లెనిన్ విప్లవ సన్నాహాలను ప్రత్యక్షంగా పర్యవేక్షించేందుకై పెట్రోగ్రాడ్ తిరిగివచ్చారు. వచ్చీ రాగానే వీక్షకుని సలహాలు అంటూ సహజశైలిలో ఒక పత్రం రాశారు. అక్టోబరు 23న ఆయన పార్టీ కేంద్ర కమిటీ రహస్యసమావేశంలో మాట్లాడారు. 29న విషయమె సమావేశం జరిగింది. కామనేవ్, జినోవీవ్‌లు మాత్రం ఆ సమావేశంలో విప్లవాన్ని వ్యతిరేకిస్తూ మాట్లాడారు. 10-2 ఓట్ల తేడాతో వారి వాదన వీగిపోయింది. తమ మాట నెగ్గకపోవడంతో వారు విడిగా పత్రాలు ప్రకటించారు. ఆ విధంగా విప్లవ సన్నాహాల గురించిన రహస్య చర్చనుబహిరంగ పరచారు. అప్పుడు లెనిన్ పార్టీసభ్యులకు లేఖ ప్రకటించారు. 1917 జూలైలోనే పార్టీలో చేరిన ట్రాట్‌స్కీ మరింత తప్పుడు విధానాన్ని ప్రతిపాదించాడు.(అసలు మొదటినుంచి ట్రాట్‌స్కీ రష్యా విప్లవానికి పరిపక్వం కాలేదనే వాదిస్తూవచ్చాడు. ఆయన ప్రతిభావంతుడైనా రాజకీయంగా తన అంచనాలు సరికాదనే అంశాన్ని కప్పిపుచ్చి చాలా మంది ట్రాట్‌స్కీ భజన చేస్తుంటారు. ఆయనే అసలు విప్లవానికి నాయకుడై తర్వాత తెరమరుగు చేయబడ్డాడని అంటుంటారు. కాని జూలైలో నియమించబడిన విప్లవ కమిటీకి స్టాలిన్ నాయకుడు కాగా సభ్యులైన అయిదుగురిలో ఆయన లేడనేది గమనించాల్సినవిషయం) బయట నుంచే కాక అంతర్గతంగా కూడా బొల్షివిక్ పార్టీ ఎలాటి సమస్యలు ఎదుర్కోవలసి వచ్చిందిదీన్ని బట్టి విదితం. ఏమైనా సైనిక విప్లవ కేంద్రం, సైనిక విప్లవ కేంద్ర సంస్థల కార్యకలాపాలను లెనిన్ ప్రత్యక్షంగా పర్యవేక్షించారు. ఆ రోజులలో ఆయన ఎలా వుండేవారో భార్య కృపస్కయా ఇలా వివరించారు:"గత నెలరోజులూ ఆయన తిరుగుబాటు తప్ప మరేమి ఆలోచించలేదు. అదే ఆయన జీవితసర్వస్వమైపోయింది. ఆయన తీరు, ప్రగాఢమైన అంకిత భావం చూసిన సహచరులు విషయం వారికి వారే గ్రహించారు"

విప్లవానికి నిర్ణయించుకున్న సమయం దగ్గరపడసాగింది. బొల్షివిక్కులు ఫ్యాక్టరీలు, పొలాలు, సైనిక కేంద్రాలు ప్రతిచోటా ప్రవేశించారు. యుద్ధ నౌకలు స్వాధీనం చేసుకున్నారు. అలాటివాటిలో ఒకటైన అరోరా నౌకకు కొన్ని ప్రత్యేక బాధ్యతలు అప్పగించారు.

ఈ ప్రతిఘటనలో ఉక్కిరిబిక్కిరైన తాత్కాలిక ప్రభుత్వం విప్లవ శక్తులను అణచేందుకు నవంబరు ఆరున ఆఖరి ప్రయత్నం చేసింది. లెనిన్ వూహించినట్టే పరిణామాలు మెరుపువేగంతో తోసుకొచ్చాయి.నవంబరు ఆరున (పాత క్యాలెండర్ ప్రకారం అక్టోబరు 24) రహస్యంగా వుండగానే లెనిన్ పరిస్థితి తీవ్రతను వివరిస్తూ కేంద్రకమిటీ సభ్యులకు లేఖ రాశారు." నేను 24 సాయింత్రం ఈ పంక్తులు రాస్తున్నాను.పరిస్థితి చాలా తీవ్రంగా వుంది. తిరుగుబాటును జాగు చేస్తే కలిగే నష్టంచాలా ఘోరంగా వుంటుందని ఇప్పుడు స్పష్టమవుతోంది... నా సర్వశక్తులా నేను కామ్రేడ్స్‌ను ఒకటే కోరుతున్నాను.ఇప్పుడు ప్రతిదీ ఒక చిన్న దారపు పోగుపై వేళ్లాడుతోంది. ఇక మహాసభలు తీర్మానాలతో పని కాదు. సోవియట్ల సమాఖ్య కూడా ఏం చేయలేదు.ప్రజలు-జన బాహుళ్యం- సాయుధులైన ప్రజలు మాత్రమే చేయాలి. ఏది ఏమైనా ఈ సాయింత్రానికి మనం ప్రభుత్వాన్ని పట్టుకోవాలి.... మనం నిరీక్షణలో గడపకూడదు. మనం అంతా కోల్పోవచ్చు.. ప్రభుత్వం కుప్పకూలడానికి సిద్ధంగా వుంది. మనం చివరి చావు దెబ్బ కొట్టాలి"

నవంబరు ఆరున సాయుధులైన కార్మికులు, తిరగబడిన సైనికులతో కూడిన విప్లవ దళాలు రంగంలోకి దిగాయి. కొన్నిగంటల వ్యవధిలోనే కీలకమైన వంతెనలను, కేంద్ర తంతితపాలా కార్యాలయాన్ని ,రైల్వేస్టేషన్ను వశపరుచుకున్నాయి.లెనిన్ వధకం జయప్రదంగా అమలుజరిగింది.ఆ అర్ధరాత్రి సమయానికి ఆయన జారు ప్రభుత్వాధికారి నివాసమైన స్మోల్ని భవనంలో చేరి దాన్నివిప్లవ కేంద్రంగా మార్చారు.గంట గంటకూ విప్లవ శక్తులు ఆధిక్యత సాధిస్తూ వచ్చాయి. చివరకు కెరెన్స్కీ పారిపోయాడు. ఆయన మంత్రివర్గం వింటర్ ప్యాలెస్‌లో సైనిక రక్షణలో తలదాచుకుంది. ఇక వింటర్ ప్యాలెస్ స్వాధీనమే ఆఖరి ఘట్టం. అందుకు అరోరా నౌక పేలుడు దాడికి సంకేతం కావాలి. వింటర్ ప్యాలెస్‌పైకి ప్రజాదళాలు దూసుకెళ్లాలి. అవసరమైతే నౌకనుంచి కాల్పుల వర్షం కురిపించాలనేది అవగాహన.

నవంబరు 7 ఉదయం 10 గంటలకు తాత్కాలిక విప్లవ ప్రభుత్వ ప్రకటన వెలువడింది.." తాత్కాలిక ప్రభుత్వం కూల్చివేయబడింది. రాజ్యాధికారం కార్మిక సైనిక ప్రతినిధులతో కూడిన పెట్రోగ్రాడ్‌సోవియట్‌కు, విప్లవ సైనిక కమిటీకి హస్తగతమైంది...

"ప్రజలందరూ శాంతియుత ప్రజాస్వామ్యం, భూస్వామ్య యాజమాన్యం రద్దు, ఉత్పత్తిపై కార్మికుల అదుపు , సోవియట్ అధికారస్థాపన అనే ఏ లక్ష్యాలతోనైతే పోరాడారో ఆ లక్ష్యాలు నెరవేరాయి...

కార్మిక సైనిక కర్షక విప్లవం వర్థిల్లు గాక!

సరిగ్గా రాత్రి 9 గంటల నలభై నిముషాలకు అరోరా నౌక తుపాకుల మోత వినిపించింది. వెంటనే విప్లవశక్తులు భవనంలోకి దూసుకెళ్లారు. అక్కడ హోరాహోరి పోరాటంజరిగింది. అక్కడివెయ్యి గదుల్లోనూ ప్రతీఘాత శక్తులు ప్రతిఘటించాలని విఫలయత్నం చేసి ఓడిపోయాయి.తెల్లవారుఝామున రెండుగంటల సమయానికి వింటర్‌ప్యాలెస్ విప్లవ ప్రభుత్వ వశమైంది.మంత్రులందరూ అరెస్టయ్యారు. అరోరా నౌక నుంచి సైనికులు ఉత్సాహంగా కాల్పులు సాగించాలని చూస్తుంటే కేకలు వినిపించాయి.

"కామ్రేడ్స్ కాల్చకండి.. వింటర్ ప్యాలెస్‌లో ఇప్పుడు మన వాళ్లేవున్నారు!"

కేంద్రకమిటీ తీర్మానం

(7వ పేజీ తరువాయి)

కోరుతున్నారు. -కనీస ఉమ్మడి కార్యక్రమం అమలు చేసేందుకు సహకరించాలని, త్వరలో ఏర్పాటు చేసే సమన్వయ కమిటీలో చేరాలని కేంద్ర కమిటీ నిర్ణయించింది.

తెహల్కా వ్యవహారం

తెహల్కా కేసును విచారిస్తున్న కమిషన్ నుండి జస్టిస్ వెంకటస్వామి రాజీనామా చేయడంతో ప్రభుత్వం ఈ విచారణను నీరుకార్చింది. ఒకవైపు విచారణ కొనసాగుతుంటే మరో వైపు సంబంధిత న్యాయమూర్తిని లాభాలతో సంబంధమున్న కార్యాలయంలో నియమించిన వ్యవహారంలో ప్రభుత్వం తన బాధ్యత నుండి తప్పించుకోలేదు. రక్షణ ఒప్పందాల్లో చోటు చేసుకున్న అవినీతిపై సంయుక్త పార్లమెంటరీ కమిటీ చేత విచారణ జరిపించాలని సిపిఎం డిమాండ్ చేసింది. విచారణ పూర్తయ్యేవరకూ రక్షణమంత్రి పదవి నుండి జార్జి ఫెర్నాండెజ్ వైదొలగాలి.

ప్రయివేటీకరణ

లాభాలు ఆర్జిస్తున్న ప్రభుత్వరంగ సంస్థల ప్రయివేటీకరణకు వ్యతిరేకంగా నిరసన ఉధృతమవుతోందని కేంద్ర కమిటీ గుర్తించింది. ఒరిస్సాలో నాల్కోను ప్రయివేటీకరించేందుకు జరుగుతున్న ప్రయత్నాల పట్ల రాజకీయ పార్టీలు, అన్ని వర్గాల ప్రజలు తీవ్ర నిరసన తెలిపి బలమైన ఉద్యమం ప్రారంభించారు. హెచ్.పి.సి.ఎల్, బిపిసిఎల్‌ను విక్రయించాలన్న యత్నాలకు ఎన్డీయే భాగస్వాముల నుండి వ్యతిరేకత ఎదురై విభేదాలు బయట పడ్డాయి. సెంటార్ హోటల్‌ను తిరిగి విక్రయించిన ఉదంతంలో జరిగిన కుంభకోణం ప్రయివేటీకరణ నిజస్వరూపాన్ని బయటపెట్టింది. ప్రయివేటీకరణ యత్నాలకు వ్యతిరేకంగా నిరసనను ఉధృతం చేయాలని, అన్ని వర్గాల ప్రజలను సమీకరించి ప్రజా ఉద్యమం నడపాలని కేంద్రకమిటీ పిలుపునిచ్చింది.

కరువు, ఆహార కొరత

దేశంలోని వివిధ ప్రాంతాల్లో నెలకొన్న తీవ్రమైన కరువు పరిస్థితిని ఎదుర్కొనేందుకు అవసరమైన నిధులు అందజేయడంలో కేంద్ర ప్రభుత్వం అవలంభిస్తున్న మొండి వైఖరిని కేంద్ర కమిటీ తీవ్రంగా ఖండించింది. వివిధ రాష్ట్రాల్లో కరువు బారిన ప్రజలను ఆదుకునేందుకు ఇప్పటి వరకూ ప్రభుత్వం రెండువేల కోట్ల రూపాయలను మాత్రమే కేటాయించింది. కరువుపీడిత గ్రామీణ ప్రజల అవసరాల కోసం అవసరమైన ఆహార ధాన్యాలను అందజేయడంలో కూడా కేంద్రం నిర్లక్ష్యం ప్రదర్శించింది. దేశంలోని అనేక ప్రాంతాల్లో ప్రజాపంపిణీ వ్యవస్థ దారుణంగా విఫలమైంది. రాజస్థాన్, మధ్యప్రదేశ్, ఇతర ప్రాంతాల్లో ఆకలిచావులు సంభవిస్తున్నట్లు వార్తలొస్తున్నాయి. కరువుతో విలవిల్లాడుతున్న ప్రజలకు, గ్రామీణ పేదలకుచౌకగా ఆహారధాన్యాలు అందజేసేందుకు తక్షణమే చర్యలు తీసుకోవాలని కేంద్ర కమిటీ డిమాండ్ చేసింది. అంత్యోదయ పథకాన్ని విస్తరించేందుకు, దారిద్ర్యరేఖకు దిగువన ఉన్న రేషన్ కార్డు హోల్డర్లకు అందించే అహార ధాన్యాల ధరలు తగ్గించేందుకు ప్రస్తుత విధానాన్ని మార్చి ప్రజా పంపిణీ వ్యవస్థను సార్వత్రికం చేసేందుకు కేంద్ర ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలి.

ఖాళీ చేయించే సర్క్యులర్ ఉపసంహరణ

అటవీభూముల ఆక్రమణలను తొలగించాల్సిందిగా రాష్ట్ర ప్రభుత్వాలను ఆదేశిస్తూ ఈ సంవత్సరం మేలో కేంద్ర పర్యావరణ, అటవీ మంత్రిత్వశాఖ జారీ చేసిన సర్క్యులర్‌ను ఉపసంహరించుకోవాలని కేంద్రకమిటీ డిమాండ్ చేసింది. అడవుల్లో నివాస స్థలాలు ఏర్పాటు చేసుకొని జీవనయానం సాగిస్తున్న కోటిమంది గిరిజన ప్రజల ప్రయోజనాలకు ఈ సర్క్యులర్ విఘాతం కలిగిస్తుంది. వారంతా ఆక్రమణదారులు కాదు. గిరిజన ప్రజలు అడవుల్లో నివసిస్తూ వాటి ఉత్పత్తులను పొందే హక్కు కల్పిస్తూ అటవీ చట్టాన్ని సవరించాలి.

ఆఫ్రికా ఎయిడ్స్ రోగులను చంపుతున్నది వైరస్ కాదు...

ఐఎంఎఫ్, ప్రపంచ బ్యాంకు ఆదేశిత విధానాలు

‘గ్లోబల్ ఎక్స్ఛేంజ్ కేస్ స్టడీ-2

మానవాళి చరిత్రలో కనీ వినీ ఎరుగని రీతిలో సామాజికంగా, ఆరోగ్య పరంగా పెనుముప్పుకు ఎయిడ్స్ కారణమవుతోంది. ప్రస్తుతం ప్రపంచ వ్యాప్తంగా 3.61 కోట్ల మంది ఎయిడ్స్/హెచ్ఐవితో మృత్యు కౌగిలిలో ఉన్నారు. వారిలో రెండున్నర కోట్ల మంది ప్రపంచంలోనే అత్యంత పేద ప్రాంతమైన సబ్‌సహారా ఆఫ్రికా దేశాల్లోనివారే. 14వ శతాబ్దంలో ప్లేగు వ్యాధి ఐరోపా ఖండాన్ని అతలాకుతలం చేసింది. ఇప్పుడు ఎయిడ్స్ ఆ బాధ్యతను తీసుకుందా అనిపిస్తోంది. ఎయిడ్స్ గురించి వెలువడుతున్న గణాంక వివరాలు వింటే మతి పోతుంది. దక్షిణాఫ్రికాలో ప్రతి ఐదుగురిలో ఒకరు ఎయిడ్స్‌తో ఉన్నారు. జింబాబ్వేలో ప్రతి నలుగురిలో ఒకరు, కెన్యాలో ప్రతి ఏడుగురిలో ఒకరు ఎయిడ్స్ బారిన పడి ఉన్నారు. బోట్సువానాలో ప్రపంచంలోనే అత్యధిక శాతం మంది ఎయిడ్స్/హెచ్ఐవితో ఉన్నారు. ఈ దేశంలో మొత్తం యువతలో మూడోవంతు మంది ఈ మహమ్మారి బారిన పడ్డారని లెక్కలు చెబుతున్నాయి. ఈ వ్యాధిని గుర్తించిన తర్వాత కోటీ డెబ్భయి లక్షల మంది కేవలం సబ్‌సహారా దేశాల్లోనే మృతి చెందారు. ఒక్క 2000 సంవత్సరంలోనే ఎయిడ్స్ మృతుల సంఖ్య 24 లక్షలుగా నమోదైంది. ఇదే పరిస్థితి కొనసాగితే ఆఫ్రికా దేశాల్లో ఎయిడ్స్ అనాథలు 2010 నాటికి నాలుగు కోట్ల మంది అవుతారు. ఈ ఆరోగ్య వైపరీత్యానికి పశ్చిమదేశాల విధాన నిర్ణేతలు రకరకాల భాష్యాలు చెబుతున్నారు. ఈ మహమ్మారిని ఎదుర్కొనే విషయంలో ఆఫ్రికా దేశాల అధినేతలు సత్వరమే లేదా సమర్థంగా స్పందించలేదని వారు అంటున్నారు. ఎయిడ్స్ ఆ దేశాల్లో మితిమీరి పెరిగిపోవడానికి పూర్తి బాధ్యతను ఆఫ్రికా దేశాలపైనే నెడుతున్నారు. వాస్తవానికి ఎయిడ్స్ వ్యాధిని అరికట్టేందుకు ఆఫ్రికా దేశాలు చేయాల్సినదానికన్నా ఎక్కువే చేశాయి. ఇప్పుడు కూడా చేస్తూనే ఉన్నాయి. అభివృద్ధి చెంది దేశాల నాయకుల ‘వివరణ’లు వింటుంటే ప్రపంచానికి పెనుముప్పుగా పరిణమించి సామాజిక, ఆరోగ్య సమతుల్యాన్ని దారుణంగా దెబ్బ తీస్తున్న ఎయిడ్స్ వ్యాప్తిలో తమ బాధ్యతేమీ లేదన్నట్లుంది. పేదరికం కారణంగా ఆఫ్రికా దేశాల ప్రజలు వందల మంది ఎయిడ్స్ బారిన పడి మరణిస్తున్నారు. ఇదో తిరుగులేని వాస్తవం. ఆఫ్రికా దేశాల పేదరికానికి ధనికదేశాల అడుపొజ్జల్లో నడుచుకుంటున్న ఐఎంఎఫ్, ప్రపంచ బ్యాంకు విధానాలు కారణమన్నది మరో వాస్తవం. ఆఫ్రికా దేశాలు అనేక తీవ్ర రుణభారంతో సతమతమవుతున్నాయి. ఎయిడ్స్ వ్యాప్తిని నిరోధించలేక పోవడానికి ఇదో ప్రధాన కారణంగా కన్పిస్తోంది. ఈ వ్యాధిని అడ్డుకునేందుకు అవసరమైన చర్యలు తీసుకోవడానికి, ప్రజల్లో ఎయిడ్స్ వ్యాప్తి పట్ల తగిన అవగాహన కల్పించేందుకు రుణభారం ప్రధాన ఆటంకం అవుతోంది. తగిన ఆరోగ్య సదుపాయాలు కల్పించలేని ఆర్థిక స్థితిలో ఆఫ్రికా దేశాలు ఉన్నాయి. వైద్య సదుపాయాలు మెరుగుపర్చుకోవడానికి బదులు ఐఎంఎఫ్, ప్రపంచ బ్యాంకు రుణాలపై వడ్డీలు కట్టుకోవడమే ఆఫ్రికా దేశాలకు గగనంగా మారింది. ఎయిడ్స్‌తో అల్లకల్లోలమవుతున్న దేశాల రుణభారాన్ని తగ్గించేందుకు తిరస్కరించడం ద్వారా ఐఎంఎఫ్, ప్రపంచ బ్యాంకులు ఆ దేశాల్లో వేలాది మంది ఎయిడ్స్ బారిన పడి మరణించడానికి తమ వంతు ‘విరాళాలు’ అందజేస్తున్నాయి. ఆఫ్రికా దేశాల ప్రజలు అప్పులతో చస్తున్నారు.

సబ్‌సహారా ఆఫ్రికా దేశాల రుణ సంక్షోభం, ఐఎంఎఫ్ నిర్దేశిత వ్యవస్థీకృత సర్దుబాటు విధానాలు ఈ ప్రాంతంలో ఎయిడ్స్ వ్యాప్తికి కారణమవుతున్నాయి. 1980, 1990 దశకాల్లో ఈ దేశాలు ఐఎంఎఫ్ నిర్దేశించిన విధానాలను అమలు చేశాయి. ఆహార ఉత్పత్తులపై సబ్సిడీలు ఎత్తివేశాయి. రైతులకు సహాయాలు నిలిపివేశాయి. ఎగుమతి ఆధారిత వ్యవసాయానికి వారిని మరల్చాయి. ఈ ‘పంస్కరణ’లు రెండు రకాల ప్రభావాలను చూపాయి. అందులో ఒకటి దేశ ప్రజల ఆహార భద్రత మటుమాయం అయింది. మరోవైపు వలస కూలీలు అనే కొత్త వర్గాన్ని సృష్టించాయి. ఉదాహరణకు జింబాబ్వే విషయాన్ని తీసుకుంటే.... అక్కడ ఆహార సబ్సిడీలు ఎత్తివేశారు. దాంతో 1990వ దశాబ్దంలో నిత్యావసర వస్తువుల ధరలు ఆకాశాన్ని అంటాయి. దాంతో తాము రోజువారి తినే ఆహార వస్తువులను జింబాబ్వే ప్రజలు కోత పెట్టుకోవాల్సి వచ్చింది. వ్యవసాయం రంగంలో పనులు లేక అనేక మంది పట్టణాలకు వలసపోయి తాత్కాలిక లేబర్‌గా పనులు వెతుక్కొన్నారు. తగిన పోషకాహారం లేక పోవడం, ఆకలి, పల్లెల్లో పనులు లేక పోవడం, పట్టణీకరణ అభివృద్ధి కావడం ఎయిడ్స్ వ్యాప్తికి కారణమయ్యాయి. వ్యవస్థీకృత సర్దుబాటు విధానాలు ప్రభుత్వాలకు కొత్త సమస్యలు సృష్టించాయని ఐరాస ఎయిడ్స్ కార్యక్రమం డైరెక్టర్ పీటర్ పియోట్ చెప్పారు. ఆ సమస్యలు ఎయిడ్స్ వ్యాప్తికి ఆజ్యం పోశాయని ఆయన అభిప్రాయం.

లైంగిక కార్యకలాపాలు మాత్రమే ఎయిడ్స్ వ్యాప్తికి కారణంగా భావించరాదు. ఒకరి వ్యక్తిగత ఆరోగ్య రక్షణ వ్యవస్థ ఎంత పటిష్టంగా ఉందనేది కూడా చర్చించాలి. కేవలం లైంగికంగానే ఎయిడ్స్ వ్యాపిస్తుందని చెప్పడం మిగిలిన అంశాలను మరుగుపర్చేందుకు చేసే ప్రయత్నమే. అనారోగ్యంతో ఉన్న వారు, తగిన స్థాయిలో పోషకాహారం తీసుకోలేని వారు కూడా ఈ మహమ్మారి బారిన పడేందుకు అవకాశాలు ఉన్నాయి. 1970 నుండి 1997 వరకూ సబ్‌సహారా ఆఫ్రికా దేశాలను పరిశీలిద్దాం. ఈ కాలంలో ప్రపంచంలో ఈ ప్రాంతంలో ఆహార ధాన్యాల ఉత్పత్తి గణనీయంగా పడిపోయింది. ప్రజలు తినే ఆహారంలో పోషక విలువల స్థాయి పడిపోయింది. అంతే కాకుండా తలసరి మాంసకృత్తుల వినియోగం కూడా తగ్గిపోయింది. వ్యవస్థీకృత సర్దుబాటు విధానాలను అనుసరించిన జింబాబ్వే, కెన్యా, మలావి దేశాలను చూస్తే ఈ మూడు దేశాల్లోనూ పోషకాహారం తగిన స్థాయిలో ప్రజలు తినే స్థితి లేక వారి రోగనిరోధక వ్యవస్థ పట్టుసడలిపోయింది. దాంతో హెచ్ఐవి, దీనికి దారితీసే గనేరియా వంటి వైరస్‌ల దాడిని తట్టుకునే శక్తి అక్కడి ప్రజలకు లేకుండా పోయింది.

✪ వ్యవస్థీకృత సర్దుబాట్లు పోషకాహారాన్ని, సామాజిక సుస్థిరతను స్వల్పంగా మెరుగుపర్చినప్పటికీ పెరుగుతున్న ఎయిడ్స్ సంక్షోభానికి అనుగుణంగా స్పందించేందుకు అవసరమైన ఆర్థిక శక్తి రుణభారంతో కొట్టుమిట్టాడుతున్న సబ్‌సహారా ఆఫ్రికా దేశాలకు కొరవడింది. కనీసం 23 ఆఫ్రికా దేశాలు తమ తమ దేశాల్లో ఆరోగ్య సదుపాయాల కల్పన కన్నా ఎక్కువ మొత్తాన్ని అప్పులపై రుణాలు చెల్లించడానికి కేటాయించాయి.

✪ టాంజానియాలో మొత్తం జనాభాలో ఎనిమిది శాతం మంది హెచ్ఐవి పాజిటివ్‌తో ఉన్నారు. 1998లో దేశం తన స్థూల జాతీయోత్పత్తిలో ఆరోగ్యానికి 1.3 శాతం కేటాయించింది. వడ్డీలు చెల్లించడానికి 3.1 శాతం కేటాయించింది.

✪ కెన్యా యువకుల్లో 14

శాతం మంది హెచ్ఐవి బారిన పడ్డారు. 1998లో కెన్యా వైద్యానికి కేటాయించినదానికన్నా మూడు రెట్లు అధికంగా వడ్డీలు చెల్లించింది. తీవ్ర రుణభారంతో ఉన్న దేశంగా కెన్యాను ఐఎంఎఫ్, వరల్డ్‌బ్యాంక్ గుర్తిస్తున్నప్పటికీ ఆ దేశ రుణాలు రద్దు చేయాల్సినంత అవసరం లేదని అంటున్నాయి. కెన్యాలో ప్రతి 22వేల మందికి ఒక వైద్యుడు మాత్రమే అందుబాటులో ఉన్నారు.

✪ జింబాబ్వేలో ప్రతి నలుగురిలో ఒకరు హెచ్ఐవితో ఉన్నారు. 1998లో జింబాబ్వే స్థూల జాతీయోత్పత్తిలో 10.3 శాతం వడ్డీ చెల్లింపులకు కేటాయించింది. ఆరోగ్యంపై కేవలం 3.2 శాతం మాత్రమే కేటాయించగలిగింది. 1990-93 కాలంలో జింబాబ్వేలో ఆరోగ్య సేవల స్థాయి 30 శాతం పడిపోయిందని యునిసెఫ్ నివేదికలు తెల్పుతున్నాయి. రుణ మినహాయింపుకు అర్హమైన దేశంగా జింబాబ్వేను గుర్తించడానికి ఐఎంఎఫ్, ప్రపంచబ్యాంకు నిరాకరిస్తున్నాయి.

✪ మలావీలో 16 శాతం యువత హెచ్ఐవి బారినపడి ఉన్నారు. 1995-98 మధ్య కాలంలో మలావి వైద్యంపై చేసిన కేటాయింపులకన్నా అప్పుల చెల్లించేందుకు రెండింతలు ఖర్చు చేసింది. మలావిలో ప్రతి 50వేల మందికి ఒక్క డాక్టర్ మాత్రమే అందుబాటులో ఉన్నారు.

ఐఎంఎఫ్, ప్రపంచబ్యాంకు నిర్దేశిస్తున్న యూజర్ ఛార్జీలు కూడా ఎయిడ్స్ వ్యతిరేక కార్యక్రమాలకు ఆటంకాలు కల్గిస్తున్నాయి. హాస్పిటల్స్‌లో యూజర్ ఛార్జీల వల్ల వచ్చే రోగుల సంఖ్య తగ్గిపోయిందని నైరోబీలోని ఒక లైంగిక వ్యాధుల క్లినిక్ అధికారులు చెబుతున్నారు. కేవలం తొమ్మిది నెలల కాలంలో రోగులు 45 నుండి 65 శాతం తగ్గిపోయారని వారు తెలిపారు. దార్ ఎ సలాం, టాంజానియాలో రోగుల సంఖ్య 53.4 శాతం పడిపోయిందని లెక్కలు చెబుతున్నాయి.

ఆఫ్రికా దేశాల్లోని సుమారు రెండున్నర కోట్ల మంది 'మరణ శిక్ష' అనుభవిస్తున్నారు. ఇది ఎయిడ్స్ నివారించే మందు లేక మాత్రమే కాదు.... ఆఫ్రికా దేశాలు అనుసరిస్తున్న ప్రపంచ బ్యాంకు, ఐఎంఎఫ్ ఆదేశిత విధానాలు, ఎయిడ్స్‌ను ఎదుర్కొనే విషయంలో ధనిక దేశాలకు కొరవడిన రాజకీయ చిత్తశుద్ధి కారణమవుతున్నాయి.

ఎయిడ్స్‌పై పోరాటం విషయంలో రెండు ప్రధాన అంశాలపై దృష్టి సారించాలి. ఒకటి చికిత్స, రెండు ఆ వ్యాధిని నిరోధించడం. ఈ సవాళ్లను ఎదుర్కొనాలంటే తీసుకోవాల్సిన చర్యలు చాలా ఉన్నాయి. ధనిక దేశాలు ఎయిడ్స్‌తో బాధపడుతున్న పేద దేశాలకు విస్తృత ఆర్థిక సహాయాన్ని అందించాలి. పేద ప్రజలకు అవసరమైన మందులు అందుబాటులో ఉండేలా ఫార్మాస్యూటికల్ చూడాలి. ఎయిడ్స్ వ్యాధితో ఉండి తమ జీవిత కాలాన్ని పెంచుకునేందుకు ఉపయోగపడే మందులు కొనుగోలు చేసే స్థితిలో ఆఫ్రికాలో ఒక శాతంలో పదో వంతు మంది మాత్రమే ఉన్నారు. అంతర్జాతీయ మేధోసంపత్తి హక్కుల నిబంధనలను సవరించాలి. వీటన్నింటికి మించి తమ ప్రజల ఆరోగ్య, వైద్య సదుపాయాలకు మరింత ధనం వెచ్చించేందుకు వీలుగా పేద దేశాలపై ఉన్న రుణభారాన్ని తగ్గించాలి. ఇది జరగనంత వరకూ ఆఫ్రికా సమాజం తమను నాశనం చేస్తున్న ఈ మహమ్మారి బారి నుండి బయటపడలేదు.

అభివృద్ధిపథంలో పయనిస్తున్న చైనా

పీటర్ సైమన్

ఇటీవల సిడ్నీ మార్నింగ్ హెరాల్డ్ అనే పత్రిక 'పెట్టుబడిదారులకు ఘనస్వాగతం చెబుతున్న చైనా' అన్న శీర్షికన ఒక వ్యాసాన్ని ప్రచురించింది. కాగా 'తమను తాము యింకా కమ్యూనిస్టులుగా ఎందుకు పిలుచుకుంటున్నారో అర్థం చేసుకోవడం కష్టం' అంటూ చైనాలోని ఎబిసి విలేకరి ఎరిక్ కాంప్‌బెల్ వ్యాఖ్యానించాడు. ఈ కథనాలు సత్యాన్ని ప్రతిబింబిస్తున్నట్లుగా వారు సంతోష సాగరంలో ఓలలాడుతున్నారు.

ఇదే పద్ధతిలో గ్రీన్ లెఫ్ట్ వీక్లీ కూడా చైనా కమ్యూనిస్టు పార్టీ మహాసభ గురించి ఒక వ్యాసాన్ని ప్రచురిస్తూ "పెట్టుబడిదారులకు కమ్యూనిస్టు పార్టీ స్వాగతం" అన్న శీర్షికనిచ్చింది. అంతేగాక పెట్టుబడిదారీ పునరుద్ధరణ క్రమాన్ని చైనా చేపట్టిందని కూడా వ్యాఖ్యానించింది.బూర్జువా పత్రికలు, మహాసభకు హాజరైన బహుకొద్దిమంది వాణిజ్యవేత్తలను పట్టించుకున్నాయే గాని కార్మికులను, కర్షకులను, మేధావులను వారి విజయాలను పట్టించుకోలేదు.గోర్బచెవ్, ఎల్సిన్ వంటి ద్రోహుల నాయకత్వంలో సోవియట్ యూనియన్ ఛిద్రమైనపుడు పెట్టుబడిదారీ పత్రికలు "కమ్యూనిజం మృతి చెందిందనీ", "సోషలిజం పనిచేయదనీ" గొంతుచించుకు అరిచాయి.ఈ కారణంగా సోషలిస్టు చైనా విజయాలను ఆమోదించడం వాటికి కష్టంగా వుంది. గత 13 ఏళ్ళుగా స్థూల జాతీయోత్పత్తిలో 9.3 శాతం సగటు పెరుగుదలతో చైనా ముందుకు వెళ్తున్నది. ఇది ఆ పత్రికలకు మింగుడు పడటం లేదు.ఒకవేళ నిజంగానే చైనా "పెట్టుబడిదారీ వ్యవస్థకు తిరోగమిస్తున్నదని" అనుకుంటే అభివృద్ధి చెందిన ఏ పెట్టుబడిదారీ దేశం కన్నా కూడా మూడురెట్లు పెరుగుదల రేటు సాధించడం దానికెలా సాధ్యమైంది? సోవియట్ యూనియన్ కకావికలై పెట్టుబడిదారీ మార్గాన్ని స్వీకరించడంతో ఆ దేశ ఆర్థిక వ్యవస్థ కుప్పకూలింది. కాగా చైనా సాధించిన విజయాలు దీనికి పూర్తిగా భిన్నమైనవి.

ఇదేవిధంగా ఒక్కసారిగాని ప్రపంచాన్ని నలుదిక్కులా పరికించి చూస్తే కమ్యూనిజం మృతి చెందలేదన్న విషయం తెలుస్తుంది.చైనా కమ్యూనిస్టు పార్టీ విధానాల గురించి (అలానే విజయాల గురించి) చర్చించడంలో తప్పులేదు. వాటిని ఖండఖండాలుగా విడదీసి పరిశీలించడం కన్నా గతాన్ని, వర్తమానాన్ని, అంతర్జాతీయ పరిస్థితినీ దృష్టిలో వుంచుకొని చూడవలసి వుంది. నూతన సోషలిస్టు సమాజ నిర్మాణం చాలా సంక్లిష్టమైన కార్యం. ఎవరో కొంతమంది వూహించినదానికన్నా దీనికి చాలా ఎక్కువ సమయమే పడుతుంది.మహాసభలో జియాంగ్ జెమిన్ మాట్లాడుతూ ప్రభుత్వ ఆధిపత్యం ప్రధాన పాత్ర వహించాలనీ, ప్రభుత్వ రంగం విస్తరించాలని, అలానే "సోషలిస్టు వ్యవస్థ ఆధిక్యతను వ్యక్తం చేయడంలో కీలక పాత్ర వహించే జాతీయ ఆర్థిక వ్యవస్థ నాడిపై" ప్రభుత్వరంగానికి అదుపు వుండాలంటూ చెప్పిన మాటలు చాలా ప్రాధాన్యత కలిగినవి. అయితే సుదీర్ఘమైన యీ పరివర్తనా కాలంలో యితరమైన యాజమాన్య రూపాలు కూడా వుంటాయి. అవి సమిష్టి, పూర్తిగా స్వంతం, ప్రభుత్వ - ప్రైవేట్ సంయుక్త యాజమాన్యం, విదేశీ - ప్రభుత్వ సంయుక్త యాజమాన్యం, పూర్తిగా విదేశీ యాజమాన్యం వంటివి.వీటిని దృష్టిలో వుంచుకునే "పెట్టుబడిదారులకు ఘనస్వాగతం" అని "పెట్టుబడిదారీ వ్యవస్థ పునరుద్ధరణ" అని ప్రసారమాధ్యమం చెప్తున్నది.1917 నాటి రష్యన్ విప్లవం అనంతరం 1918లో నూతన ఆర్థిక విధానాలను ప్రవేశపెట్టినపుడు లెనిన్‌పైనా, సోవియట్ యూనియన్ కమ్యూనిస్టు పార్టీపైనా సరిగ్గా యిలాంటి విమర్శలే అప్పటిలో చేయడం జరిగింది.ఆనాటి ఒక సోషల్ డెమోక్రాట్ యీ దిగువ విధంగా నొక్కి చెప్పాడు. "సోవియట్ ప్రభుత్వ విధానం యిటీవల అంతకంతకూ బాహటంగా బూర్జువా వర్గంతో రాజీ మార్గాన్ని అనుసరిస్తూ, తేటతెల్లంగా కార్మికవర్గ వ్యతిరేక స్వభావాన్ని సంతరించుకున్నది. పరిశ్రమలను

జాతీయం చేసే సాకుతో అది పారిశ్రామిక ట్రస్టులను నెలకొల్పే విధానాన్ని అనుసరిస్తోంది. దేశంలోని వుత్పాదక శక్తులను పునరుద్ధరించే పేరుతో అది ఎనిమిది గంటల పని విధానాన్ని రద్దు చేసి కట్టు కూలీని ప్రవేశపెట్టే ప్రయత్నం చేస్తున్నది. ఈ విధానం కార్మికవర్గానికి దాని అత్యంత ముఖ్యమైన ఆర్థిక లాభాలు లేకుండా చేసి, బూర్జువా వర్గపు అపరిమిత దోపిడీకి దాన్ని గురిచేసే ప్రమాదం వుంది (లెనిన్ - "వామపక్ష" పసితనం, పెటీ బూర్జువా బుద్ధి, సెక్షన్-5)

కమ్యూనిస్టు అని పొరపాటుగా పేరుపెట్టుకొన్న తమ ప్రచురణలో 'వామపక్ష' కమ్యూనిస్టులు వ్రాసిన ఒక వ్యాసం నుండి లెనిన్ యీ దిగువ భాగాన్ని వుదహరించాడు. "పరిశ్రమలలో పెట్టుబడిదార్ల యాజమాన్య పునరుద్ధరణ సందర్భంగా శ్రమ క్రమశిక్షణను ప్రవేశపెట్టడం అనేది శ్రమ వుత్పాదకతను గణనీయంగా పెంచజాలదు, కానీ అది కార్మికవర్గపు చొరవను, క్రియాశీలతను, సంఘటితశక్తినీ తగ్గిస్తుంది. అది కార్మికవర్గాన్ని బానిసలను చేసే ప్రమాదం వుంది... ఈ పద్ధతిని అమలు పరచడానికి కమ్యూనిస్టు పార్టీ కార్మికులకు వ్యతిరేకంగా పెటీ బూర్జువా వర్గం మీద ఆధారపడాలి. యీ విధంగా అది కార్మికవర్గపు పార్టీగా తననితాను నాశనం చేసుకుంటుంది" (అదే పుస్తకం)

ఈ తరహా ఆలోచనలను లెనిన్ పరిహసిస్తాడు. "ట్రస్టుల ఆర్గనైజర్ల నుండి నేర్చుకోకుండా సోషలిజంను సృష్టించడం గానీ, ప్రవేశపెట్టడంగానీ అసాధ్యం అని గ్రహించిన వాళ్ళు మాత్రమే కమ్యూనిస్టులు అనే పేరుకు అర్హులు. ఎందుకంటే సోషలిజం అనేది వూహాసృష్టికాదు, సోషలిజం అనేది అధికారం పట్టుకున్న అగ్రదళం ట్రస్టులు సృష్టించిన దానిని జీర్ణం చేసుకోవడము, ప్రయోగించడమూను. భారీ వుత్పత్తిని ట్రస్టు పద్ధతులలో, ట్రస్టులు వ్యవస్థీకరించిన విధంగా, వ్యవస్థీకరించే సామర్థ్యాన్ని అగ్రశ్రేణి పెట్టుబడిదారీ నిపుణుల నుండి సంపాదించడం తప్ప, కార్మికవర్గ పార్టీ అయిన మనకు దానిని సంపాదించే యితర మార్గం లేదు."

లెనిన్ యింకా యిలా చెబుతాడు. బూర్జువాల "విధ్వంస చర్యలను అంతమొందించాలి. వాళ్ళను ఒక విభాగంగా, లేదా ఒక బృందంగా సోవియట్ అధికారానికి లోబరచాలి. మరొకవైపున మరీ పసి వయసు, పసితనపు అవగాహన కల కమ్యూనిస్టులం కాకపోతే, వాళ్ళనుండి నేర్చుకోవాలి, నేర్చుకోవలసింది కొంతవుంది, ఎందుకంటే కోటానుకోట్ల ప్రజల అవసరాలను తీర్చే బృహత్ వ్యాపార సంస్థలను వ్యవస్థీకరించే స్వతంత్ర కృషిలో కార్మికవర్గ పార్టీకీ, కార్మికవర్గ అగ్రదళానికీ అనుభవం ఏమీ లేదు" (అదే గ్రంథం - వక్కాణింపు మూలంలోనిదే)."అదే సమయంలో కార్మికవర్గం రాజ్యపాలకుడిగా వుంటే తప్ప సోషలిజం దురూహ్యం. ఇది తొలిపాఠం." (అదే గ్రంథం, సెక్షన్-4)సత్వర ఆర్థిక పునరుజ్జీవం కోసమూ, ఆర్థిక వ్యవస్థను సోషలిస్టు పంథాలో పునర్నిర్మించే మార్గాన్ని సుగమం చేయడం కోసమూ రష్యాలో నూతన ఆర్థిక విధానాన్ని రూపొందించడం జరిగింది. ఆ కర్తవ్యాన్ని అది నెరవేర్చింది.సోవియట్ యూనియన్ ఆర్థిక నిర్మాణ తొలి దశలో అమలుచేసిన నూతన ఆర్థిక విధానానికీ, యీనాడు చైనా కమ్యూనిస్టు పార్టీ చేపట్టిన విధానాలకు పోలికలు చాలా వున్నాయి.

కొన్ని సంవత్సరాల క్రితం నాకు చైనాను సందర్శించే అవకాశం నాకు లభించింది. ఆస్ట్రేలియన్ పెట్టుబడులతో నెలకొల్పిన ఒక పరిశ్రమను నేను చూశాను. అక్కడ చిన్న తరహా రిఫ్రిజిరేటర్లు తయారవుతున్నాయి. అక్కడి పరిస్థితి గురించి నేను ప్రశ్నించినపుడు నాకు ఆతిధ్యమిచ్చిన చైనీయులు యీ విధంగా చెప్పారు. యాజమాన్య నైపుణ్యాన్ని అధ్యయనం చేసి, సాంకేతిక విజ్ఞానాన్ని, పెట్టుబడులను సంపాదించుకోవలసిన అవసరం మాకు వున్నది.చైనా ప్రజలకు అవసరమైన వుత్పత్తులను ఆస్ట్రేలియాకు చెందిన పెట్టుబడిదారులు తీరుస్తున్నారు. ఆ రకంగా సోషలిస్టు నిర్మాణానికి వారు కూడా తోడ్పడుతున్నారు. అయితే యీ క్రమంలో వారు లాభాలను సంపాదిస్తారు. అంతేకాదు పార్టీ నాయకత్వం వైదొలగి త్వరలోనే పెట్టుబడిదారీ చైనా ఆవిర్భవించగలదన్న కలలు కూడా కంటారు.

సోషలిజం అంటే పేదరికాన్ని యధావిధిగా వుంచడం కాదు, గ్రామీణ, పట్టణ శ్రామిక జనులకు పెట్టుబడిదారీ విధానం సమకూర్చే దానికన్నా మరింత వున్నతమైన జీవనాన్ని కల్పించడం.సంపదకు యజమానులైన వారు కూడా కమ్యూనిస్టు పార్టీలో చేరవచ్చునన్న అంశంపై పత్రికలు పలు రకాలైన విపరీత వ్యాఖ్యానాలు చేస్తున్నాయి. ఇక్కడ అసలైన విషయమేమిటంటే ఆ వ్యక్తికున్న రాజకీయ విశ్వాసాలేమిటి అన్నది. పార్టీ సభ్యత్వానికి షరతులేమిటంటే పార్టీ కార్యక్రమాన్ని - నిబంధనావళిని బలపరచడం, పార్టీ సంఘాలలో కార్యకలాపాలు, పార్టీ నిర్ణయాలను పాటించడం, సభ్యత్వ బకాయిలు చెల్లించడం.ఇదే సమయంలో కమ్యూనిస్టు పార్టీలు కూడా కార్మికవర్గ స్వభావాన్ని నిలుపుకోవడానికి ప్రయత్నం చేస్తాయి.ఈ కారణం చేతనే మహాసభలో జియాంగ్ జెమిన్ యీ విధంగా చెప్పాడు. "ప్రధానంగా శ్రామికుల నుండి, రైతుల నుండి, మేధావుల నుండి, సైనికుల నుండి పార్టీ సభ్యులను తీసుకోవలసి వుంటుంది. ఈ రకమైన విస్తరణ పార్టీకి మౌలిక లక్షణంగాను, వెన్నెముకగానూ వుంటుంది. అదేవిధంగా పార్టీ కార్యక్రమాన్ని, నిబంధనావళినీ ఆమోదించి, పార్టీ పంథాను అమలు చేయడానికి కృషి చేస్తూ పార్టీ సభ్యత్వానికి కావలసిన అర్హతలను కలిగి వున్నట్లయితే సామాజికంగా యితర తరగతులకు చెందిన పురోగామి శక్తులను సైతం మనం పార్టీలోకి అనుమతించవచ్చు."నివేదికలోని కచ్చితమైన పదాలను ప్రసార సాధనాలు సరిగా వాడలేదని ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు. పాఠకులను గందరగోళ పరచడానికి, వార్తా పత్రికలలోని శీర్షికలను చూచి రాజకీయాలను తెలుసుకునే వారిని ప్రభావితం చేయడానికి మాత్రమే ఈ పద్ధతి వుపయోగపడుతుంది. అయితే కొన్ని ప్రమాదాలు, యిబ్బందులు లేకపోలేదు. సమాజ వర్గ స్వభావం ఒక వాస్తవంగా మిగిలి వుంటుంది. దానిని తక్కువగా అంచనా వేయరాదు. సోషలిస్టు సూత్రాల కోసం సైద్ధాంతిక పోరాటాన్ని విడవరాదు. శ్రామికుల శ్రమను దోచుకోవడం ద్వారా సంపదలను కూడబెట్టి వాణిజ్యవేత్తలు కోటీశ్వరులవుతారు. ఒక మనిషిని మరో మనిషి దోచుకోవడాన్ని తొలగించడం సోషలిజం లక్ష్యంగా వుండాలి. వీటిల్లో ఏ ఒక్కదానిని వుపేక్షించినా అది సోషలిజానికి ప్రమాదంగా మారుతుంది. కార్మికవర్గ పాలనకు, దాని మిత్రులకు ప్రమాదకరంగా పరిణమిస్తుంది.సోవియట్ యూనియన్ ఛిద్రమై, అమెరికన్ సామ్రాజ్యవాదం పెత్తనం చేస్తున్న అంతర్జాతీయ పరిస్థితిని కూడా గమనంలోకి తీసుకోవలసి వుంది. సామ్రాజ్యవాద ఆధిపత్యాన్నుంచి ప్రపంచాన్ని కాపాడటం ఎలా? పలు దశాబ్దాల పాటు యీ ప్రమాదం పొంచివుంటుంది. సాధ్యమైనంత సత్వరమే ఆర్థిక వ్యవస్థను నిర్మించి, రాజకీయంగా బలోపేతం చేయవలసిన బాధ్యత జన చైనా నాయకత్వంపైన వున్నది. 1933లో జర్మనీలో హిట్లరిజం అధికారానికి వచ్చి ప్రపంచాధిపత్యమే తన లక్ష్యమని ప్రకటించినపుడు సోవియట్ యూనియన్ నాయకులపై కూడా యిలాంటి బాధ్యతే పడింది. సత్వర పారిశ్రామికీకరణవైపు 'బలవంతంగా' సోవియట్ యూనియన్ అడుగులు వేసింది. ఆ రకంగా నాజీ సవాళ్ళను, యితర పాశ్చాత్య సామ్రాజ్యవాద దేశాల బెదిరింపులను ఓడించగలిగింది.సర్వసాధారణంగా అభివృద్ధి చెందిన పెట్టుబడిదారీ దేశాలకు చెందిన విమర్శకులు అవగాహన చేసుకోని అంశం ఒకటున్నది (పుస్తకాలలో చిత్రించడం మినహా సోషలిస్టు సమాజ నిర్మాణ బాధ్యత వీరికెంతమాత్రం లేదు). అదేమిటంటే పెట్టుబడిదారీ విధానం నుండి సోషలిజానికి పరివర్తన సుదీర్ఘ చారిత్రక దశలద్వారా జరుగుతుంది. అంతేగాని మంత్రదండ మహిమలతోనో లేక వాగాడంబరంతో కూడిన ప్రసంగాలు, నినాదాలు యివ్వడం ద్వారానో జరగదు.

మరోసారి లెనిన్‌ను వుటంకిస్తాను. "అధికారాన్ని చేపట్టే సమస్య తలెత్తినపుడు పెట్టుబడిదారీ సమాజం నుండి సుదీర్ఘ సంక్లిష్ట పరివర్తన ఆవశ్యకత గురించి యావత్ ప్రజానీకానికి బోల్షివిక్కులు వివరిస్తారు (అభివృద్ధి తక్కువ వుంటే పరివర్తనకు ఎక్కువ కాలం పడుతుంది)" : (రాజకీయ విద్యావిభాగాల రెండవ అఖిల రష్యా మహాసభ నివేదిక, 1921 - అక్టోబర్).

★

అమెరికాలో మానవహక్కుల బండారం

(ఇది ' 2001 మానవ హక్కుల పహారా ప్రపంచ నివేదిక '. మొత్తం 70 దేశాలలో మానవహక్కుల ఆచరణలను ఇది సమీక్షిస్తుంది. నవంబర్ 1999 మొదలుకొని, అక్టోబర్ 2000 వరకు జరిగిన ఘటనలను వివరిస్తుంది. అగ్రరాజ్య దురహంకారంతో అన్నిదేశాల వ్యవహారాల్లోనూ జోక్యం చేసుకుంటూ ముఖ్యంగా మానవహక్కుల విషయంలో గగ్గోలు పెడుతుండే అమెరికా స్వయంగా స్వదేశంలో ఈ విషయంలో ఎలా వ్యవహరిస్తున్నదో ఈ నివేదిక బట్టబయలు చేసింది. కొన్ని లోపాలున్నప్పటికీ వివిధరంగాలలో అమెరికాలో మానవహక్కులు ఎలా కాలరాయబడుతున్నాయో ఈ నివేదిక స్పష్టంగానే పేర్కొంది. ఆ వివరాలు వరుససంచికలలో ఇస్తున్నాం.
-సంపాదకులు)

రెండువేల సంవత్సరంలో క్లింటన్ పాలనా యంత్రాంగపు రెండవ దఫా ముగిసింది. దాని తాలూకు స్వదేశీయ మానవ హక్కుల వారసత్వం ఆధారాలు తగిన మేరకు అందుబాటులో లేవు. అంతర్జాతీయ మానవ హక్కుల ప్రయాణాను స్వీకరించగలగడంలో అమెరికా తన స్వదేశంలో అతి కొద్ది ప్రగతిని మాత్రమే సాధించింది. పలువురు ప్రభుత్వ అధికారులకు తమ మానవ హక్కుల బాధ్యతల తాలూకు అవగాహనలేదు. లేదా వారు వాటిని విస్మరించడంతో సంతృప్తి పడిపోతున్నారు.

గత సంవత్సరాలలో లాగానే, నేర సంబంధిత న్యాయ వ్యవస్థలో తీవ్రమైన మానవ హక్కుల వుల్లంగనలు సుస్పష్టంగా కనపడుతున్నాయి. పోలీసుల క్రూరత్వం జైళ్ళల వివక్షతా పూర్వక జాతుల మధ్య తేడాలు, నిర్బందంలో వున్నవారి పట్ల దుర్మార్గంగా వ్యవహరించడాలు, ప్రభుత్వ ఆమోదంతో జరుగుతున్న మరణదండనలు, బాల నేరస్తులు, మానసిక వికలాంగురు మొదలైనవన్నీ కూడా. కానీ మానవ హక్కుల వుల్లంగనలో బాగా ఎక్కువగా అందుబాటులో లభించిన వివరాలలో కార్మికుల హక్కుల వుల్లంఘనలు, సైన్యంలో స్వలింగ సంపర్కుల పట్ల వివక్ష, పొలాలలో పని చేసే వలస వచ్చిన పిల్లల పట్ల చూపిస్తోన్న ధోరణులు మొదలైనవి.

అమెరికా 2000 సంవత్సరంలో, తాను రెండు అంతర్జాతీయ మానవహక్కుల ఒప్పందాలకు ఎంత మేరకు కట్టుబడి వున్నదో అనే విషయంపై నివేదికను సమర్పించింది. ఈ రెండు ఒప్పందాలు ఇవి : 1) అన్ని రకాల జాతివివక్షణ తొలగింపుపై సదస్సు 2) చిత్రహింసలు, ఇతర క్రూరమైన, అమానుష లేదా అవమాన పరిచే తీరు తెన్నులు లేదా శిక్షలకు వ్యతిరేకంగా సదస్సు. ఈ నివేదికలను అమెరికా సంబంధిత ఒప్పందాలను పర్యవేక్షించే విభాగలకు ఇచ్చింది. ఈ రెండు నివేదికలు ఆ ఒప్పందాలలో నిర్ధారించుకున్న హక్కుల తాలూకు పెద్ద స్థాయి వుల్లంఘనను అంగీకరించాయి.

చిత్ర హింసలకు వ్యతిరేకంగా ఏర్పడిన ఐక్యరాజ్యసమితి సంఘం ముందు అమెరికా వుంచిన తొలి నివేదిక నాలుగు సంవత్సరాలు ఆలస్యంగా ఇవ్వబడింది. అది పోలీసు అధికారాల దుర్వినియోగం, జైళ్ళలో అతిగా భౌతిక శిక్షలను వాడడం, జైళ్ళలో రద్దీ, ఖైదీలను భౌతికంగా, మానసికంగా హింసించడం, పోలీసులకు, జైలు కాపలాదారులకు తగిన శిక్షణ లేకపోవడం, వారిపై పర్యవేక్షణ లేకపోవడం గురించిన 'ఆందోళన, విమర్శ, వివాదం' మొదలైన అంశాలను అంగీకరించింది. ఏదేమైనా ఈ తొలినివేదిక పలు ప్రాధాన్యతగల విషయాలలో అసంపూర్ణమైనవి. తప్పుదోవ పట్టించేదిగా వుంది. చిత్రహింస నుంచి, క్రూరత్వం నుంచి, అమానుష లేదా అవమానపరిచే చర్యలనుంచి లేదా శిక్షలు, న్యాయ సంబంధిత వుపశయనాన్ని పొందడంలో హింసకు గురి అయిన బాధితులు ఎదుర్కొంటున్న తీవ్రమైన ఆటంకాలనుంచి, రక్షణ కల్పించడంలో చట్టాలు యంత్రాంగాలలో వున్న కీలక బలహీనతలను అది అంగీకరించలేకపోయింది. అమెరికా అంతటా నిర్బందించబడిన, ఖైదుచేయబడిన పురుషులు, స్త్రీలు, పిల్లలు ఎదుర్కొంటున్న హక్కుల దుర్వినియోగం ఎక్కువగా వుండడానికి ఈ నివేదిక సూటిగా జవాబును ఇవ్వలేకపోయింది.

సదస్సు ఆమోదించబడినప్పుడు అమెరికా కల్పించుకున్న మినహాయింపులు, అవగాహనలు, ప్రకటనల ప్రభావాన్ని కూడా ఈ నివేదిక మసిపూసి మారేడు కాయచేసింది. అమెరికా, సదస్సు నిషేదించిన రీతిలో చిత్రహింసను పునర్‌నిర్వచించింది. అది కేవలం అమెరికా రాజ్యాంగంక్రింద అప్పటికే నిషేధించబడిన ప్రవర్తన తాలూకుదిగా వుంది. అది కొన్ని మినహాయింపులతో, భౌతిక చిత్రహింసతో కలిసి సాగే మానసిక చిత్రహింసను ప్రక్కన పెట్టింది. అంతే కాకుండా ఈ ఒప్పందం స్వయంగా అమలు జరిగేది కాదని అమెరికా ప్రకటించింది. తద్వారా దీనికి అనుగుణంగా చట్టాలను తయారు చేయడంలో విఫలం అయ్యింది. కాబట్టి, ఈ ఒప్పందం క్రింద ఆమోదించబడిన హక్కుల రక్షణకై అమెరికా నివాసులు కోర్టులకు వెళ్ళే అవకాశం లేకుండాపోయింది. అంటే, అమెరికా దీనంతటి పర్యవసానంగా తన చట్టాలను అంతర్జాతీయ ప్రమాణాల స్థాయికి తెచ్చేందుకు తిరస్కరించింది.

మే నెలలో, చిత్రహింసలకు వ్యతిరేకంగా నెలకొన్న ఐక్యరాజ్యసమితీ సంఘం ఒక నిర్ధారణల సిఫార్సుల ప్రకటనను చేసింది. అది సదస్సుకు వ్యతిరేకంగా సాగుతోన్న అమెరికా ఆచరణలను పెక్కింటిని ప్రస్ఫుటంగా చూపింది. సంఘం ఆందోళనలలో కొన్ని ఇవి : పోలీసులు, జైలు అధికారులు తమ హక్కులను దుర్వినియోగపరచడం దీనిలోఎక్కువ భాగం జాతి వివక్షతతో కూడినది. మహిళా నిర్బంధితులపైన, ఖైదీలపైన సెక్స్ సంబంధిత దాడులు మహిళా ఖైదీల నిర్బందంలో అవమానకర పరిస్థితులు, కరెంటు షాకును యిచ్చే పరికరాలు, అదుపు చేసే కుర్చీల వినియోగం, అత్యంత గరిష్ట స్థాయి భద్రతగల జైళ్ళలో శ్రుతిమించిన ఖరిన వ్యవహార శైలి, పెద్దలకు వుద్దేశించి జైళ్ళలో చిన్నవయస్సు ఖైదీలను వుంచడం మొదలైనవి. చిత్రహింసను ఫెడరల్ నేరంగా చేస్తూ చట్టాన్ని చేయవలసిందిగా సంఘం అమెరికాను కోరింది. అలాగే సదస్సుకు తాను ఇచ్చిన మినహాయింపులను, ప్రకటనలను కూడా ఉపసంహరించుకోవలసిందిగా కోరింది. సదస్సును వుల్లంగించేవారిని విచారించేందుకు, పరిశోధించేందుకు శిక్షించేందుకు తగిన చర్యను తీసుకోవలసిందిగా కోరింది. స్టన్ బెల్టులు, అదుపుచేసే కుర్చీలను నిషేదించాలని కోరింది. అలాగే పెద్దల జైళ్ళలో మైనర్‌లు ఖైదు చేయబడకుండా చూడాలని కోరింది.

ఐదు సంవత్సరాలు ఆలస్యంగా - సెప్టెంబర్ నెలలో, అమెరికా జాతివివక్ష తొలగింపుపై ఐక్యరాజ్యసమితిలో సంఘానికి తన తొలి నివేదికను యిచ్చింది. మునుపు ఎన్నడూ లేని, ఆహ్వానించదగ్గ నిజాయితీతో, జాతి వివక్ష కొనసాగడాన్ని నివేదిక అంగీకరించింది. అది జాతి వివక్షను జాతులను వాస్తవికంగా వేరు చేసి చూడడాన్ని అంగీకరించింది. ఈ నివేదిక తాలూకు క్రమం, సారం అనేది క్లింటన్ పరిపాలనా యంత్రాంగం, పలు దశాబ్దాలపాటు సాగిన పౌరహక్కుల చట్టాలు, ప్రభుత్వ ప్రైవేటు ప్రయత్నాలు ఎన్ని వున్నప్పటికీ మైనారిటీ వర్గాల వారు దేశంలోని అత్యంత కీలక, అపరిష్కృత మానవ హక్కుల సవాలుగా వున్నారని గుర్తించడాన్ని సూచిస్తోంది.

నివేదిక తాలూకు అత్యంత ప్రాముఖ్యత గల బలహీనత, అది నేరవిచారణ వ్యవస్థలో జాతి వివక్ష తాలూకు పాత్రను పరిగణనలోకి తీసుకోవడంలో వున్నది. నాటకీయంగా శృతిమించిన స్థాయిలో మైనారిటీలవారు నిర్బందించబడి వుండడాన్ని అది అంగీకరించింది. మైనారిటీ వర్గాలకు చెందిన వారు, ముఖ్యంగా నల్లజాతీయులు, హిస్పానియకులు, (స్పెయిన్ లేదా లాటిన్ అమెరికా నుంచి అమెరికాకు వలస వచ్చినవారు) "మొత్తం నేర విచారణ వ్యవస్థలో ప్రతికూలతకు బహుశా అత్యధికంగా గురిచేయబడుతూ వుండవచ్చునని"అది అంగీకరించింది. అలాగే, "జాతి, జాతీయత తాలూకు మైనారిటీలవారు అతి ఎక్కువ స్థాయిలో పోలీసు క్రూరత్వపు ఘటనలకు గురవుతూ వున్నట్లు కనపడుతుందని" అది అంగీకరించింది. కానీ బయటకు కనపడే రీతిలో జాతులపట్ల వివక్షలేని విధంగా వున్న నేర చట్టాలు లేదా చట్టాలను అమలు జరిపే పద్ధతులు, నిర్బందితుల మధ్య వివక్ష

చూపబడుతోన్న విషయం సిఇఆర్‌డిని వుల్లంగించడాన్ని అది ప్రశ్నించలేదు. అలాగే సిఇఆర్‌డి క్రింద రాష్ట్రాల నేరవిచారణ వ్యవస్థలు (90 శాతం మంది నిర్బందిత ప్రజలు వుంటోన్న) జాతి వివక్ష లేకుండా వుండాలని ఫెడరల్ ప్రభుత్వం తాలూకు బాధ్యతను కూడా అది పేర్కొనలేదు.

పొడి రూపంలో వున్న కొకైన్‌ను, క్రాక్ కొకైన్‌ను కలిగివున్నందుకు భిన్న తరహాల శిక్షలను విధిస్తున్నారు. ఫెడరల్ చట్టాల జాతి వివక్ష ప్రభావాన్ని ఈ నివేదిక నాటకీయంగా అంగీకరించింది. ఔషధపరంగా చూస్తే ఈ రెండు మత్తు మందులు ఒకే రకమైనవే అయినా. క్రాక్ కొకైన్‌ను 5గ్రాములు లేదా ఆపైన అమ్మే ఎవ్వరికైనా ఐదు సంవత్సరాల తప్పనిసరి శిక్షను విధించవచ్చు. అలాగే 50 గ్రాములు లేదా ఆపై బడి దానిని అమ్మేవారికి విధించే పది సంవత్సరాల తప్పనిసరి జైలు శిక్షను చట్టాలు విధిస్తున్నాయి. పొడిరూపంలో వున్న కొకైన్‌ను అమ్మినందుకు విధించే శిక్ష కంటే ఇది 100 రెట్లు ఎక్కువ. క్రాక్ కొకైన్‌కు పొడిరూప కొకైన్ కంటే మరింత తక్కువ మత్తు మందుల బరువు పరిమాణాన్ని విధించడం ద్వారా, చట్టాలు క్రాక్ కొకైన్ నేరస్థులకు గణనీయంగా ఎక్కువ శిక్షలను విధించడం దీని తాలూకు పరిమాణం. క్రాక్‌కొకైన్‌ను వుపయోగించేవారిలో అత్యధికులు శ్వేత జాతీయులు. క్రాక్ కొకైన్ నేరాలకు శిక్ష విధించబడుతున్న ఫెడరల్ నేరస్థులలో దరిదాపు 90 శాతం మంది నల్లజాతివారే. దానివలన వారు ఒకే రకం మత్తుమందును అమ్మినందుకు శ్వేతజాతీయులకంటే దీర్ఘకాలిక జైలు శిక్షను అనుభవిస్తున్నారు. కొకైన్‌ను కలిగి వున్నందుకు శిక్షను విధించే చట్టాలలో పరిమిత సంస్కరణైనా తెచ్చేందుకు క్లింటన్ పరిపాలనా యంత్రాంగం చేసిన ప్రయత్నం విఫలం అయ్యింది. (ఈ సంస్కరణ వల్ల కూడా నల్లజాతి వారికి అసమానంగా చాలా ఎక్కువ శిక్షే పడుతుంది.) ప్రస్తుత చట్టాలు సిడిఆర్‌డిని వుల్లంగిస్తున్నాయనే అనే అంఛనాలోకి ఈ నివేదిక వెళ్ళే సాహసం చేయలేదు. రాష్ట్రాల స్థాయిలో మత్తు మందుల నేరస్థులను నిర్బందించడంలో సిఆర్‌డికి విరుద్ధంగా కొట్టవచ్చినట్లుగా జాతి విభేదాలు కనపడుతున్నాయా అనే దానిని పరిశీలించేందుకు కూడా నివేదిక ప్రయత్నించలేదు. మత్తు మందులపై అమెరికా యుద్ధాన్ని మానవ హక్కుల వుల్లంఘన పరిశీలనకు గురిచేసేందుకు అమెరికా పరిపాలనా యంత్రాంగం తాలూకు సాధారణ నిర్లిప్తతకు ఇది ప్రతిబింబం.

నివేదికలో స్పష్టంగా కనపడుతున్నట్లుగానే, అమెరికా పరిపాలనా యంత్రాంగం జాతి వివక్షపై అమెరికా రాజ్యాంగం సిఇఆర్‌డి క్రింది భాధ్యతలను నెరవేరుస్తోందని తప్పుగా విశ్వసిస్తోంది. రాష్ట్రాల, ఫెడరల్ రాజ్యాంగ చట్టాల క్రింద, చట్టాలను అమలు జరపడంలో జాతి విక్ష అనేది, అది వివక్ష పూరిత వుద్దేశ్యంతోనూ లేదా లక్ష్యంతోనూ జరగనంతవరకు రాజ్యాంగ బద్ధమే. అయితే సిడిఆర్‌డి మాత్రం వుద్దేశ్యంతో నిమిత్తం లేకుండా జాతి ప్రాతిపదికన వివక్ష చూపే విధానాలను లేదా పద్ధతులను నిషేదిస్తోంది. వివక్ష పూర్వక వుద్దేశ్యాన్ని నిరూపించవలసిన ఆవశ్యకతను ముందుకు తేవడం ద్వారా, అమెరికా రాజ్యాంగం తరచుగా అన్యాయంగా వివక్ష పూరిత ప్రభావంగల నేర విచారణ విధానాల నుంచి న్యాయ సంబంధిత వుపశమనాన్ని పొందే అవకాశానికి, తరచుగా అధిగమించే వీలుకాని ఆటంకాన్ని సృష్టిస్తోంది. కొట్టవచ్చినట్లు కనపడే జాతి వివక్షలను తగ్గించే సంస్కరణలు చేపట్టే బదులుగా, అంటే ఉదాహరణకు, శ్వేతజాతీయులు, నల్లజాతివారు మత్తుమందుల నేరారోపణపై అరెస్టు చేయబడే , ఖైదు చేయబడే స్థాయిలు, క్లింటన్ పరిపాలనా యంత్రాంగం, అంతర్జాతీయ ప్రమాణాను ఏమాత్రం అందుకోని రాజ్యాంగ రక్షణలను గురించి తనఔన్నత్యాన్ని ప్రకటించుకుంది. ఆర్థిక, సామాజిక, సాంస్కృతిక హక్కుల అంతర్జాతీయ వడంబడిక, స్త్రీలకు వ్యతిరేకంగా సాగే అన్ని రకాల వివక్షల తొలగింపు వడంబడికల (CEDAW) తో సహా అన్ని ప్రధాన మానవ హక్కుల ఒప్పందాలలో భాగస్వామి అవ్వడంలో, అమెరికా, తన వైఫల్యాన్ని కొనసాగించింది.

వరల్డ్ సోషల్ ఫోరం అంటే ఏమిటి?

(27వ పేజీ తరువాయి)

కూడా అది అంచనా వేస్తుంది. అయితే వరల్డ్ సోషల్ ఫోరంకు నాయకత్వ శక్తిగా రూపొందాలనే ఉద్దేశ్యం లేదు. ప్రస్తుతమున్న ఇంటర్నేషనల్ కౌన్సిల్ పేరు మార్చే ప్రతిపాదన కూడా వున్నది. ఇంటర్నేషనల్ కమిటీగా అది పిలవబడవచ్చు. వరల్డ్ సోషల్ ఫోరంలో భాగస్వామ్య శక్తుల పరిధి విస్తృతమయింది. విశాలమైన రాజకీయ, భావజాల ధోరణులు కలిగిన వారు దీనిలో వున్నారు. ఇంటర్నేషనల్ కౌన్సిల్‌లో ప్రాతినిధ్యం వహించే సంస్థల పరిధి కూడా విస్తృతమైనది. వామపక్ష మేధావులు అటిలియో బోరోన్, ఎమిర్ సాదర్, ఫ్రాంకోయిస్ హౌటార్డ్, సమీర్ అమీన్ నాయకత్వాన గల సంస్థలు కూడా వున్నాయి. కాథలిక్ చర్చికి సంబంధించిన ముఖ్యమైన విభాగాలు వున్నాయి. బ్రెజిల్ యూరప్‌లలో నాలుగో ఇంటర్నేషనల్‌కు ప్రాతినిధ్యం వున్నది. యూరప్‌లో ఇటలీకి చెందిన కమ్యూనిస్టు రీ ఫౌండేషన్ పార్టీకి సభ్యత్వం వున్నది. వరల్డ్ యూనియన్ ఫెడరేషన్‌కు అనుబంధించబడిన కొన్ని జాతీయ సంస్థలకు దీనిలో ప్రాతినిధ్యం వున్నది.

విద్యార్థి ఉద్యమాలకు ఇంటర్నేషన్ కౌన్సిల్‌లో భాగస్వామ్యం వుంది. జపాటిస్టా రైతాంగ ఉద్యమాలకు ప్రాతినిధ్యం వుంది. సాంస్కృతిక ఉద్యమాలు, సంఘీభావ సంస్థలు, వర్ణవివక్షత వ్యతిరేక ఉద్యమాలు, మహిళా సంఘాలు దీనిలో పాలుపంచుకుంటున్నాయి. ఇంటర్నేషనల్ సెక్రటేరియట్ సభ్యులలో ప్రధాన పాత్ర వర్కర్స్ పార్టీదే. వరల్డ్ సోషల్ ఫోరంలో అనేక ప్రాముఖ్యత గల ఉద్యమాలకు ప్రాతినిధ్యం వున్నది. ఉదాహరణకు "మన ప్రపంచం అమ్మకానికి కాదు" అనే అమెరికా సంస్థలకు, ఇంకా కాంటినెంటల్ సోషల్ అలయెన్స్‌కు, గ్లోబల్ సౌత్‌కు ఇందులో భాగస్వామ్యం వుంది. పోర్టో అలెగ్రీలో వరల్డ్ సోషల్‌ఫోరం రెండవ సమావేశం సందర్భంగా వరల్డ్ అసెంబ్లీని కూడా నిర్వహించడం జరిగింది. నియో లిబరలిజం, మిలటరీయిజంలకు వ్యతిరేకంగా ప్రతిఘటనా ఉద్యమాన్ని నిర్మించాలని ఈ సమావేశం ఒక రాజకీయ ప్రకటన చేసింది. వరల్డ్ సోషల్ అలయెన్స్ అనే సంస్థను రూపొందించాలనే ఒక ప్రతిపాదన కూడా వున్నది. 2001లో జరిగిన మొదటి వరల్డ్ సోషల్‌ఫోరంలో నయా ఉదారవాదం మార్కెట్ నియంతృత్వంలో గల ప్రపంచ పరిస్థితిని గురించి చర్చ జరిగింది. 2002వ సంవత్సరం రెండవ సమావేశంలో నయా ఉదారవాద ప్రపంచీకరణకు ప్రత్యామ్నాయాలపై ప్రధానంగా చర్చ కేంద్రీకృతమైనది. రెండవ సమావేశం నుండి వరల్డ్ సోషల్‌ఫోరం విస్తృతపరిచే లక్ష్యంతో రీజినల్ ఫోరమ్స్ రూపొందాయి. ఇందులో ఏషియన్ సోషల్‌ఫోరం కూడా వున్నది. అంతర్జాతీయ కరణ చేయడం దీని లక్ష్యం. అందుచేతనే ఇప్పటివరకు కేంద్రీకృతమై వున్న అమెరికా, పశ్చిమ యూరప్‌లతోపాటు, ఆఫ్రికా, ఆసియా, తూర్పు యూరప్‌లకు విస్తరించే ప్రయత్నాలు జరుగుతున్నాయి. 2003వ సంవత్సరంలో పోర్టో అలెగ్రీలో 'మూడవ సమావేశం జరుగనున్నది. నేటి ప్రపంచ పరిస్థితిపై విశ్లేషణతోపాటు ప్రత్యామ్నాయాన్ని గురించి కూడా చర్చించడం జరుగుతుంది. రాబోయే సమావేశంలో ప్రజాస్వామిక అభివృద్ధి పంథా, సూత్రాలు-విలువలు, మానవ హక్కులు, వైవిధ్యం-సమానత్వం, ప్రసార మాధ్యమాలు, సంస్కృతి, రాజకీయ అధికారం, పౌర సమాజం, ప్రజాస్వామ్యం, నూతన ప్రజాస్వామిక ప్రపంచ వ్యవస్థ, సైనికీకరణకు ప్రతిఘటనలపై చర్చలు జరుగనున్నాయి. ఈ సమావేశాలలో లక్ష మంది ప్రతినిధులు పాల్గొంటారని అంచనా. ఆ సమావేశంలో సెమినార్లు, వర్క్‌షాపులు, పేనల్స్, సభలు - సమావేశాలు జరుగుతాయి. వరల్డ్ పార్లమెంటరీ ఫోరం ఏర్పాటు గురించి కూడా చర్చలు జరుగుతున్నాయి.

2004వ సంవత్సరంలో వరల్డ్ సోషల్‌ఫోరం నాలుగో సమావేశం భారతదేశంలో జరిగే అవకాశం వుంది. వరల్డ్ సోషల్‌ఫోరం కేవలం నూతన సామాజిక ఉద్యమాల కృషితోనే ఏర్పడలేదు. అది అలా కనిపించవచ్చు. ఇంటర్నేషనల్ కౌన్సిల్‌లోని రాజకీయ పొందికలు చూసినా, ఇంటర్నేషనల్ ఆఫీసు నిర్వహణ చూసినా, దానికి భిన్నంగా వున్నది. నయా ఉదారవాదానికి వ్యతిరేకంగా పోరాడే శక్తులన్నింటికి దానిలో స్థానంలో వున్నది. నయా ఉదారవాద ప్రపంచీకరణను, సామ్రాజ్యవాదాన్ని ఓడించే వ్యూహాన్ని చర్చించటం ఈ ఉద్యమాల లక్ష్యం. ఇట్టి వ్యూహాలు ప్రజాస్వామిక శక్తులను బలపరుస్తాయి. కార్మికులు రాజకీయ అధికారాన్ని సాధించేందుకు తోడ్పడతాయి. జాతీయ, ప్రజాస్వామిక సార్వభౌమాధికారాన్ని బలపరుస్తాయి. అంతర్జాతీయతను పెంపొందిస్తాయి. ప్రజల ప్రతిఘటనకు గొప్ప ఊతం ఇస్తుంది. ఈ మొత్తం వ్యూహంలో రాజకీయ దృక్పథం అతి ముఖ్యమైనది. అంతిమంగా ప్రజా ఉద్యమాలను నిర్దేశించేది ఇదే. వీటన్నింటిని చర్చించే వేదిక వరల్డ్ సోషల్‌ఫోరం.

వరల్డ్ సోషల్ ఫోరం అంటే ఏమిటి?

(ప్రపంచీకరణకు వ్యతిరేకంగా పౌరసంస్థలు, ఉద్యమాల అనుభవాలను పరస్పరం పంచుకోవడానికి ఏర్పడినదే వరల్డ్ సోషల్ ఫోరం. ఇప్పటి వరకు రెండు అంతర్జాతీయ సమావేశాలు బ్రెజిల్‌లో జరిగాయి. మూడవ సమావేశం 2003లో జరగనున్నది. దానికి సన్నాహకంగా మొట్టమొదటి ప్రాంతీయ సమావేశం ఆసియా సోషల్ ఫోరమ్ పేరుతో హైదరాబాద్‌లో జరుగనున్నది. ఈ నేపథ్యంలో వరల్డ్ సోషల్ ఫోరమ్ ఏర్పాటుకు దారితీసిన పరిస్థితులు, దాని కార్యకలాపాలు తదితరాలపై అవగాహన కోసం ఈ వ్యాసం

-సంపాదకుడు)

వరల్డ్ సోషల్‌ఫోరం (ప్రపంచ సామాజిక వేదిక) స్థాపనకు ప్రేరణ ఐ.రా.స సభలు, సమావేశాలకు సమాంతరంగా సాగిన ప్రభుత్వేతర సంస్థలు (ఎన్.జి.ఒ) నిర్వహించిన సభలు, కార్యకలాపాల నుండి వచ్చిందని కొంతమంది అంటున్నారు. మరికొంతమంది 1994లో జపాటిజంతో ఇది ప్రారంభమైందని చెపుతున్నారు. ఇంకా కొందరు 1995లో ఫ్రాన్స్‌లో జరిగిన సార్వత్రిక సమ్మెతో ఇది ప్రారంభమైందని భావిస్తున్నారు. ఇంకా, మనం గమనంలో వుంచుకోదగిన ఒక పరిణామం. 1992లో ముఖాలకు రంగువేసుకున్న విద్యార్థులు, ఇతర ప్రజా ఉద్యమాలు బ్రెజిల్, వెనెజులా దేశాలలో పెద్ద ఎత్తున సాగిన పోరాటాలు, తద్వారా ఆ దేశాలలో నయా ఉదారవాద ప్రభుత్వాలు కూలిపోవడం ఈ ఫోరంకు స్ఫూర్తిని కలిగించాయి.

ఈ పోరాటాలన్నింటినుండి, ఇంకా మరికొన్ని ఉద్యమాల నుండి దీనికి ప్రేరణ వచ్చింది. కాని 1999లో సియాటెల్‌లో వ్యక్తమైన ఏకాభిప్రాయం ఒక ముఖ్యమైన పరిణామం. ఏమంటే వరల్డ్ సోషల్ ఫోరంలో అప్పటికే వైవిధ్యాలు ఎన్నో వున్నాయి. ఐక్య వేదికలోనే ఇవి వ్యక్తమవుతూ వచ్చాయి. అందులో యూనియన్లు, విద్యార్థి సంస్థలు, యువజనోద్యమాలు, రైతాంగం, మేధావులు, అటానమీని కోరేవారు, ప్రత్యేక కార్యాచరణకు పూనుకున్నవారు, వివిధ రాజకీయ సంస్కృతులకు చెందిన వారు, ఇంకా అనేక పాత్రధారులు వున్నారు. నయా ఉదారవాద ప్రపంచీకరణకు వ్యతిరేకంగా సాగుతున్న పోరాటంలో వివిధ రాజకీయ భావజాల ఉద్యమాలు, ధోరణులు దానిలో ప్రతిబింబిం చాయి. సియాటిల్ నుండి ముఖ్యంగా యూరప్‌లో, ఉత్తర అమెరికాలో "ప్రపంచీకరణ వ్యతిరేక ఉద్యమాలుగా" ప్రసిద్ధి చెందినవి నిర్వహించ బడ్డాయి. ఇది సామ్రాజ్యవాద ప్రపంచీకరణ వ్యతిరేక ఉద్యమం అని ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు.

వరల్డ్ సోషల్ ఫోరం అనే భావం 2000 సంవత్సరంలో యూరప్‌లో జరిగిన సభలలో జనించింది. ఐ.రా.స సభలు, ఇతర మల్టీలేటరల్ సంస్థలకు సమాంతరంగా జరిగిన సమావేశాలలో ఇది రూపుదిద్దుకుంది. స్విట్జర్లాండ్‌లోని దావోస్‌లో ప్రతి సంవత్సరం జరిగే వరల్డ్ ఎకనమిక్ ఫోరంకు పోటీగా ఒక సమావేశాన్ని నిర్వహించాలనే భావాన్ని కొన్ని బ్రెజిల్, ఫ్రెంచ్ సంస్థలు, ఎన్.జి.ఓ.లు ప్రతిపాదించాయి. అప్పుడే వారు బ్రెజిల్‌లోని దక్షిణ ప్రాంతంలో గల పోర్టో అలెగ్రీ నగరాన్ని ఎంచుకున్నారు. మొదటి వరల్డ్ సోషల్ ఫోరం 2001 జనవరిలో దావోస్ వేదికకు పోటీగా జరపడానికి నిర్ణయించారు.

ఫ్రాన్స్‌లో ఎ.టి.టి.ఎ.సి. అనే సంస్థ, బ్రెజిల్‌లో గల దాని సోదర సంస్థ ఆర్గనైజింగ్ బ్రెజిల్ కమిటీగా ఏర్పడ్డాయి. వరల్డ్ సోషల్ ఫోరం ఇంటర్నేషనల్ సెక్రటేరియట్‌గా నేడు అది పనిచేస్తున్నది. ఇప్పటికి ప్రధాన భూమికను అదే పోషిస్తున్నది. దానిలో బ్రెజిల్ ఎంట్రప్రెన్యూర్స్ అసోసియేషన్, బ్రెజిల్ ఎన్.జి.ఓ. సంస్థలు, బ్రెజిల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సోషల్, ఎకనమిక్, ఎనాల్సిస్, వర్కర్స్ సెంట్రల్ యూనియన్, బ్రెజిలియన్ కమిషన్ జస్టిస్ అండ్ పీస్, భూమిలేని కార్మిక సంస్థలు, మానవ హక్కుల సంస్థలు వున్నాయి. వీటిలో అత్యధిక సంస్థలకు వర్కర్స్ పార్టీ (పి.టి.)సభ్యులు నాయకత్వం వహిస్తున్నారు.

వరల్డ్ సోషల్‌ఫోరం మొదటి సమావేశం బ్రెజిల్‌లో జరగటానికి ఒక ముఖ్యకారణం వుంది. అక్కడ రాజకీయ వాతావరణం అత్యంత అనుకూలంగా వున్నది. ప్రజా ఉద్యమాలు కొత్త పుంతలు తొక్కుతున్నాయి. వామపక్ష పార్టీలకు తగినంత నిర్మాణ బలం వుంది. వాటి రాజకీయ పలుకుబడి గణనీయంగా వుంది. చట్టసభలలో, ఇతర అధికార స్థానాలలో వారికి కొంత బలం వుంది. బ్రెజిల్‌లోని రియో గ్రాండి డుసుల్ రాష్ట్రం, దాని రాజధాని నగరం పోర్టో అలెగ్రీలో వామపక్షాలు ఆధిపత్యంలో వున్నాయి. వర్కర్స్ పార్టీ దానికి నాయకత్వం వహిస్తున్నది. బ్రెజిల్‌లో గుర్తింపు సంక్షోభం లేదు. ప్రతిఘటనా ఉద్యమాలు, వామపక్ష రాజకీయ పార్టీలు ఒకే లక్షణం కలిగి వున్నాయి. ఒక రకంగా ఇవి నయా ఉదారవాద వ్యతిరేక స్వభావాన్ని కలిగి వున్నాయి.

వరల్డ్ సోషల్ ఫోరం మొదటి సమావేశానంతరం ఒక ఇంటర్నేషనల్ కౌన్సిల్ ఏర్పాటయింది. వ్యవస్థాపక సంస్థలు, ఉద్యమాలు, ఇంకా అంతర్జాతీయ స్వభావం కలిగిన సంస్థలు కలిసి దీన్ని ఏర్పాటు చేశాయి. ఇంటర్నేషనల్ కౌన్సిల్‌లో ఫ్రాన్స్‌కు సంబంధించిన ఎ.టి.టి.ఎ.సి., లాటిన్ అమెరికాకు చెందిన సోషల్ సైన్సెస్, సమీర్ అమీన్‌కు చెందిన వరల్డ్‌ఫోరం, కరేబియన్ విద్యార్థి సంస్థలు, కాథలిక్ చర్చికి సంబంధించిన సదరన్ జూబ్లీ, జెనోవాకి చెందిన సోషల్‌ఫోరం, ఇంటర్నేషనల్ కాన్ఫెడరేషన్ ఆఫ్ ఫ్రీ యూనియన్ ఆర్గనైజేషన్స్, తృతీయ ప్రపంచ రుణ విముక్తి కమిటీ–ఇటువంటివి 80 సంస్థలతో కౌన్సిల్ ఏర్పడింది. వరల్డ్ సోషల్‌ఫోరంకు చార్టర్ ఆఫ్ ప్రిన్సిపుల్స్ వున్నది. దీనిని 2001వ సంవత్సరం జూన్ 10వ తేదీన ఇంటర్నేషనల్ కౌన్సిల్ ఆమోదించింది. దీనిప్రకారం వరల్డ్ సోషల్‌ఫోరం నడుచుకోవాలి. వరల్డ్ సోషల్‌ఫోరం గురించి ఆ చార్టర్ ఇలా వివరించింది. "వరల్డ్ సోషల్ ఫోరం ఒక బహిరంగ సమావేశ వేదిక. నియోలిబరలిజంకు వ్యతిరేకంగా, పెట్టుబడి ఆధిపత్యం గల ప్రపంచానికి సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా పనిచేస్తున్న పౌర సంస్థలు, ఉద్యమాల అనుభవాల మార్పిడికి ఏర్పరచిన వేదిక. ప్రత్యక్ష కార్యాచరణకు అనుసంధానం చేసే వేదిక. అభిప్రాయాల చర్చలకు, ప్రతిపాదనలకు ఇది వేదిక. మానవాళికి, ధరిత్రికి మధ్య ప్రయోజనకరమైన సంబంధాలను నెలకొల్పటం దీని లక్ష్యం. మానవ సంబంధాన్ని ప్రయోజనకరంగా తీర్చిదిద్దే సమాజాన్ని నిర్మించేందుకు ఇది ఉద్దేశించబడింది."

ఇంకా చార్టర్ ఇలా చెపుతున్నది. "వరల్డ్ సోషల్‌ఫోరం ఒక ప్రపంచ క్రమం. ఈ క్రమంలో జరిగే సమావేశాలకు అంతర్జాతీయ పార్శ్వం వున్నది. ప్రపంచ పౌర సమాజానికి ఇది ప్రాతినిధ్యం వహించే సంస్థగా వుండాలని అనుకోవటం లేదు. వరల్డ్ సోషల్‌ఫోరం ఒక సంస్థగా దాని తరఫున వరల్డ్ సోషల్‌ఫోరం సమావేశాలు, చర్చలు నిర్వహించబడవు. ఇది ఒక అధికార కేంద్రంగా వ్యవహరించదు. వరల్డ్ సోషల్ ఫోరం బహుళ స్వభావం కలిగింది. వైవిధ్య పూరితమైనది. ప్రభుత్వేతర, పార్టీ యేతర వేదిక. ఈ వేదికలో పార్టీ ప్రాతినిధ్యాలుగాని, సైనిక సంస్థలుగాని పాల్గొనజాలవు. ప్రభుత్వ నాయకులు, చట్టసభల సభ్యులు, ఎవరైతే చార్టర్‌తో ఏకీభవిస్తారో వారు వ్యక్తిగత హోదాలో పాల్గొనేందుకు ఆహ్వానించవచ్చు. రాజకీయ పార్టీలు, గవర్నర్‌లు డెలిగేట్స్‌గా దీనిలో పాల్గొనరు. కాని ఆహ్వానితులుగా, పరిశీలకులుగా పాల్గొనవచ్చు.

ఇంటర్నేషనల్ కౌన్సిల్ కొత్త సభ్యత్వ ప్రతిపాదనలను అంగీకరిస్తుంది. అయితే వారు అంతర్జాతీయ సంస్థగా వుండి ఫోరం ఛార్టర్‌ను అంగీకరించాలి. ఇంటర్నేషనల్ కౌన్సిల్ నిబంధనావళి ప్రాతిపదికలను గురించి చర్చలు జరుగుతున్నాయి. అలాగే కొత్త సభ్యత్వాన్ని గురించి కూడా. వరల్డ్ సోషల్ ఫోరం రాజకీయ బాధ్యత ఏమిటి? ఇది ప్రధాన సమస్య. దీన్ని గురించి కూడా ఇంటర్నేషనల్ కౌన్సిల్ చర్చించనున్నది. ఇప్పటివరకు ఇంటర్నేషనల్ సెక్రటేరియట్ దీన్ని నిర్ధారిస్తున్నది. కొత్త ప్రతిపాదన ప్రకారం నయా ఉదారవాద ప్రపంచీకరణకు వ్యతిరేకంగా పోరాటాలను, వ్యూహాత్మకంగా అంచనా వేసే కర్తవ్యాన్ని ఇంటర్నేషనల్ కౌన్సిల్ నిర్వర్తించాలి. ఈ పోరాటంలో వరల్డ్ సోషల్ ఫోరం పాత్రను

(మిగతా 26వ పేజీలో)

కాకలుదీరిన కమ్యూనిస్టు ఎ.కె.జి సూక్తులు

కమ్యూనిస్టు వుద్యమ చరిత్ర అంతటిలోనూ మార్క్సిజం లెనినిజానికి-అవకాశవాదానికి మధ్య పోరాటం, ఐక్యతా శక్తులకు - అనైక్యతా శక్తులకూ మధ్య పోరాటం కానవస్తుంది.

☆☆☆

కార్మికవర్గం : యొక్క, ఇతర కష్టజీవుల యొక్క మౌలిక ప్రయోజనాలకు, విప్లవాత్మక శ్రేయస్సుకు వ్యతిరేకమైన విధానాన్ని, కార్యక్రమాన్ని అనుసరించే వారెవరయినా, పార్టీ ఐక్యతకు అంతగానూ ప్రమాదకారులే. కార్మికవర్గ కార్యకర్తలలో స్పర్ధలు కల్పించ బూనుకోవటం, బూర్జువా వర్గం నిరంతరం అనుసరించే విధానమే. దీన్ని సాధించడం కోసం, బూర్జువా వర్గం సాధారణంగా, కార్మిక వర్గాల కార్యకర్తలలో తన ఏజెంట్లను ప్రవేశ పెడుతుంది. డబ్బుతో కొందరు కార్యకర్తలను కొనివేస్తుంది.

☆☆☆

అవకాశవాదులు, రివిజనిస్టులు నిజానికి బూర్జువా వర్గపు ఏజెంట్లే. బూర్జువా వర్గానికి వ్యతిరేకంగా పోరాడేందుకు కార్మికవర్గాన్ని సంఘటిత పరచటానికి మారుగా, వారు సర్వదా, బూర్జువా వర్గంతో చేతులు కలపవలసిందిగా, కార్మికవర్గానికి విజ్ఞప్తి చేస్తుంటారు. రెండవ ఇంటర్నేషనల్ లో బెర్న్‌స్టీన్, ట్రాట్‌స్కీలు చేసిందిదే.

☆☆☆

నేను, **1927** నుండి **1939** వరకూ కాంగ్రెస్ సభ్యుడుగా వున్నాను. **1939**లో కాంగ్రెస్‌ను విడిచిపెట్టాను. వ్యక్తిగతమైన శతృభావంవల్లగాక, అనుభవం ద్వారా, దాని వర్గస్వభావాన్ని గుర్చి తెలుసుకున్నందుననే దాని నుండి వైదొలిగాను. సోషలిస్టు పార్టీ నుండి కూడా నేను బయటికొచ్చాను. సోషలిస్టు పార్టీ కార్యక్రమం కమ్యూనిస్టు వ్యతిరేకతతో గూడినది కావటం, దాని సభ్యులు సోవియట్ యూనియన్ పట్ల ద్వేషం కలిగియుండటం అందుకు కారణం. అలాంటి పార్టీ బూర్జువా వర్గానికి తొత్తుగా మాత్రమే వుండగలదు. ఇదంతా జరిగిన



తర్వాతనే వుత్సాహంతోను, అకుంఠిత దీక్షతోను, కమ్యూనిస్టు పార్టీలో చేరాను.

☆☆☆

సోషలిజానికి పయనించే మార్గంలో జాతీయ ప్రజాస్వామ్యం ఒక మజిలీ మాత్రమేనని బొంబాయిలో జరిగిన పార్టీ మహాసభ తీర్మానం ఎంతో స్పష్టంగా పేర్కొంటున్నది. ఈ పరిణామ దశలో నాయకత్వం బూర్జువావర్గం చేతుల్లో వుంటుంది. బూర్జువావర్గం నాయకత్వానగల ప్రభుత్వం సోషలిజాన్ని నిర్మించగలదని చెప్పటం, కార్యక్రమ రీత్యాను, సిద్ధాంత రీత్యానూ కూడా తప్పు.

అపూర్వ పుస్తక సేకరణ
స్ఫూర్తి : [illegible]
అలమూరి విక్రమ్, [illegible]పాలెం,
రేపల్లె. Cell : 93920550[illegible]

అంటిపెట్టుకుని, అనుభవం ద్వారా వాటిని నిగ్గుదేల్చుతూ, పురోగమిస్తాను. తప్పని రుజువైతే, వాటిని త్రోసిపుచ్చుతాను. తమ రక్త, మాంసాలు ధారబోసి, పార్టీని నిర్మించిన అమరవీరుల పేర్లు, వారి చర్యలూ నన్ను సదా వుత్తేజపరుస్తూ వుండగల వనటంలో ఎలాంటి సందేహం లేదు.

☆☆☆

ప్రజోద్యమాన్ని నిర్మించేందుకు గాను ఓర్మితో నిర్వర్తించవలసిన నిర్మాణ కర్తవ్యానికి పార్లమెంటరీ రాజకీయాలు ప్రత్యామ్నాయం కాజాలవన్న మా అవగాహనను ఐక్య సంఘటన అనుభవం నుండి గడించిన పాఠాలు దృఢపరిచాయి. మేము నవ్యంగానే ఐక్య సంఘటన ప్రభుత్వాలను, పోరాట సాధనాలుగా వుపయోగించాం. తత్ఫలితంగా, వామపక్ష వుద్యమం విస్తరణ, జనసామాన్యం యొక్క రాజకీయ, సాంఘిక చైతన్యం పెంపొందాయి. అందులో ఐక్య సంఘటన దశ ప్రభావం యొక్క ఫలితం తక్కువైనదేమీ కాదు.

☆☆☆

వ్యవసాయరంగంలోని పేదల యొక్క ప్రత్యేకించి భూమిలేని పేదల దుస్థితి నాకు ఆందోళన కలుగజేస్తున్నద. వారు యిస్తున్న అత్యంత దుర్భర దారిద్ర్యంలో, మూఢనమ్మకాలతో సాంఘిక దోపిడీలో మ్రగ్గుతున్నారు. అయితే, మన ప్రజాసామాన్యంలోని అత్యుత్తమ పోరాట శక్తులూ వారే. కార్మికవర్గానికి దృఢమైన మిత్రులూ వారే.

☆☆☆

వ్యవసాయకార్మిక పోరాటం నేను పాల్గొన్న అతిపెద్ద వుద్యమాలలో ఒకటి. ప్రజాతంత్ర వుద్యమం వెనుకగల ప్రధానమైన శక్తి రైతు వుద్యమమే. గ్రామీణ ప్రజాసామాన్యం నెదుర్కొంటున్న సమస్యలు, భూస్వామ్య విధానం నుండి, పెట్టుబడిదారీ దోపిడీ నుండి, కాలం తీరిపోయిన భూసంబంధాల వ్యవస్థనుండి తలెత్తినట్టివే.

Book Number	SSR03A233	Date	15/9/2021
Front Cover	yes	Back Cover	yes
Blank Pages	NO		
Missing Pages	1 to 2		
Prepared	K. Amrutha	Scanned	B. Sandhya
BOOK SIZE	H 10.7 W 7.3	Pages	31

Cutting

1. Sandhya
2. Yameema